# అఖండ భూమి

AKANDA BHOOMI TELUGU DAILY

ఎడిటర్ : యం. ఈశ్వరయ్య   సంచలన దినపత్రిక

సంపుటి : 03   సంచిక : 313   ఎడిటర్ : ఈశ్వరయ్య   పేజిలు : 08,   ఆదివారం 28-12-2025   సెల్ : 9440912389, 9490315559   వెల రూ. 2 రూ/

Published From kurnool : Circulated at Srikakulam,VishakaPatanam,Vijayanagaram, East Godavari, West Godavari, Krishna, Guntur, Prakasam, Nellore, Chittoor, Kurnool,




జగన్, కేసీఆర్ ఎప్పుడైనా చర్చలు జరిపారా?: జగ్గారెడ్డి



"లోకేశ్ దుర్యోధనుడిలా ప్రవర్తిస్తున్నాడు"

---

"ఎట్టకేలకు డీఎస్పీ జయసూర్యను బదిలీ చేయించుకున్న ఉప ముఖ్యమంత్రి

## పవన్ కల్యాణ్ కు శుభాకాంక్షలు"

**పవన్ ఏం మాట్లాడుతున్నాడో ఆయనకీ అర్థం కాదు**

చట్ట విరుద్ధమైన కార్యకలాపాల నేపథ్యంలో భీమవరం డీఎస్పీ బదిలీ

పవన్ ఆదేశాలతో విచారణ జరిపించిన జిల్లా ఎస్పీ

డీఎస్పీని బదిలీ చేయించుకున్న పవన్ కు శుభాకాంక్షలు అంటూ అంబటి ట్వీట్

పవన్ ప్రసంగాలు పరిశీలిస్తే విచిత్రంగా ఉందని.. ఓపెనింగ్‌లో ఓవరాక్షన్ చేస్తారు..



ఏ చిన్న అవకాశం దొరికినా ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ పై విమర్శలు గుప్పించేందుకు వైసీపీ నేత, మాజీ మంత్రి అంబటి రాంబాబు రెడీగా ఉంటారనే విషయం తెలిసిందే. తాజాగా ఆయన మరోసారి పవన్ పై సెటైర్లు వేశారు. వివరాల్లోకి వెళితే, మిగతా 2లో

---

"ఇది కేవలం ఒక చిన్న కమ్యూనికేషన్ గ్యాప్ మాత్రమే. కిమ్స్ సంస్థ

## ఎలాంటి బిడ్ వేయలేదు"

**ఆదోని మెడికల్ కాలేజీ టెండర్‌పై ప్రభుత్వ వివరణ**

కిమ్స్ ఆసుపత్రి ఎలాంటి బిడ్ వేయలేదని స్పష్టీకరణ

కిమ్స్ డాక్టర్ ప్రేమ్ చంద్ పేరుతో బిడ్ దాఖలు

కమ్యూనికేషన్ గ్యాప్ వల్లే పొరపాటు జరిగిందన్న మంత్రి

మిగతా మూడు కాలేజీలకు అందని టెండర్లు



ఆంధ్రప్రదేశ్‌లో పబ్లిక్-ప్రైవేట్ పార్టనర్‌షిప్ పద్ధతిలో నిర్మించ తలపెట్టిన ఆదోని మెడికల్ కాలేజీ టెండర్ వ్యవహారంలో నెలకొన్న మిగతా 2లో

---

### మామూలుగా కాదు.. పులిలా కేసీఆర్ అసెంబ్లీకి వస్తారు



- సర్పంచులకు సీఎం ఏం సందేశం ఇచ్చారని మాజీమంత్రి వి.శ్రీనివాస్‌గౌడ్ ప్రశ్నించారు.
- సర్పంచుల సన్మాన సభలో రేవంత్‌రెడ్డి బూతులు మాట్లాడారని.. ముఖ్యమంత్రిగా మాట్లాడే భాష ఇదేనా అని నిలదీశారు.
- ఆయన భాషను వింటుంటే అసహ్యంగా ఉన్నదన్నారు.

సర్పంచులకు సీఎం ఏం సందేశం ఇచ్చారని మాజీమంత్రి వి.శ్రీనివాస్‌గౌడ్ ప్రశ్నించారు. ఆయన తెలంగాణ భవన్‌లో మీడియాతో మాట్లాడారు. సర్పంచుల సన్మాన సభలో రేవంత్‌రెడ్డి బూతులు మాట్లాడారని.. మిగతా 2లో

---

ఆ ఇద్దరు మంత్రులూ జైలుకెళ్లడం ఖాయం.. కేసీఆర్‌పై

## సింపతీ కోసమే రేవంత్ కుట్ర

జగన్‌తో ఏం ఒప్పందం జరిగిందో కేసీఆర్ చెప్పాలి..

కేసీఆర్ కుటుంబం తెలంగాణకు శని

కాళేశ్వరం స్కామ్ నుంచి దృష్టి మళ్లించేందుకే కేసీఆర్ కృష్ణా జలాల గురించి మాట్లాడుతున్నారన్న సంజయ్

ముడుపుల కోసం తెలంగాణను తాకట్టు పెట్టారని మండిపాటు

రేవంత్ భాష ఆయన్నే నష్టపరుస్తుందని వ్యాఖ్య



అవినీతి చిట్టా కేంద్రం వద్ద ఉంది: రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వంలోని ఇద్దరు మంత్రులు భారీగా అవినీతికి పాల్పడ్డారని, అక్రమ మార్గాల్లో వేల కోట్ల రూపాయల ఆస్తులను కూడబెట్టారని కేంద్ర మంత్రి బండి సంజయ్ సంచలన ఆరోపణలు చేశారు. ఈ మంత్రుల వ్యవహారశైలిపై కేంద్ర దర్యాప్తు సంస్థలు ఇప్పటికే ప్రత్యేక నిఘా పెట్టాయని, వారి అవినీతి చిట్టా అంతా కేంద్రం వద్ద సిద్ధంగా ఉందని ఆయన స్పష్టం చేశారు. మీడియాతో జరిగిన చిట్‌చాట్‌లో ఆయన మాట్లాడుతూ.. మిగతా 2లో

---

నాకు వచ్చిన ఈ అవకాశం

## మీ అభివృద్ధికే

**కేసీఆర్.. నిన్ను మళ్లీ అధికారంలోకి రానివ్వం**

**ప్రతి ఇంటికి రేషన్ కార్డులు ఇస్తాం.**

**గాంధీ కలలు గన్నట్టు గ్రామాల అభివృద్ధే దేశ అభివృద్ధికి చిహ్నం.**

**. కొడంగల్ నియోజకవర్గాన్ని దేశానికి ఆదర్శంగా తీర్చిదిద్దుతాం**

చిన్నచిన్న విభేదాలు ఉంటే పక్కన పెట్టాలి గ్రామల్లో కక్షలు పెంచుకోవద్దు.

పదేళ్లలో పాలమూరు ప్రజలు నిర్లక్ష్యానికి గురయ్యారని.. ఇక్కడి నుంచి ఎంపీగా నెగ్గి కూడా కేసీఆర్ ఈ ప్రాంతాన్ని ఎండబెట్టారని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మండిపడ్డారు.

కేసీఆర్‌తో పాటు బీఆర్ఎస్ కీలక నేతలపై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు.

నూతనంగా ఎన్నికైన సర్పంచు,ఉప సర్పంచు, వార్డుసభ్యులు ప్రజల ఆశలను వమ్ముచేయకుండా పని చేయాలి.

ఇండస్ట్రియల్ కారిడార్ ఏర్పాటు చేసి నిరుద్యోగులకు స్థానికంగా ఉపాధి అవకాశాలు కల్పిస్తాం.

ఎన్నికలు పూర్తి అయ్యాయి ఇక రాజకీయాలు వద్దు అభివృద్ధి ధ్యేయంగా పార్టీలకు అతీతంగా పని చేయాలి.

రాష్ట్రంలోని 12706 గ్రామపంచాయితీలకు స్పెషల్ డెవలప్ మెంట్ ఫండ్ కింద నిదులు ఇస్తాం.

చిన్న పంచాయితీలకు 5 లక్షలు పెద్దగ్రామ సర్పంచులకు 10 లక్షలు నూతన సంవత్సరంలో ఇస్తాం.

సర్పంచులు గ్రామాల్లో అభివృద్ధి పనులకు సంబంధించిన ప్రణాళికలు సిద్ధం చేయండి.

గ్రామాల్లో ఎవరికైన అర్హులకు సంక్షేమ పథకాలు రాకుంటే పేర్లు ఇస్తే వారికి ఇస్తాం.



పదేళ్లలో పాలమూరు ప్రజలు నిర్లక్ష్యానికి గురయ్యారని.. ఇక్కడి నుంచి ఎంపీగా నెగ్గి కూడా కేసీఆర్ ఈ ప్రాంతాన్ని ఎండబెట్టారని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మండిపడ్డారు. మిగతా 2లో

---

### మనుషులందరికీ సౌఖ్యం.. సదుపాయాలు కావాలి



- మనుషులందరికీ సౌఖ్యం.. సదుపాయాలు కావాలని ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భగవత్ అన్నారు.
- తిరుపతిలో జరుగుతున్న భారతీయ విజ్ఞాన్ సమ్మేళన్ లో భగవత్ ప్రసంగిస్తూ శాస్త్ర విజ్ఞానంతోనే మానవాళికి సదుపాయాలు కలుగుతాయన్నారు.

మనుషులందరికీ సౌఖ్యం.. సదుపాయాలు కావాలని ఆర్ఎస్ఎస్ చీఫ్ మిగతా 2లో

---

## నరకం చూపిస్తానని చెప్పా, చూపించా

అధ్యక్షుడు ట్రంప్ ఆదేశాలతో ఈ ఆపరేషన్ నిర్వహణ

క్రైస్తవుల హత్యలకు ప్రతీకారంగానే ఈ దాడులని ప్రకటించిన ట్రంప్




నైజీరియాలో ఐసిస్ అనుబంధ ఉగ్రవాద సంస్థపై అమెరికా వైమానిక దాడులతో విరుచుకుపడింది. క్రైస్తవులను లక్ష్యంగా చేసుకుని జరుగుతున్న మిగతా 2లో

---

### జెన్ సాకీగానీ, నిక్ ఫ్యూయెంటెస్‌గానీ.. వారు ఎవరైనాగానీ అశుద్ధం తినొచ్చు.

అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ తీవ్ర హెచ్చరికలు జారీ చేశారు.

భారత సంతతికి చెందిన తన సతీమణి ఉషా వాన్స్‌ను తిట్టేవారిపై జేడీ వాన్స్.. అసహనం వ్యక్తం చేశారు.



అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ తీవ్ర హెచ్చరికలు జారీ చేశారు. భారత సంతతికి చెందిన తన సతీమణి ఉషా వాన్స్‌ను తిట్టేవారిపై జేడీ వాన్స్.. మిగతా 2లో

---

### విద్యార్థులు సమాజాన్ని, దేశాన్ని లీడ్ చేసేలా ఉండాలి



- నిమ్మకూరు రావడం ఓ స్వీట్ మెమొరీ: భువనేశ్వరి
- గురుకుల పాఠశాల్లో విద్యార్థులతో సమావేశం నిర్వహించి.. వారితో తన బాల్య స్మృతులను పంచుకున్నారు.

విద్యార్థులు సమాజాన్ని, దేశాన్ని లీడ్ చేసేలా ఉండాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు సతీమణి, ఎన్టీఆర్ మెమోరియల్ ట్రస్ట్ చైర్మన్ నారా భువనేశ్వరి అన్నారు. నిమ్మకూరులో పర్యటించిన భువనమ్మ.. గురుకుల పాఠశాల్లో విద్యార్థులతో సమావేశం నిర్వహించి.. వారితో తన బాల్య స్మృతులను పంచుకున్నారు. మిగతా 2లో

---

మోదీ నాయకత్వంలో భారత్ లో

## స్థిరమైన ప్రభుత్వం ఉంది

**మెడికల్ కాలేజీలు కట్టే వారిని జైల్లో పెడతారా..?**

**ప్రపంచంలోనే మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరిస్తుంది**

**భారత్ లో మాత్రం అందుకున్న భిన్నంగా జన సంఖ్య పెరిగింది**

**ప్రపంచంలో ఎక్కడికి వెళ్లినా కీలక స్థానాల్లో భారతీయులే**

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో దేశంలో స్థిరమైన ప్రభుత్వం ఉందని సీఎం చంద్రబాబు నాయుడు అన్నారు.

తిరుపతి వేదికగా జరుగుతున్న భారతీయ విజ్ఞాన్ సమ్మేళన్ కార్యక్రమానికి ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భగవత్ తో కలిసి ఆయన ముఖ్య ఆహ్వానితులుగా హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు.

ప్రధానమంత్రి మోదీ నాయకత్వంలో దేశంలో స్థిరమైన ప్రభుత్వ పాలన సాగుతోందన్నారు.

2038 నాటికి భారత్ ప్రపంచంలోనే మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరిస్తుందని స్పష్టం చేశారు.

భారత్ ఏర్పడి వందేళ్లు గడిచేనాటికి.. అంటే 2047 నాటికి ప్రపంచంలోనే అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా భారత్ అవతరిస్తుందని, ప్రపంచ శక్తిగా ని ఆవిర్భవిస్తుందని తెలియజేశారు.


దశాబ్దా కాలంగా చాలా దేశాల్లో జన సంఖ్య తగ్గుతోందని అభిప్రాయపడ్డారు.

భారత్ లో మాత్రం అందుకున్న భిన్నంగా జన సంఖ్య పెరిగిందన్నారు.ఆర్ఎస్ఎస్ చీఫ్ దేశానికి అందిస్తున్న సేవలు ఎనలేనివన్నారు.

ఎటువంటి పదవిని ఆశించకుండా మోహన్ భగవత్ సమాజానికి సేవ చేస్తున్నారని కొనియాడారు.

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో దేశంలో స్థిరమైన ప్రభుత్వం ఉందని సీఎం చంద్రబాబు నాయుడు అన్నారు. తిరుపతి వేదికగా జరుగుతున్న మిగతా 2లో

1991 ఆర్థిక సంస్కరణల తర్వాత అత్యంత కీలక మార్పులు చోటు చేసుకున్నాయని పేర్కొన్నారు. తిరుపతిలో స్పేస్ సిటీ, కర్నూలులో డ్రోన్ సిటీ, అనంతపురంలో ఏరో స్పేస్ సిటీ, విశాఖలో మెడ్ టెక్ పార్కు వంటివి నిర్మించుకుంటున్నాం అన్నారు. గతంలో తమ ప్రభుత్వం హైదరాబాద్ లో ఐటీని ప్రోత్సహించిందన్నారు.



---

బాబూ.. కేసులు కొట్టేస్తే

### అంతా అయిపోతుందా?



- ఏపీలో నియంత పాలన నడుస్తోందన్నారు వైఎస్సార్‌సీపీ ప్రధాన కార్యదర్శి(లీగల్) పొన్నవోలు సుధాకర్ రెడ్డి. కూటమి పాలనలో వ్యవస్థలు కీలుబోమ్మలుగా మారాయని ఆరోపించారు.
- చంద్రబాబు తన అధికారాన్ని దుర్వినియోగం చేస్తూ కేసులు కొట్టివేయించుకుంటున్నారు.

ఏపీలో నియంత పాలన నడుస్తోందన్నారు వైఎస్సార్‌సీపీ ప్రధాన కార్యదర్శి(లీగల్) పొన్నవోలు సుధాకర్ రెడ్డి. కూటమి పాలనలో వ్యవస్థలు కీలుబోమ్మలుగా మారాయని ఆరోపించారు. మిగతా 2లో

## నరకం చూపిస్తానని చెప్పా, చూపించా

హత్యలకు ప్రతీకారంగా, అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రత్యక్ష ఆదేశాలతో క్రిస్మస్ పండుగ రోజే ఈ ఆపరేషన్ నిర్వహించడం ప్రపంచవ్యాప్తంగా సంచలనం సృష్టిస్తోంది. నైజీరియా ప్రభుత్వ సహకారంతో, ఆ దేశ వాయువ్య ప్రాంతంలో ఈ దాడులు జరిపినట్లు అమెరికా సైన్యం ధ్రువీకరించింది. వివరాల్లోకి వెళితే, నైజీరియా వాయువ్య ప్రాంతంలోని సోకోటో రాష్ట్రంలో కొత్తగా కార్యకలాపాలు సాగిస్తున్న 'లకూరవాస్' అనే ఐసిస్ అనుబంధ ఉగ్రవాద సంస్థను లక్ష్యంగా చేసుకుని డిసెంబర్ 25న, స్థానిక కాలమానం ప్రకారం ఉదయం 6 గంటల ప్రాంతంలో ఈ దాడులు జరిగాయి. ఈ ఆపరేషన్‌లో భాగంగా గిదామ్ బిసా, గిడాన్ రొటోవా ప్రాంతాల్లోని ఉగ్రవాద శిబిరాలను, రహస్య స్థావరాలను అమెరికా దళాలు ధ్వంసం చేశాయి. ఉగ్రవాదులు తప్పించుకోకుండా నైజీరియా సైన్యం భూమార్గంలో దిగ్బంధం చేసింది. ఈ దాడుల విషయాన్ని అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ స్వయంగా తన 'ట్రూత్ సోషల్' ప్లాట్‌ఫామ్‌లో ప్రకటించారు.

## జెన్ సాకీగానీ, నిక్ ఫ్యూయెంటెస్‌గానీ.. వారు ఎవరైనాగానీ అశుద్ధం తినొచ్చు.

అసహనం వ్యక్తం చేశారు. ఉషను జాతిపరంగా కించపరిచేలా చేసిన వ్యాఖ్యలకు వాన్స్ కౌంటరిచ్చారు. ఇటీవల తన పాడ్‌కాస్ట్‌లో ఉషను జాతిపరంగా కించపరిచేలా.. ఉపాధ్యక్షుడిని జాతి ద్రోహిగా పేర్కొంటూ నిక్ విమర్శలు చేశారు. దీనిపై వాన్స్ స్పందించారు. ఈ సందర్భంగ వాన్స్ మాట్లాడుతూ.. 'నేను ఒకటే స్పష్టం చేయదలుచుకున్నా. నా భార్యపై విమర్శల దాడి చేసేవారు.. జెన్ సాకీగానీ, నిక్ ఫ్యూయెంటెస్‌గానీ.. వారు ఎవరైనాగానీ అశుద్ధం తినొచ్చు. అమెరికా ఉపాధ్యక్షుడిగా అది నా అధికారిక విధానం. ప్రజలను జాతిపరంగా, సంస్కృతిపరంగా జడ్జ్ చేసేవారిపట్ల నా వైఖరి ఇలాగే ఉంటుంది. వారు యూదులైనా, శ్వేతజాతీయులైనా అంతే. మనం అలా వ్యవహరించకూడదు' అని స్పష్టం చేశారు. ఇక, అంతకుముందు.. ఇటీవల వివాదాస్పద వ్యాఖ్యలు చేస్తున్న అమెరికా ఉపాధ్యక్షుడు, ఉపాధికి, మతానికి ముడిపెడుతూ మరోసారి నోటికి పని చెప్పారు. అమెరికా తాలూకు నిజమైన క్రైస్తవ గుర్తింపు కేవలం వ్యక్తిగత విశ్వాసాలకే పరిమితమైనది కాదు. ఈ దేశ ఉపాధికి, ముఖ్యంగా హెచ్%-%1బీ వీసాలకు కూడా సంబంధించినది. అమెరికా కంపెనీలు మూడో ప్రపంచ దేశాల నుంచి కారుచౌకగా ఉద్యోగులను దేశంలోకి గుమ్మరించడం సరికాదు. వ్యక్తి కుటుంబం ఎంత ముఖ్యమో, దేశ క్షేమం కోసం ప్రభుత్వం ఏం చేస్తోందో పూర్తి అవగాహన కలిగివుండటం కూడా అంతే ముఖ్యం.

## మామూలుగా కాదు.. పులిలా కేసీఆర్ అసెంబ్లీకి వస్తారు

ముఖ్యమంత్రిగా మాట్లాడే భాష ఇదేనా అని నిలదీశారు. ఆయన భాషను వింటుంటే అసహ్యంగా ఉన్నదన్నారు. భూమి ఉన్నంత వరకు బీఆర్ఎస్ ఉంటుందని.. కేసీఆర్ మూడోసారి సీఎం అవుతారని స్పష్టం చేశారు. కాంగ్రెస్, బీజేపీ కలిసి పాలమూరు-రంగారెడ్డికి జాతీయ హోదా తీసుకురావాలని డిమాండ్ చేశారు. అలాగే.. 42 శాతం రిజర్వేషన్లతో ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికలు పెట్టాలని డిమాండ్ చేశారు. కేసీఆర్ తెలంగాణ తీసుకురాకుంటే రేవంత్ సీఎం అయ్యేవారా అని ప్రశ్నించారు. మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్దన్‌రెడ్డి మాట్లాడుతూ.. రేవంత్‌రెడ్డి ఆవేదన, ఆక్రోశం సభలో బయటపడిందని అన్నారు. తలుపు పెట్టుకుని ఏడ్చి రేవంత్‌రెడ్డి మీటింగ్‌కు వచ్చినట్లున్నారని.. అందుకే తొండల సోకు, లాగుల సోకు పట్టుకున్నదన్నారు. పాలమూరు-రంగారెడ్డి అంశాన్ని డైవర్ట్ చేసి బూతులు మాట్లాడారన్నారు. దమ్ము, ధైర్యం ఉంటే పోలీసులు లేకుండా మహిళల వద్దకు వచ్చి రూ.2,500 వస్తుందా లేదా అడగాలని సవాల్ విసిరారు. రేవంత్‌ను సీఎం పదవి నుంచి దింపిన తర్వాతనే పులిలా కేసీఆర్ అసెంబ్లీకి వస్తారని అన్నారు.

## మనుషులందరికీ సౌఖ్యం.. సదుపాయాలు కావాలి

మోహన్ భగవత్ అన్నారు. తిరుపతిలో జరుగుతున్న భారతీయ విజ్ఞాన్ సమ్మేళన్ లో భగవత్ ప్రసంగిస్తూ శాస్త్ర విజ్ఞానంతోనే మానవాళికి సదుపాయాలు కలుగుతాయన్నారు. సుఖం అనేది కేవలం భౌతికపరమైనది కాదని స్పష్టం చేశారు. సుఖం అనేది కేవలం మానసికపరమైనదని తెలిపారు. సుఖదు:ఖాలు తాత్కాలికమైనవని పేర్కొన్నారు. మనం పొందుతున్న సౌక్యం, సదుపాయాల్లో రెండో కోణం కూడా ఉంటుందన్నారు. మనమంతా ఈ విశ్వానికి ఎంతో కొంత రుణపడి ఉన్నామన్నారు. మానసికంగా సంతృప్తి లేకపోతే ఎంత పొందినా సుఖం కలగదన్నారు. క్షమా గుణమే మనిషిని ఉన్నత స్థితిలో నిలుపుతుందన్నారు. కొందరిలో ఎంత ఎదిగితే అంత అహంకారం పెరుగుతుందని అభిప్రాయపడ్డారు. అర్థ శాస్త్రానికి ప్రపంచవ్యాప్తంగా ఎంతో మంది ఎన్నో నిర్వచనాలు ఇచ్చారని పేర్కొన్నారు. కానీ చాణక్యుడి అర్థశాస్త్రం ప్రజల సంక్షేమానికి మాత్రమే ప్రాధాన్యం ఇచ్చిందన్నారు. ప్రతిఒక్కరూ స్వయంగా కర్తవ్యాన్ని నిర్దేశించుకొని ముందుకు సాగాల్సిన అవసరం ఉందన్నారు. విజ్ఞాన శాస్త్రం, ధర్మ శాస్త్రాల మధ్య వైరుధ్యమేమి లేదన్నారు. అనుభవంతో ఎంతో విజ్ఞానాన్ని సంపాదిస్తామన్నారు. అనుభవం పాఠాలను కూడా నేర్పిస్తుందన్నారు.

## బాబూ.. కేసులు కొట్టేస్తే అంతా అయిపోతుందా?

చంద్రబాబు తన అధికారాన్ని దుర్వినియోగం చేస్తూ కేసులు కొట్టివేయించుకుంటున్నారు. చంద్రబాబుపై కొట్టివేసిన కేసులన్నింటిపై ఉన్నత న్యాయస్థానంలో కొట్లాడుతాం అని హెచ్చరించారు. వైఎస్సార్‌సీపీ ప్రధాన కార్యదర్శి పొన్నవోలు సుధాకర్ రెడ్డి సోమాజీగూడ ప్రెస్ క్లబ్‌లో మీడియాతో మాట్లాడుతూ.. చంద్రబాబు ఒక నియంతలా వ్యవహరిస్తున్నారు. చంద్రబాబుపై ఉన్న కేసులన్నీ ఒక్క నెలలో ఎలా కొట్టివేశారో అర్థం కావడం లేదు. కేసు పెట్టిన వ్యవస్థలే చంద్రబాబు నీతిమంతుడు అని క్లీన్ చిట్ ఇవ్వడం ఆశ్చర్యంగా ఉంది. చంద్రబాబు తన అధికారాన్ని దుర్వినియోగం చేస్తున్నారు. సీఐడీ, సిట్ సాక్షాదారాలు లేవని చంద్రబాబుపై ఉన్న కేసులు కొట్టివేశారు. స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో వందల మందిని విచారించి ఆధారాలు సేకరించారు. ఆ ఆధారాలు అన్ని ఏమయ్యాయి?. ఏపీలో దొంగా పోలీసు ఆట నడుస్తుంది.. దొంగలు వారే.. న్యాయ నిర్ణేతలు వారే. కేసులో స్పష్టమైన ఆధారాలు ఉన్నాయనే కోర్టు చంద్రబాబును జైలులో వేసింది. మరి ఇప్పుడు ఆధారాలు ఏమయ్యాయి?. చట్టాన్ని దుర్వినియోగం చేస్తున్న అధికారులు భవిష్యత్‌లో దోషులుగా నిలబడక తప్పదు. చంద్రబాబుపై కొట్టివేసిన కేసులపై మళ్లీ ఉన్నత న్యాయస్థానాల్లో కొట్లాడుతాం' అని వ్యాఖ్యలు చేశారు.

## విద్యార్థులు సమాజాన్ని, దేశాన్ని లీడ్ చేసేలా ఉండాలి

స్కూల్ చదువు పూర్తి చేసుకుని బయటకు వచ్చే సమయంలో జీవితంలో ఒక లక్ష్యాన్ని ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. విద్యార్థులు ఆంగ్లంలో ప్రతిభ కనబర్చేలా అధ్యాపకులు చూడాలన్నారు. తాను నిమ్మకూరు రావడం స్వీట్ మెమోరీ అని.. ఇది తన తాత లక్ష్మయ్య ఊరు అని తెలిపారు. చిన్నపుడు సెలవులు వస్తె అమ్మ తమను నిమ్మకూరుకు పంపేదని... వేసవి సెలవలకు ఇక్కడికే వచ్చే వాళ్ళమని చెప్పుకొచ్చారు. ఇక్కడ తన సోదరి శారద ఉండేదని.. ఆర్టీసీ బస్‌లో పామర్రు సినిమా వెళ్ళేవాళ్ళమంటూ ఆనాటి జ్ఞాపకాలను గుర్తుచేసుకున్నారు. కాలం మారుతుందని.. ఇప్పుడు ఫోన్, కార్లు కావాలని కోరుకుంటున్నారని అన్నారు. బాలికలు వ్యక్తిత్వ వికాసాన్ని పెంపొందించుకోవాలని సూచించారు. ఈ రోజు మీరు చేసే పనే రేపటి జీవితానికి దారి చూపుతుందని వెల్లడించారు. పెద్ద పెద్ద నాయకులు చాలా కష్టపడి చదువుకున్నారని.. అన్ని ఉండి చదువుకునే వారిని కాకుండా పేదరికంలో ఉండి చదువుకునే వారిని స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు. నాన్న ఇంటింటికీ తిరిగి పాలు అమ్మి కష్టపడి పైకి వచ్చారని.. తాము ఈ స్థాయిలో ఉన్నాము అంటే తమ తల్లిదండ్రుల కష్టమని గర్వంగా చెప్పుకున్నారు.

## జగన్, కేసీఆర్ ఎప్పుడైనా చర్చలు జరిపారా?: జగ్గారెడ్డి

ఏపీ, తెలంగాణ మాజీ ముఖ్యమంత్రులు జగన్, కేసీఆర్‌పై తెలంగాణ పీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి విమర్శలు గుప్పించారు. గతంలో కేసీఆర్ జగన్ ఇంటికి వచ్చి చేపలు తిన్నారని, జగన్ హైదరాబాద్‌లో కేసీఆర్ ఇంటికి వచ్చి కోడికూర తిన్నారని అన్నారు. అయితే, సీఎం రేవంత్ రెడ్డి ఇలా దిగజారి వ్యవహరించరని చెప్పారు. ఇరు రాష్ట్రాల సమస్యలపై గతంలో జగన్, కేసీఆర్ ఎప్పుడైనా చర్చలు జరిపారా? అని ప్రశ్నించారు. వారిని మీడియా ప్రతినిధులు ఎందుకు ప్రశ్నించడం లేదని అడిగారు. రెండు రాష్ట్రాలు బాగుండాలనేదే తన ఆకాంక్ష అని చెప్పారు. ఇరు రాష్ట్రాల మధ్య ఉన్న సమస్యలను ఉన్నతస్థాయిలో చర్చించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. నీటి ప్రాజెక్టులు, కేటాయింపుల వంటి అంశాలపై సీఎంలు ప్రత్యక్షంగా కూర్చుని చర్చించాలన్నారు. "విశాఖ ఉక్కు ఆంధ్రుల హక్కు. ప్రజల భాగస్వామ్యంతో ఉక్కు కర్మాగారం ఏర్పాటు అయ్యింది. 1970లో ఇందిరాగాంధీ పార్లమెంటులో ప్రాజెక్ట్‌ను ప్రకటించారు. రూ.14,000 కోట్లు వ్యయం చేసి స్థాపించిన ఫ్యాక్టరీ వల్ల విశాఖపట్నం అభివృద్ధి చెందింది. వేలు, లక్షల కుటుంబాలు ఉక్కుపై ఆధారపడి జీవనం సాగిస్తున్నారు. ఆనాటి ఉద్యమం కారణంగా ఎంతోమంది నాయకులుగా ఎదిగారు.

## జగనే నా టార్గెట్

'వైఎస్ జగన్మోహన్ రెడ్డే నా టార్గెట్, నాకు ఎవరి మద్దతు అవసరం లేదు. ఒంటరి పోరాటమే నాకు ఇష్టం' అని శాసనసభ డిప్యూటీ స్పీకర్ కనుమూరు రామకృష్ణరాజు అన్నారు. శుక్రవారం పశ్చిమగోదావరి జిల్లా పెద అమిరంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. తాను నిర్మించిన 180 మెగావాట్ ప్రాజెక్టు విలువ రూ.2వేల కోట్లు ఉంటుందని చెప్పారు. దేశంలోనే ఇంత తక్కువ ఖరీదైన ప్రాజెక్టును ఇప్పటి వరకు ఎవరూ నిర్మించలేదని తెలిపారు. జగన్ మీడియా తనపై అబద్ధపు రాతలు రాస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. 'నువ్వు నాపై కావాలని పెట్టించిన 3 కేసుల ద్వారా నన్ను 420గా చిత్రీకరించి నీ పత్రికలో రాయిస్తున్నావు. డిప్యూటీ స్పీకర్ పదవిని బర్తరఫ్ చేయాలని నీ వాళ్లతో మాట్లాడిస్తున్నావు' అంటూ జగన్‌పై మండిపడ్డారు. 11 కేసుల్లో 420గా ఉన్న నువ్వు సీఎంగా పని చేయలేదా అని నిలదీశారు. పోరాటం తనకు కొత్తేమీ కాదన్నారు. తాను బరిలో పందెంకోడి లాంటివాడినని, చావుకు తెగించి జగన్‌తో పోరాడానని పేర్కొన్నారు. త్వరలోనే నిర్దోషిగా తిరిగి వస్తానని చెప్పారు. జగన్‌కు ఒక మతం సపోర్టుగా ఉండొచ్చని, తనకు సమాజంలో ఎంతోమంది మద్దతుగా ఉన్నారని తెలిపారు. తింగరి రాతలతో తన అభిమానుల మనోభావాలు దెబ్బతీయలేరని, జగన్ తనను చంపాలని చూసినా భయపడలేదని, ఉడత ఊపులకు భయపడే ప్రసక్తే లేదని రఘురామ స్పష్టం చేశారు. జగన్‌పై ఒంటరిగా పోరాటం ప్రారంభించినప్పుడు తనవెనుక ఎవరూ లేరన్నారు.

# నాకు వచ్చిన ఈ అవకాశం మీ అభివృద్ధికే

సాయంత్రం కోస్గిలో నూతనంగా ఎన్నికైన సర్పంచులు, ఉప సర్పంచులు, వార్డు సభ్యులకు నిర్వహించిన ఆత్మీయ సమ్మేళానికి హాజరైన ఆయన మాట్లాడుతూ.. కేసీఆర్‌తో పాటు బీఆర్ఎస్ కీలక నేతలపై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. నూతనంగా ఎన్నికైన సర్పంచు,ఉప సర్పంచు, వార్డుసభ్యులు ప్రజల ఆశలను వమ్ముచేయకుండా పని చేయాలి. గాంధీ కలలు గన్నట్టు గ్రామాల అభివృద్ధే దేశ అభివృద్ధికి చిహ్నం. కొడంగల్ నియోజకవర్గాన్ని దేశానికి ఆదర్శంగా తీర్చిదిద్దుతాం. ఇండస్ట్రియల్ కారిడార్ ఏర్పాటు చేసి నిరుద్యోగులకు స్థానికంగా ఉపాధి అవకాశాలు కల్పిస్తాం. ఎన్నికలు పూర్తి అయ్యాయి ఇక రాజకీయాలు వద్దు అభివృద్ధి ధ్యేయంగా పార్టీలకు అతీతంగా పని చేయాలి. చిన్నచిన్న విభేదాలు ఉంటే పక్కన పెట్టాలి గ్రామల్లో కక్షలు పెంచుకోవద్దు. నాకు వచ్చిన ఈ అవకాశం మీ అభివృద్ధికే..రాష్ట్రంలోని 12706 గ్రామ పంచాయితీలకు స్పెషల్ డెవలప్ మెంట్ ఫండ్ కింద నిదులు ఇస్తాం. చిన్న పంచాయితీలకు 5 లక్షలు పెద్దగ్రామ సర్పంచులకు 10 లక్షలు నూతన సంవత్సరంలో ఇస్తాం. సర్పంచులు గ్రామాల్లో అభివృద్ధి పనులకు సంబందించిన ప్రణాళికలు సిద్ధం చేయండి. ప్రతి ఇంటికి రేషన్ కార్డులు ఇస్తాం. గ్రామాల్లో ఎవరికైన అర్హులకు సంక్షేమ పథకాలు రాకుంటే పేర్లు ఇస్తే వారికి ఇస్తాం. ఇందిరమ్మ చీరలు మేం ఇస్తున్న సారె లాంటిది. చదువే జీవితాల్లో వెలుగు తెస్తుంది పిల్లలకు మంచి విద్యను అందిస్తాం. రాష్ట్రంలోని అన్ని పాఠశాలల్లో వచ్చే విద్యా సంవత్సరం నుంచి అల్పహారం,నాణ్యమైన భోజనం అందిస్తాం. మార్చి 31 లోగా కేంద్రం నుంచి 3 వేల కోట్ల నిధులు గ్రామపంచాయితీలకు తీసుకోస్తాకేసీఆర్ 40 ఏళ్ల రాజకీయ అనుభవం ఇదేనా?. పదేళ్ల బీఆర్ఎస్ తెలంగాణకు అన్యాయం చేసింది. పాలమూరుకు వలస వచ్చి కేసీఆర్ ఎంపీ అయ్యాడు. కానీ, నీళ్ల కూడా ఇవ్వకుండా ఈ ప్రాంతాన్ని ఎండగట్టాడు. బీఆర్ఎస్ ఏ ప్రాజెక్టు పూర్తి చేయలేదు. వాళ్ల మంత్రులు, ఎమ్మెల్యేలు ఎన్నో పాపాలు చేశారు. లక్షా 80 వేల కోట్లు కాంట్రాక్టర్లకు బిల్లులు ఇచ్చి.. కమిషన్లు దండుకున్నారు. కేసీఆర్ రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చారు. నన్ను జైలుకు పంపారు. నా కుటుంబాన్ని ఇబ్బందులు పెట్టారు. కేసీఆర్ ఆయన పాపాలకు ఆయనే పోతాడని.. నేనేమీ అనలేదు. అధికారంలోకి వచ్చాక నేను పగ రాజకీయాలు చేయలేదు. ఒక్క కేసు కూడా పెట్టలేదు. కక్ష సాధింపులకు పాల్పడలేదు. ప్రమాణస్వీకారం చేసిన రోజునే మంచం మీద నుంచి పడి మక్కెలిరగొట్టుకున్నాడు. రెండేళ్ల నుంచి ఫాంహౌజ్‌నే కేసీఆర్ జైలుగా మార్చుకున్నారు. మొన్నే బయటకు వచ్చాడు. తోలు తీస్తానంటూ ఏదో మాట్లాడారు. రెండేళ్లు ఫామ్‌హౌజ్‌లో అదే పని చేశారా?.. మా సర్పంచ్‌ల దగ్గరికి రా ఎవరి తోలు తీస్తారో చూద్దాం. చింతకమడకలో చీరి చింతకు కడతారు. నేకేసీఆర్ చేయని పాపం అంటూ లేదు. సొంతల్లుడి ఫోన్‌నే ట్యాపింగ చేయించాడు. సొంత బిడ్డకే చీర పెట్టలేనోడు.. మాపై మాట్లాడతారా?. ఇన్ని ఎన్నికలు జరుగుతున్నా.. జనం బండకేసి కొడుతున్నా.. సిగ్గు రావడం లేదు. కేసీఆర్ ఉడత ఊపులకు భయపడేవాడిని కాదు నేను. పండక్కి చెల్లెల్ని కూడా ఇంటికి పిలవలేనోడు కేటీఆర్. తండ్రి గాలికి సంపాదించిన వాటా పంచాల్సి వస్తుందని సొంత చెల్లినే మెడలు పట్టి బయటకు పంపించావ్. సొంత చెల్లికే సమాధానాలు చెప్పలేనోడు నాకే సవాల్ విసురుతాడా?.. కేటీఆర్ నువ్వెంత.. నీ స్థాయి ఎంత..? నీలా అమాయకుల్ని నేను మోసం చేయలేదు. అలాంటిది నేను నీకు భయపడతానా?.. హరీష్‌రావు ఆరడుగులు పెరిగిండు.. కానీ తలకాయే లేదు. నీ కండలు కరిగి.. తొలు మిగిలింది. నీకా నేను భయపడేది. 2029లో 80 శాతంపైగా సీట్లతో మళ్లీ అధికారంలోకి వస్తాం. రెండోసారి కాంగ్రెస్‌ను అధికారంలోకి తెస్తా.. ఇదే నా సవాల్. నేను రాజకీయాల్లో ఉన్నంత కాలం కల్వకుంట్ల కుటుంబాన్ని, కేసీఆర్‌ను అధికారంలోకి రానివ్వను.. ఇదే నా శపథం. తండ్రీ కొడుకులు కల్లు కాంపౌండ్ మాటలు మాట్లాడొద్దు. సోయిలేని మాటలు.. స్థాయిలేని విమర్శలు. పార్టీ ఆఫీసులో కాదు.. అసెంబ్లీకి రండి. నీళ్లు, నియామకాలు.. నిధులు.. వేటిపైన అయినా అసెంబ్లీలో చర్చకు నేను సిద్ధం. కూలిన కాళేశ్వరం.. ఫోన్ ట్యాపింగ్.. ఏ అంశంపైనా అయినా సరే చర్చిద్దాం. ఎన్నిరోజులు కావాలంటే అన్ని రోజులు చర్చ పెడతాం. మీరు సిద్ధమా? అని రేవంత్ అన్నారు.

# మోదీ నాయకత్వంలో భారత్ లో స్థిరమైన ప్రభుత్వం ఉంది

భారతీయ విజ్ఞాన్ సమ్మేళన్ కార్యక్రమానికి ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భగవత్ తో కలిసి ఆయన ముఖ్య ఆహ్వానితులుగా హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సీఎం చంద్రబాబు ప్రసంగించారు. ప్రధానమంత్రి మోదీ నాయకత్వంలో దేశంలో స్థిరమైన ప్రభుత్వ పాలన సాగుతోందన్నారు. 2038 నాటికి భారత్ ప్రపంచంలోనే మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరిస్తుందని స్పష్టం చేశారు. భారత్ ఏర్పడి వందేళ్లు గడిచేనాటికి.. అంటే 2047 నాటికి ప్రపంచంలోనే అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా భారత్ అవతరిస్తుందని, ప్రపంచ శక్తిగా ఆవిర్భవిస్తుందని తెలియజేశారు. దశాబ్దా కాలంగా చాలా దేశాల్లో జన సంఖ్య తగ్గుతోందని అభిప్రాయపడ్డారు. భారత్ లో మాత్రం అందుకున్న భిన్నంగా జన సంఖ్య పెరిగిందన్నారు. ఆర్ఎస్ఎస్ చీఫ్ దేశానికి అందిస్తున్న సేవలు ఎనలేనివన్నారు. ఎటువంటి పదవిని ఆశించకుండా మోహన్ భగవత్ సమాజానికి సేవ చేస్తున్నారని కొనియాడారు. దేశంలో నాలెడ్జ్ కు కొదవ లేదన్నారు. దాన్ని సద్వినియోగం చేసుకుంటే భారత్ కొత్త పుంతలు తొక్కుతుందన్నారు. అదే విధంగా భారత్ ప్రపంచానికి అందించిన అమూల్యమైన సంపద యోగా అని పేర్కొన్నారు. మానసిక ఒత్తిడిని అధిగమించడంతో పాటు ఆరోగ్య సంరక్షణలో యోగాది కీలక పాత్రగా పేర్కొన్నారు. విశాఖ వేదికగా అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని నిర్వహించిన విషయాన్ని సీఎం గుర్తు చేశారు. దేశాభివృద్ధిలో అనేక రంగాల భాగస్వామ్యం ఉంటుందన్నారు. అవన్నీ సమతుల్యంగా ఉన్నప్పుడు సుస్థిరాభివృద్ధి సాకారమవుతుందన్నారు. 1991 ఆర్థిక సంస్కరణల తర్వాత అత్యంత కీలక మార్పులు చోటు చేసుకున్నాయని పేర్కొన్నారు. తిరుపతిలో స్పేస్ సిటీ, కర్నూలులో డ్రోన్ సిటీ, అనంతపురంలో ఏరో స్పేస్ సిటీ, విశాఖలో మెడ్ టెక్ పార్కు వంటివి నిర్మించుకుంటున్నాం అన్నారు. గతంలో తమ ప్రభుత్వం హైదరాబాద్ లో ఐటీని ప్రోత్సహించిందన్నారు. ఐటీ వల్ల ప్రపంచంలో తెలుగువారు ఎక్కువ వేతనాలు పొందుతున్నారన్నారు. అమరావతిలో క్వాంటం కంప్యూటింగ్ ప్రోత్సహిస్తున్నామని తెలిపారు. ఇప్పటికే ప్రపంచంలో ఎక్కడికి వెళ్లినా కీలక స్థానాల్లో భారతీయులే ఉన్నారని గుర్తు చేశారు. అంతర్జాతీయ సంస్థల్లో అత్యధిక జీతాలు పొందుతున్నది తెలుగువారేనని అన్నారు. దేశం పేరు ప్రపంచ దేశాల్లో మార్మోగుతుందన్నారు. అది ప్రతి భారతీయుడికి గర్వకారణం అన్నారు. విశాఖపట్నంలో 15 బిలియన్ డాలర్ల పెట్టుబడితో గూగుల్ వచ్చిందని గుర్తు చేశారు. మన పురాణాలను నేటి యువతకు తెలియజేసి వాటిపై అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. అవతార్ సినిమా కంటే రామాయణం, మహాభారతం గొప్పవని పిల్లలకు చెప్పాలన్నారు. సూపర్ మ్యాన్, బ్యాట్ మ్యాన్, ఐరన్ మ్యాన్ కాకుండా అర్జునుడు, హనుమాన్ గురించి వారికి తెలియజేయాలని సీఎం అన్నారు. ఎన్టీఆర్ వంటి గొప్ప వ్యక్తుల గురించి నేటి సమాజానికి చెప్పాల్సిన అవసరం ఎంతైనా ఉందని అభిప్రాయపడ్డారు. జల భద్రత ఉంటే దేశంలో అద్భుత కార్యక్రమాలు చేయగలమన్నారు. అమరావతి, పోలవరం, హైవేలు వంటి కీలక ప్రాజెక్టులకు మోదీ, కేంద్రం సహకరిస్తోందని సీఎం చంద్రబాబు తెలిపారు. రాష్ట్రం మొన్నటి వరకు వెంటిలేటర్‌పై ఉందని, ఇప్పుడు నిలదొక్కుకుని ముందుకెళ్తోందని ఆయన చెప్పారు. ప్రభుత్వ మెడికల్ కాలేజీల నిర్మాణాన్ని వైసీపీ వ్యతిరేకించడంపై చంద్రబాబు మండిపడ్డారు. టెండర్లో పాల్గొనే వారికి వార్నింగ్ ఇవ్వడంపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. పీపీపీ విధానం గురించి తెలియని వారు ప్రైవేట్ పరం అంటూ మాట్లాడుతున్నారని ఎద్దేవా చేశారు. కేంద్రం కూడా పీపీపీ విధానంపై స్పష్టంగా ఉందని, మెరుగైన సేవలు, ఉద్యోగాలు కల్పించాలంటే ఆ విధానం బెస్ట్ అని చెప్తోందని చంద్రబాబు తెలిపారు. "పీపీపీ పద్ధతిలో చేపట్టే మెడికల్ కాలేజీల నిర్మాణానికి వయబిలిటీ గ్యాప్ ఫండింగ్ ద్వారా ఆర్థిక మద్దతు కూడా ఇస్తున్నాం. పీపీపీ విధానంలో మెడికల్ కాలేజీలు కడితే జైల్లో పెడతామని బెదిరిస్తున్నారు. అభివృద్ధి చేసే వారిని జైల్లో పెడతామనే వారిని ఏమనాలో ప్రజలే ఆలోచించుకోవాలి. 2047 నాటికి మనదేశం ప్రపంచలో నెంబర్ 1గా ఉండాలంటే.. దానికి ఏపీ ట్రెండ్ సెట్టర్‌గా ఉండాలని నేను ఆలోచన చేస్తున్నా. అలాంటి నేను రాష్ట్రంలోని అభివృద్ధి వ్యతిరేకులతో రాజకీయం చేయాల్సి వస్తోంది. ఎవరెన్ని చెప్పినా, అడ్డంకులు సృష్టించిన అభివృద్ధి ఆగదు. హెల్తీ, వెల్తీ, హ్యాపీని ఏపీని అందించేందుకు ఎన్టీఆర్, వాజ్ పేయ్ స్ఫూర్తితో

## "ఎట్టకేలకు డీఎస్పీ జయసూర్యను బదిలీ చేయించుకున్న ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ కు శుభాకాంక్షలు"

పశ్చిమ గోదావరి జిల్లా భీమవరం డీఎస్పీ జయసూర్యపై ప్రభుత్వం బదిలీ వేటు వేసింది. సెటిల్ మెంట్లలో తలదూరుస్తున్నారంటూ బాధితులు నేరుగా పవన్ కు ఫిర్యాదు చేశారు. అంతేకాదు అక్రమ జూదం వంటి కార్యకలాపాల్లో కూడా తల దూరుస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. ఈ ఫిర్యాదులను తీవ్రంగా పరిగణించిన డిప్యూటీ సీఎం... లోతుగా విచారించాలని జిల్లా ఎస్పీని ఆదేశించారు. ఈ క్రమంలో ఆయన చట్ట విరుద్ధ కార్యకలాపాల్లో జోక్యం చేసుకుంటున్నారనే విషయం నిర్ధారణ కావడంతో ఆయనపై బదిలీ వేటు వేశారు. ఆయన స్థానంలో కొత్త డీఎస్పీగా రఘువీర్ విష్ణును నియమించారు. ఈ క్రమంలో పవన్ పై అంబటి రాంబాబు వ్యంగ్యంగా ట్వీట్ చేశారు. "ఎట్టకేలకు డీఎస్పీ జయసూర్యను బదిలీ చేయించుకున్న ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ కు శుభాకాంక్షలు" అని ట్వీట్ చేశారు. పవన్ ప్రసంగాలు పరిశీలిస్తే విచిత్రంగా ఉందని.. ఓపెనింగ్‌లో ఓవరాక్షన్ చేస్తారు.. ఇంటర్వెల్‌లో ఇరిటేషన్ అవుతారు.. కన్ క్లూజన్‌లో కన్ఫ్యూజ్ అవుతారంటూ వైఎస్సార్‌సీపీ నేత, మాజీ మంత్రి అంబటి రాంబాబు చురకలు అంటించారు. ఆయన మీడియా సమావేశంలో మాట్లాడుతూ.. పవన్ ఏం మాట్లాడుతున్నాడో ఆయనకీ అర్థం కాదని.. వినేవాళ్లకు అంతకన్నా అర్థం కాదంటూ వ్యంగ్యాస్త్రాలు విసిరారు. "వైఎస్సార్‌సీపీ పార్టీని, పార్టీ నాయకత్వంపై తీవ్రమైన పదజాలం వాడుతున్నారు. ఎందుకు పవన్ అంతలా ఊగిపోయి పిచ్చిపిచ్చిగా మాట్లాడుతున్నారు. ఎవరినో బెదిరించాలనే భావన పవన్ మాటల్లో కనిపిస్తుంది. పవన్ మిమ్మల్ని ఎవరైనా వైఎస్సార్‌సీపీ వాళ్లు ఏమైనా అన్నారా.. అంటే చెప్పండి. మిమ్మల్ని తిట్టింది తెలంగాణ వాళ్లు.. వైఎస్సార్‌సీపీ వాళ్లు కాదు. ఎందుకు వైఎస్సార్‌సీపీపై తీవ్రమైన పదజాలంతో ఊగిపోతున్నారు" అంటూ అంబటి దుయ్యబట్టారు. "కూటమి అసమర్థత వల్ల అనేకమైన ఇష్యూలు వచ్చాయి. ప్రభుత్వ మెడికల్ కాలేజీలను కూటమి ప్రభుత్వం, చంద్రబాబు ప్రైవేట్‌పరం చేయాలని చూస్తున్నారు. భవిష్యత్‌లో లక్షల కోట్ల విలువ చేసే మెడికల్ కాలేజీలను తన మనుషులకు చంద్రబాబు కట్టబెట్టేస్తున్నాడు. మెడికల్ కాలేజీలు ప్రైవేటీకరణ స్కామ్. కోటి మందికి పైగా ప్రజలు కోటి సంతకాలు చేశారు. మెడికల్ కాలేజీల అంశాన్ని డైవర్ట్ చేయడానికే పవన్ కళ్యాణ్ ఇప్పుడు పిచ్చి పిచ్చిగా మాట్లాడుతున్నారు. మెడికల్ కాలేజీల్లో స్కామ్ జరుగుతుందిఈ స్కామ్‌లో ఎవరైనా చేరితే.. చంద్రబాబు, లోకేష్‌కు కిక్ బ్యాగ్‌లు ఇస్తే చట్టం ముందు శిక్షిస్తామని చెప్పాం. విచారణ క్రమంలో లోపల కూడా వేస్తామని చెప్పాం. స్కామ్ ఉందని మేం చెబుతున్నాం. మమ్మల్నే లోపల వేస్తారా.. మీ సంగతి తేలుస్తామని పవన్ మాట్లాడుతున్నాడు. చంద్రబాబు మాట్లాడకుండా పవన్‌తో మాట్లాడిస్తున్నాడు. ఎందుకు మీకంత భయం?. 15 ఏళ్లు కలిసే ఉంటామని చెబుతున్నావ్.. కలిసుంటే మంచిదేగా వద్దని ఎవరు చెప్పారు?. 15 ఏళ్లు అగ్రిమెంట్ రాసే పార్టీ దేశంలో ఎక్కడా లేదు. పవన్ కళ్యాణ్ పార్టీ తప్ప. 15 ఏళ్లు కలిసి ఉండేది రాష్ట్రానికి మంచి చేయడానికి కాదు. వైఎస్ జగన్ అధికారంలోకి వస్తాడని మీకు భయం. ఏమీ లేకపోయినా మద్యం స్కామ్ పేరుతో ఎంతమందిని లోపలేశారు. విచారణల పేరుతో లడ్డూ వ్యవహారంలో మీరు చేస్తున్నది ఏంటి?. మెడికల్ కాలేజీల స్కామ్‌లో పవన్‌కు వాటా ఉంది కాబట్టే ఊగిపోతున్నాడు. ప్రజలు మెచ్చిన రోజున వైఎస్సార్‌సీపీని అధికారంలోకి రాకుండా ఎవరూ అడ్డుకోలేరు. అవినీతి, లంచాలకు తావులేకుండా పాలన ఉండాలన్నారు. డబ్బులు లేనిదే లోకేష్ ట్రాన్స్‌ఫర్లు చేస్తున్నారా?. సీజ్ ద షిప్ అన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత రేషన్ బియ్యం అమ్మకం ఆగిందా పవన్ సమాధానం చెప్పాలికాకినాడ పోర్టు నుంచి బియ్యం బ్రహ్మాండంగా వెళ్లిపోతోంది. మధ్యవర్తులు డబ్బులు సంపాదించుకుంటున్నారు. బియ్యం డబ్బుల్లో మీకు వస్తుందిగా. చక్కగా డబ్బు తీసుకుని సర్దుకుంటున్నారుగా. మీరు నీతి నిజాయితీ గురించి మాట్లాడుతున్నారు. ఎన్ని సంవత్సరాలైనా మీరు చంద్రబాబుకు కాపు కాయండి మాకేం అభ్యంతరం లేదు. ఎన్నికల్లో ఓడినా .. గెలిచినా జగన్ సింగిల్‌గానే వస్తారు. పదవుల కోసం ఎవరి వద్దా దేహీ అని మేం అడుక్కోం. పవన్ మాట్లాడితే బంధు ప్రీతి లేదు.. అవినీతి సహించను అంటారు. మీ అన్నగారికి ఎమ్మెల్సీ ఎందుకు?. కులతత్వానికి వ్యతిరేకమంటారు. జనసేనలో రెండు మంత్రి పదవులు ఓసీలకే ఎలా ఇచ్చారు?. బీసీలు, ఎస్సీలు మీ పార్టీకి అవసరం లేదా?. పవన్ కళ్యాణ్ సోదరుడే ఎమ్మెల్సీ అవ్వాలా?. క్యాబినెట్‌లో పవన్ కళ్యాణ్ సోదరుడికి మంత్రి ఇస్తామని చంద్రబాబు రాసిచ్చాడు.

## "ఇది కేవలం ఒక చిన్న కమ్యూనికేషన్ గ్యాప్ మాత్రమే. కిమ్స్ సంస్థ ఎలాంటి బిడ్ వేయలేదు"

గందరగోళానికి ప్రభుత్వం తెరదించింది. ఆదోని కాలేజీకి కిమ్స్ ఆసుపత్రి బిడ్ వేసిందని తొలుత ప్రకటించిన ప్రభుత్వం, ఆ తర్వాత కిమ్స్ యాజమాన్యం దానిని ఖండించడంతో ఇరకాటంలో పడింది. ఈ వివాదంపై తాజాగా మంత్రి సత్యకుమార్ స్పష్టతనిచ్చారు. కిమ్స్ ఆసుపత్రిలో పనిచేస్తున్న డాక్టర్ ప్రేమ్ చంద్ షా తన వ్యక్తిగత హోదాలో టెండర్ దాఖలు చేశారని, అయితే ఆయన కిమ్స్‌లో పనిచేస్తుండటంతో సంస్థే బిడ్ వేసిందని పొరపాటు పడ్డామని మంత్రి వివరించారు. "ఇది కేవలం ఒక చిన్న కమ్యూనికేషన్ గ్యాప్ మాత్రమే. కిమ్స్ సంస్థ ఎలాంటి బిడ్ వేయలేదు" అని ఆయన స్పష్టం చేశారు. అంతకుముందు, ప్రభుత్వం నాలుగు మెడికల్ కాలేజీలకు టెండర్లు పిలవగా, ఒక్క ఆదోని కాలేజీకి మాత్రమే కిమ్స్ నుంచి బిడ్ వచ్చిందని ప్రచారం జరిగింది. అయితే, ఈ వార్తలను కిమ్స్ యాజమాన్యం తీవ్రంగా ఖండించింది. తాము టెండర్లలో పాల్గొనలేదని, వస్తున్న వార్తలన్నీ అవాస్తవమని తేల్చిచెప్పింది. కిమ్స్ ప్రకటనతో ఈ వ్యవహారం చర్చనీయాంశంగా మారింది. ప్రభుత్వం పిలిచిన టెండర్లలో మార్కాపురం, మదనపల్లె, పులివెందుల మెడికల్ కాలేజీలకు ఒక్క బిడ్ కూడా దాఖలు కాలేదు. ఇప్పుడు ఆదోనికి వచ్చింది కూడా సంస్థాగత బిడ్ కాదని తేలింది. పీపీపీ విధానం లో మెడికల్ కాలేజీల ను నిర్మించాలని ప్రభుత్వం ప్రకటించిన విషయం తెలిసిందే. అంతేకాదు ఈ మేరకు టెండర్లు సైతం నిర్వహించింది. అయితే ఒక్క ఆదోని మెడికల్ కాలేజీ కి మాత్రమే టెండర్లు వచ్చాయని, అదీ కూడా కిమ్స్ ఆస్పత్రి అని తెలిపారు. అయితే ఈ వ్యవహారంలో కిమ్స్ యాజమాన్యం బిగ్ ట్విస్ట్ ఇచ్చింది. తాము టెండర్లలో పాల్గొనలేదని స్పష్టం చేసింది. టెండర్లు వేయాలనే ఆలోచనే చేయలేదని తెలిపింది. ఆదోని మెడికల్ కాలేజీ నిర్మాణానికి బిడ్ దాఖలు చేసినట్లు వస్తున్న వార్తలు అవాస్తమని తేల్చి చెప్పింది. అదంతా ప్రచారమేనని కిమ్స్ యాజమాన్యం కొట్టిపారేసింది. దీంతో ప్రభుత్వానికి బిగ్ షాక్ తగిలినట్లైంది. దేశం స్వయం సమృద్ధి సాధించి, ఎగుమతులను కూడా మొదలుపెట్టిందని ఆయన చెప్పారు. గ్వాలియర్‌లో జరిగిన అభ్యుదయ మధ్యప్రదేశ్ గ్రోత్ సమిట్‌లో హోం మంత్రి మాట్లాడారు. కేవలం ఏడాది కాలంలోనే 4.57 లక్షల ఎంఎస్ఎంఈ(సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమ)ల రిజిస్ట్రేషన్లను సాధించినందుకు రాష్ట్రంలోని బీజేపీ ప్రభుత్వంపై ప్రశంసలు కురిపించారు. భౌగోళికంగా ఎంతో కీలకమైన, సారవంతమైన భూములున్న మధ్యప్రదేశ్‌లో చిన్న మొత్తంలో పెట్టుబడులు పెట్టిన వారు సైతం కోట్లాది రూపాయలు సంపాదించగలరన్నారు. ఇండోర్‌లో మల్టీ మోడల్ లాజిస్టిక్ పార్కును ఏర్పాటు చేసి, దేశవ్యాప్తంగా ఉన్న కంపెనీలు అక్కడ వేర్‌హౌస్‌లు, హబ్‌లు ఏర్పాటు చేసుకునేలా ఆహ్వానిస్తామని చెప్పారు. అటల్ బిహారీ వాజ్‌పేయి శత జయంతి సందర్భంగా ఏర్పాటైన ఈ కార్యక్రమంలో మంత్రి అమిత్ షా రూ.2 లక్షల కోట్ల విలువైన పారిశ్రామిక ప్రాజెక్టులకు శంకుస్థాపన చేశారు. అటల్ జీ గొప్ప వక్త, సున్నిత భావాలున్న కవి, ప్రజాసంక్షేమానికే జీవితం అంకితం చేసిన నేత, రాజకీయాల్లో అజాతశత్రువు'అంటూ కొనియాడారు. సీఎం మోహన్ యాదవ్, కేంద్ర మంత్రి జ్యోతిరాదిత్య సింధియా, స్పీకర్ నరేంద్ర సింగ్ తోమర్ కార్యక్రమంలో పాల్గొన్నారు. మనకు వచ్చే ఎన్నో వ్యాధులకు రసాయన ఎరువులే మూల కారణమని హోంమంత్రి అమిత్ షా చెప్పారు. అందుకే ప్రకృతి వ్యవసాయమే మేలన్నారు. ఈ పద్ధతిలో సాగు చేసిన రైతులకు ఆదాయం కనీసం ఒకటిన్నర రెట్లు అధిక ఆదాయం వస్తుందని, నీరు ఆదా అవడంతోపాటు పరిశుద్ధమైన ఉత్పత్తులతో ప్రజారోగ్యానికి దోహదపడుతుందన్నారు. ఒకే ఒక్క దేశ వాళీ ఆవు మూత్రం, పేడను వినియోగించుకుంటూ 21 ఎకరాల్లో వ్యవసాయ చేయవచ్చన్నారు. రేవాలో జరిగిన రైతుల సదస్సులో మంత్రి ప్రసంగించారు. ప్రపంచవ్యాప్తంగా ప్రకృతి వ్యవసాయానికి ఉన్న అపారమైన మార్కెట్‌ను దృష్టిలో ఉంచుకుని దేశంలోని రైతుల వ్యవసాయ ఉత్పత్తులు ప్రపంచ స్థాయికి మరింత మెరుగ్గా చేరుకునేలా ప్రభుత్వం ఒక సమగ్ర వ్యవస్థను అభివృద్ధి చేస్తోందని షా చెప్పారు. రానున్న రోజుల్లో దేశవ్యాప్తంగా 400కు పైగా ప్రయోగశాలలను ఏర్పాటు చేస్తామని, ఇవి రైతులకు అవసరమైన భూసార, విత్తన పరీక్షలను చేస్తాయన్నారు.

## ఆ ఇద్దరు మంత్రులూ జైలుకెళ్లడం ఖాయం.. కేసీఆర్‌పై సింపతీ కోసమే రేవంత్ కుట్ర

ఆధారాలతో సహా దొరికిపోయిన ఆ ఇద్దరు మంత్రులు ఎప్పటికైనా జైలుకు వెళ్లడం ఖాయమని జోస్యం చెప్పారు. రాష్ట్రంలో జరుగుతున్న అవినీతిని కేంద్రం ఎప్పటికప్పుడు గమనిస్తోందని హెచ్చరించారు. తెలంగాణకు పట్టిన శని కేసీఆర్ కుటుంబమే: తెలంగాణ రాష్ట్రానికి పట్టిన అసలైన శని కేసీఆర్ కుటుంబమేనని, అందుకే ప్రజలు వారిని అధికారం నుంచి దించి ఫామ్‌హౌస్‌కే పరిమితం చేశారని బండి సంజయ్ తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. గత పదేళ్ల పాలనలో రాష్ట్రాన్ని అప్పుల పాలు చేశారని, ఇప్పుడు నీటి వాటాల విషయంలో మొసలి కన్నీరు కారుస్తున్నారని ఎద్దేవా చేశారు. వాస్తవానికి కృష్ణా జలాల విషయంలోనూ, ఇతర ప్రాజెక్టుల నీటి వాటాల విషయంలోనూ తప్పు చేసింది కేసీఆరేనని ఆయన మండిపడ్డారు. రాష్ట్ర ప్రయోజనాలను తాకట్టు పెట్టి కేసీఆర్ కుటుంబం లబ్ధి పొందిందని ఆరోపించారు. రేవంత్ భాష వెనుక పెద్ద కుట్ర: ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వ్యవహరిస్తున్న తీరు, ఆయన వాడుతున్న భాష ఏమాత్రం సరికాదని బండి సంజయ్ హితవు పలికారు. ఒక ముఖ్యమంత్రి హోదాలో ఉండి మాట్లాడాల్సిన పద్ధతి ఇది కాదని, కేసీఆర్‌ను బూతులు తిట్టడం వెనుక ఒక రాజకీయ కుట్ర దాగి ఉందని ఆయన అనుమానం వ్యక్తం చేశారు. రేవంత్ రెడ్డి ఉద్దేశపూర్వకంగానే కేసీఆర్‌ను తిడుతున్నారని, తద్వారా ప్రజల్లో కేసీఆర్ పట్ల సానుభూతి (సింపతీ) పెంచే ప్రయత్నం చేస్తున్నారని విశ్లేషించారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు లోపల ఒక్కటేనని, పైకి మాత్రం నాటకాలు ఆడుతున్నాయని ధ్వజమెత్తారురాజకీయాల్లో పెరిగిన వేడి: బండి సంజయ్ చేసిన తాజా వ్యాఖ్యలతో రాష్ట్ర రాజకీయాలు ఒక్కసారిగా వేడెక్కాయి. అటు మాజీ సీఎం కేసీఆర్‌ను, ఇటు ప్రస్తుత సీఎం రేవంత్ రెడ్డిని టార్గెట్ చేస్తూ బీజేపీ తన రాజకీయ దాడిని ఉధృతం చేసింది. ముఖ్యంగా "ఇద్దరు మంత్రులు జైలుకు వెళ్తారు" అని బండి సంజయ్ చేసిన వ్యాఖ్యలు అధికార పార్టీ వర్గాల్లో కలకలం రేపుతున్నాయి. కేంద్ర సంస్థల నిఘా ఉందన్న సంకేతాలు ఇవ్వడం ద్వారా, రాబోయే రోజుల్లో రాష్ట్రంలో కీలక పరిణామాలు చోటుచేసుకోబోతున్నాయన్న చర్చ రాజకీయ వర్గాల్లో మొదలైంది. కృష్ణా నదీ జలాల అంశంపై మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ చేస్తున్న వ్యాఖ్యలను కేంద్రమంత్రి, బీజేపీ నేత బండి సంజయ్ తీవ్రంగా ఖండించారు. కాళేశ్వరం ప్రాజెక్టు స్కాం నుంచి ప్రజల దృష్టి మళ్లించేందుకే కేసీఆర్ ఇప్పుడు కృష్ణా జలాల విషయాన్ని తెరపైకి తీసుకొస్తున్నారని ఆయన ఆరోపించారు. ఈ అంశంపై మాట్లాడే నైతిక హక్కు కేసీఆర్‌కు లేదని స్పష్టంగా చెప్పారు. కృష్ణా జలాల పంపకాల్లో తెలంగాణకు జరిగిన నష్టానికి పూర్తిగా కేసీఆర్‌నే బాధ్యుడని వ్యాఖ్యానించారు. కృష్ణా నదీ జలాల పంపకాల్లో తెలంగాణకు రావాల్సిన వాటాను కేసీఆర్ తాకట్టు పెట్టారని బండి సంజయ్ ఆరోపించారు. "కృష్ణా జలాల్లో తెలంగాణకు కేవలం 299 టీఎంసీలకే ఒప్పందం చేసుకున్నారు. 575 టీఎంసీల కోసం పోరాడాల్సిన సందర్భంలో కేసీఆర్ మౌనంగా ఉన్నారు. ముడుపుల కోసమే తెలంగాణ ప్రయోజనాలను తాకట్టు పెట్టారు" అని విమర్శించారు. ఈ విషయాలను ఆధారాలతో సహా బయట పెట్టింది తానేనని చెప్పారు. ఏపీ మాజీ సీఎం జగన్‌తో ఏం ఒప్పందం జరిగిందో ప్రజలకు కేసీఆర్ చెప్పాలని డిమాండ్ చేశారు. అప్పట్లో బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడిగా ఉన్న సమయంలో తానే అపెక్స్ కౌన్సిల్ సమావేశం జరిపించానని బండి సంజయ్ గుర్తు చేశారు. కృష్ణా జలాల అంశంలో కేసీఆర్ పాత్ర పూర్తిగా ద్రోహపూరితమని అన్నారు.

అఖండ భూమి
ఆదివారం 28-12-2025

# శరవేగంగా అమృత్ పనులు....



**ఆలేరు డిసెంబర్ 27. (అఖండభూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు ప్రజల దాహార్తిని తీర్చేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఉమ్మడిగా చేపట్టిన అమృత్ 2,0 పనులు అతివేగంగా సాగుతున్నాయి. పెరుగుతున్న ప్రజల అవసరాల దృశ్య ఆలేరు పట్టణ కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల వద్ద 1000 క్యూసెక్కుల, పాత మున్సిపల్ కార్యాలయం వద్ద 700 క్యూసెక్కుల సామర్థ్యంతో రెండు భారీ నీటి ట్యాంకులను నిర్మిస్తున్నారు. వీటితోపాటు ఇతర పనులను ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బీర్ల ఐలయ్య పర్యవేక్షణలో సాగుతున్నాయి.....

# చైనా మంజాతో యువకుడి గొంతుకు గాయం



**కీసర డిసెంబర్ 27. (అఖండభూమి న్యూస్):** మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కీసరలో గాలిపటం మాంజాతో ఓ ద్విచక్ర వాహనదారుడు తీవ్రంగా గాయపడ్డాడు. ద్విచక్ర వాహనంపై వెళ్తున్న వ్యక్తి మెడకు మాంజా చుట్టుకుంది. దీంతో మెడకు తీవ్ర గాయం (కట్) అయింది. స్థానికులు బాధితులని హాస్పిటల్కు తరలించారు. వైద్యులు బాధితుడి గొంతుకు 19 కుట్లు వేశారు. సంక్రాంతి నేపథ్యంలో దొంగ చాటుగా నిషేధిత మాంజా విక్రయాలు జరుగుతున్నాయి. మళ్లీ ఇలాంటి సంఘటనలు జరగకముందే దుకాణా దారులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటే, ఎవరికి ఎలాంటి ఇబ్బందులు రావని ప్రజలు కోరుకుంటున్నారు. ప్రతి వ్యక్తి బాధ్యతగా భావించి, వాటిని విక్రయించే వారి సమాచారాన్ని పోలీస్ స్టేషన్లకు తెలియజేయాలి. నిషేధిత మాంజాను వినియోగించకుండా చైతన్యవంతం కావాలి....

# ఘనంగా 34 వ మహా పడిపూజ కార్యక్రమం...!

శ్రీ హరి హర పుత్ర అయ్యప్ప స్వామి మండల మహా పడిపూజ

అయ్యప్ప భక్తులతో సందడిగా మారిన దేవాలయం



**నల్గొండ జిల్లా ప్రతినిధి కురుపాటి గణేష్ చండూరు మండలం డిసెంబర్ 27 (అఖండ భూమి న్యూస్):** నల్గొండ జిల్లా చండూరు మున్సిపాలిటీలో శ్రీ హరిహర పుత్ర అయ్యప్ప స్వామి దేవాలయంలో 34వ మహా పడిపూజ కార్యక్రమం శుక్రవారం గురు స్వాముల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. పెద్ద సంఖ్యలో అయ్యప్ప స్వాములు పాల్గొని "స్వామియే శరణం అయ్యప్ప" అంటూ నామస్మరణతో పరిసరాలను ఆధ్యాత్మిక వాతావరణంతో నింపారు. చిన్నారులు, పెద్దలు పడిపూజ కార్యక్రమం కనులారా వీక్షించారు. పడిపూజ అనంతరం దేవాలయ ప్రాంగణంలో అన్న ప్రసాద వితరణ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ సభ్యులు, అయ్యప్ప స్వాములు, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు..

# హెచ్ఐవి బాధితుల పట్ల వివక్ష చూపరాదు,వివక్ష చిన్న చూపు చట్ట రీత్యా నేరం

– తెలియచేసిన డిఆర్పి శివ



**భద్రాచలం, డిసెంబర్ 27 (అఖండ భూమి న్యూస్):** వై.ఆర్.జి కేర్ సంస్థ,లింక్ వర్కర్స్ స్కీం మరియు తెలంగాణ స్టేట్ ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ వారి ఆధ్వర్యంలో భద్రాచలంలో హెచ్ ఐ వి బాధితులతో అప్ప ప్లస్ వారి సహకారంతో పి ఎల్ హెచ్ ఐ వి కోఆర్డినేషన్ మీటింగ్ నిర్వహించడం జరిగింది.డిఆర్పి శివ మాట్లాడుతూ సమాజంలో పి.ఎల్ హెచ్.ఐ.వి వారి యొక్క హక్కులు,బాధ్యతలు,ఆరోగ్య విషయాలు మరియు సంక్షేమ పథకాల గురించి తెలియజేశారు.అప్పా నెట్ వర్క్ ప్రెసిడెంట్ శంకర్ మాట్లాడుతూ...హెచ్.ఐ.వి సోకినవారు క్రమం తప్పకుండా ఏ ఆర్ టీ మందులు వాడాలని డ్యూ తేదీ ప్రకారం వైరస్ లోడ్ సీడీ ఫోర్ టెస్ట్ చేయించుకోవాలని ప్రతి నెల ప్రభుత్వం పెన్షన్ ఇస్తుందని తెలిపారు.హెచ్.ఐ.వి వారికి న్యూట్రిషన్ ఫుడ్ ఇవ్వడం జరిగింది.హెచ్ఐవి చట్టం 2017 ప్రకారం బాధితుల పట్ల చిన్న చూపు,వివక్షత చూపితే నేరం అని తెలియచేశారు.ఈ కార్యక్రమంలో వై ఆర్ జి కేర్ లింక్ వర్కర్స్ కుమారి,రాణి,రోజా,అప్పా నెట్వర్క్ నవీన్,రాజ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# పలు కార్యక్రమాలలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే గొంగిడి





**యాదగిరిగుట్ట డిసెంబర్ 27. (అఖండభూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా తుర్కపల్లి మండలంలోని మాదాపూర్ గ్రామ మాజీ సర్పంచ్, సీనియర్ నాయకులు సుంకరి శెట్టయ్య శుక్రవారం నాడు మరణించిన విషయం తెలుసుకున్న ఆలేరు మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్రెడ్డి శనివారం ఉదయం శెట్టయ్య నివాసానికి వెళ్లి ఆయన పార్థివదేహాన్ని సందర్శించి, పూలమాలలు వేసి నివాళులు అర్పించిన ఆమె అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి, మనోధైర్యం కల్పించారు. అనంతరం యాదగిరిగుట్ట మండలంలోని మహబూబ్ పేట గ్రామానికి చెందిన బీఆర్ఎస్ మాజీ సర్పంచ్ ఆరే స్వరూప మల్లేష్ గౌడ్ సోదరుడు ఆరే ఎల్లయ్య గౌడ్, అకాల మరణం పొందిన విషయం తెలుసుకున్న ఆమె, మాజీ డిసిసిబి చైర్మన్ గొంగిడి మహేందర్రెడ్డి తో కలిసి ఎల్లయ్య నివాసానికి వెళ్లి, ఆయన భౌతిక దీపంపై పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను ఓదార్చి, మనోధైర్యం కల్పించారు. తదనంతరం యాదగిరిగుట్ట కేంద్రానికి చెందిన ప్రముఖ రచయిత, గ్రామీణ అనుభవ వైద్యులు, విశ్వహిందూ పరిషత్ రాష్ట్ర నాయకులు డాక్టర్ రచ్చ యాదగిరి ఇటీవల మరణించిన విషయం తెలుసుకున్న వారు యాదగిరి నివాసానికి వెళ్లి, కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షులు కర్రె వెంకటయ్య, మాజీ సర్పంచ్, బిఆర్ఎస్ నాయకులు తోటకూరి బీరయ్య, మిట్ట వెంకటయ్య, కందాల రంగారెడ్డి, సోకం మల్లేష్, బిఆర్ఎస్ యాదగిరిగుట్ట పట్టణ ప్రధాన కార్యదర్శి పాపట్ల నరహరి, అంకం నరసింహ, బబ్బూరి వెంకటేష్, బుడిగె సత్తయ్య, కంసాని స్వామి, స్వామి, మృతుల కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, తదితరులు పాల్గొన్నారు...

# సబ్ కలెక్టర్ ను మర్యాద పూర్వకంగా కలిసిన ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ కమిటీ మెంబర్ చిలుక రాజానర్సు



**బెల్లంపల్లి డిసెంబర్ 27(అఖండ భూమి న్యూస్):** మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణానికి చెందిన చిలుక రాజానర్సు ఇటీవల ఎస్సి ఎస్టీ అట్రాసిటీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యునిగా నియామకం అయిన సందర్భంగా శనివారం బెల్లంపల్లి సబ్ కలెక్టర్ ఐఈ ఎస్ ఎస్ డీ మనోజ్ ఐపీస్ ని పూర్వకంగా కలవడం జరిగింది.ఎస్సి ఎస్టీ అట్రాసిటీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు చిలుక రాజనర్సు,ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ... జిల్లాలోని అన్ని మండల కేంద్రాల్లో ఎస్సి ఎస్టీ ల పైన జరుగుతున్న దాడులను కానీ అత్యాచారాల,భూ సమస్యల లాంటి అనేక విషయాల పైన త్వరలోనే అవగాహన సదస్సులు పెట్టీ ప్రతి ఎస్సి ఎస్టీ బిడ్డలకు అవగాహన కల్పిస్తామని ఆయన తెలియజేశారు...

# ఎదురుకాల్పుల్లో మావోయిస్టు అగ్రనేత (గణేష్) మృతి...!

నల్లగొండ జిల్లా చండూరు మండలం పుల్లెంల గ్రామ వాసి

ఐదుగురు మావోయిస్టులు మృతి, మృతుల్లో ఇద్దరు మహిళా మావోయిస్టులు



**నల్గొండ జిల్లా ప్రతినిధి కురుపాటి గణేష్ చండూరు మండలం.../నల్గొండ డిసెంబర్ 27 (అఖండ భూమి న్యూస్):** ఒడిశా రాష్ట్రం కంధమల్ జిల్లాలో గుమ్మ అటవీ ప్రాంతంలో జరిగిన ఎదురు కాల్పుల్లో మరణించిన ఐదుగురు మావోయిస్టుల్లో నల్గొండ జిల్లా చండూరు మండలం పుల్లెంల గ్రామానికి చెందిన మావోయిస్టు అగ్రనేత పాక హనుమంతు అలియాస్ గణేశ్ కూడా ఉన్నారు. ఈ ఎదురుకాల్పుల్లో మావోయిస్టుల పార్టీ కేంద్ర కమిటీ సభ్యుడు, ఇడిశా రాష్ట్ర కమిటీ కార్యదర్శి పాక హన్మంతు అలియాస్ గణేశ్ ఉయికే (69) ఉన్నట్లు పోలీస్ అధికారులు తెలిపారు. ఆయనపై రూ.1.10 కోట్ల రివార్డు కూడా ఉందన్నారు.

**గణేశ్ స్వస్థలం పుల్లెంల గ్రామం...!**

తెలంగాణలోని నల్లగొండ జిల్లా చండూరు మండలం పుల్లెంల గ్రామానికి చెందిన పాక హన్మంతు 1982లో నల్లగొండ లో డిగ్రీ చదువుతున్న సమయంలో ఏబీవీపీ నాయకుడు హత్యకు గురయ్యాడు. ఈ కేసు నిందితుల్లో హన్మంతు పేరును పోలీసులు చేర్చారు. దీంతో ఆయన అజ్ఞాతంలోకి వెళ్లి అప్పటి పీపుల్స్ వార్లో చేరారు. దశాబ్దాలు గా మావోయిస్టు ఉద్యమంలో కీలక పాత్ర పోషిస్తున్నారు. ఛత్తీస్గఢ్, ఒడిశా సరిహద్దుల్లో కార్యకలాపాలను పర్యవేక్షిస్తున్న ఆయన ఎదురుకాల్పుల్లో మృతి చెందారు. ఈ ఎన్ కౌంటర్ జరిగిన ప్రాంతం నుంచి భద్రతా బలగాలు రెండు ఇన్సాస్, ఒక 303 రైఫిళ్లను స్వాధీనం చేసుకున్నాయి. ఈ ఆపరేషన్ ఒడిశా పోలీస్ డీఐజీ (ఆపరేషన్స్) అఖిలేశ్వర్ సింగ్, కంధమాల్ ఎస్పీ ప్రత్యక్షంగా పర్యవేక్షిస్తున్నారు. సుమారు 23 బృందాలు ప్రస్తుతం కంధమాల్, గంజం సరిహద్దు అడవులను జల్లెడ పడుతున్నాయి. కేవలం రెండు రోజుల క్రితమే 22 మంది మావోయిస్టులు డీజీపీ ముందు లొంగిపోయిన నేపథ్యంలో ఈ వరుస ఎన్ కౌంటర్లు మావోయిస్టు పార్టీ మరింత బలహీనపరుస్తునాయి. 2026 మార్చి నాటికి దేశాన్ని నక్సల్స్ రహితంగా మార్చాలనే కేంద్ర ప్రభుత్వ లక్ష్యంలో భాగంగా ఈ దాడులు కొనసాగుతున్నాయని అధికారులు స్పష్టం చేశారు.

# జర్నలిస్టులందరికీ ఒకే అక్రిడిటేషన్ కార్డు ఇవ్వాలి



ప్రభుత్వం తీసుకొచ్చిన అసంబద్ధమైన జీవో

252 ని సవరించాలి.

**సూర్యాపేట, డిసెంబర్ 27,(అఖండ భూమి న్యూస్):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం జర్నలిస్టుల అక్రిడిటేషన్ల గడువు ముగిసిన 2 సంవత్సరాల తరవాత నూతన నిబంధనల పేరిట తీసుకొచ్చిన జీవో 252 జర్నలిస్టుల హక్కులను కాలరాసే విధంగా రూపకల్పన చేశారని టియుడబ్ల్యుజె(హెచ్- 143)జిల్లా సూర్యాపేట జిల్లా అధ్యక్షులు వజ్జె వీరయ్య యాదవ్ విమర్శించారు. జర్నలిస్టుల అక్రిడేషన్ కోసం తీసుకొచ్చిన నూతన జీవో 252 ని వ్యతిరేకిస్తూ శనివారం జిల్లా కలెక్టరేట్ కార్యాలయం ముందు నిరసన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జర్నలిస్టులకు అన్యాయం చేసే విధంగా ఈ జీవోని తీసుకురావడాన్ని టియుడబ్ల్యుజె(హెచ్- 143) తీవ్రంగా వ్యతిరేకిస్తోందన్నారు.గతంలో డెస్క్ జర్నలిస్టులు,సాధారణ జర్నలిస్టులకు అందరికి ఒకే విధంగా ఉన్న అక్రిడిటేషన్ కార్డుల స్థానంలో తాజాగా డెస్క్ జర్నలిస్టులకు మీడియా కార్డు, సాధారణ జర్నలిస్టులకు అక్రిడిటేషన్ కార్డు పేరిట జర్నలిస్టుల హక్కులను కాలరాసే విధంగా నూతన జీవో ఉందన్నారు.ఏ కార్డుతో ఏ ప్రయోజనం ఉంటుందో స్పష్టత ఇవ్వక పోవడం,గతంలో ఉన్న సంఖ్య కంటే తక్కువగా తాజా జీవో ద్వారా అక్రిడిటేషన్ కార్డులను కుదించే ప్రయత్నం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.జర్నలిస్టులకు అయోమయంగా ఉన్న జీవోని 252 ని జర్నలిస్టులకు ప్రయోజనకరంగా ఉండేలా తక్షణమే సవరించాలని డిమాండ్ చేశారు.అనంతరం కార్యాలయ ఏవోకి వినతి పత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో జర్నలిస్టు నాయకులు గుండా శ్రీనివాస్ గుప్తా, హరి కిషన్,బొజ్జ ఎడ్వర్డ్,చల్లా చంద్ర శేఖర్, ఊటుకూరి రవీందర్,రాపర్తి మహేష్,పెద్దింటి శ్యాంసుందర్ రెడ్డి,గుణగంటి సురేష్, అమరగాని నాగేందర్,వల్దాస్ ప్రవీణ్,ఫణీంద్ర,సైదిరెడ్డి, చారి,యాకయ్య,పురుషోత్తం,అయినాల శ్రీనివాస్,వీరన్న నాయక్,సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# అసైన్డ్ భూమిని రీ సర్వే చేసిన ప్రభుత్వ అధికారులు

-తమభూమి తమకు ఇప్పించాలని బాధితుల విజ్ఞప్తి..

-తీగేల నరసారెడ్డి, కొలిప్యాక పద్మ కబ్జా చేశారని బాధితుల ఆరోపణ..

-అసైన్డ్ భూమి – పట్టా భూమిగా ఎలా మారిందని బాధితుల ప్రశ్న..



**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి మనోహర్ డిసెంబర్ 27 (అఖండ భూమి న్యూస్):** ఆర్మూర్, మున్సిపల్ పరిధిలోని పెర్కిట్ కోటార్మూర్ లోని సర్వేనెంబర్ 202/3 ప్రభుత్వ భూమిని రెవెన్యూ , మున్సిపల్ శాఖ అధికారులు శనివారం సంయుక్తంగా రి సర్వే చేశారు. ఈ సందర్భంగా బాధితులు నరుకుల వీరయ్య సర్వేనెంబర్ 202/1, 5 గుంటలు, రాములు 202/2, 5 గుంటలు, బొరిగే ల చాకలి లక్ష్మి 202/4, ఐదు గుంటలు, సర్వేనెంబర్ 202/3 బొరిగేల ప్రశాంత్ లు మాట్లాడుతూ 1964 నుండి వారసత్వంగా వస్తున్న అసైన్డ్ భూమి 2015 తర్వాత పట్టా భూమిగా ఎలా మారిందని వారు ప్రశ్నించారు. పేద దళితుల అసైన్డ్ భూమి రెడ్డిలకు ఎలా పట్టాగా ఎలా మారుతుందని ప్రశ్నించారు. రియల్ ఎస్టేట్ వ్యాపారి తీగేల నర్సారెడ్డి, కొలిప్యాక పద్మ ఇద్దరు కలిసి పేదలకు ఇచ్చిన అసైన్డ్ భూమిని కబ్జా చేశారని ఆరోపించారు. ప్రభుత్వ అధికారులకు మీరు చెప్పి వస్తే, నేను డబ్బులు ఇచ్చి వస్తున్నానని బహిరంగంగా చెప్పుకుంటున్నాడన్నారు. తీగేల నరసారెడ్డి అతని అనుచరులను పంపించి బెదిరింపులకు పాల్పడుతున్నాడని, కబ్జా విషయమై జిల్లా కలెక్టర్, ఆర్డిఓ, సబ్ కలెక్టర్, మున్సిపల్ అధికారులకు 8 నెలలుగా ఫిర్యాదు చేస్తున్న ఎవరు పట్టించుకోవడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి తమ భూమిని తమకు ఇప్పించాలని వారు అధికారులను విజ్ఞప్తి చేశారు. ఈ సర్వేలో సర్వేయర్ రత్నాకర్, టౌన్ ప్లానింగ్ అధికారులు గుల్షన్, వినోద్, సిబ్బంది రామ్ సింగ్, అన్వేష్ తదితరులు ఉన్నారు.

# అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పేరుతో తీసిన గుంతలను వెంటనే పూడ్చాలి

నెలలు గడుస్తున్న రోడ్ల నిర్మాణం ఎందుకు పూర్తి చేయడం లేదు.?

స్థానిక ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి మౌనం వీడాలి.

కొత్త రోడ్లు వేయాలి.

సిపిఎం వన్ టౌన్ కార్యదర్శి వల్లపు దాసు సాయికుమార్



**సూర్యాపేట, డిసెంబర్ 27,(అఖండ భూమి న్యూస్ ):** సూర్యాపేట మున్సిపాలిటీ లో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పేరుతో పట్టణంలో కొత్తగా వేసిన రోడ్లను సైతం పగలగొట్టారని, నెలలు గడుస్తున్న రోడ్ల నిర్మాణం ఎందుకు చేపట్టడం లేదని సిపిఎం వన్ టౌన్ కార్యదర్శి వల్లపు దాసు సాయికుమార్ ప్రశ్నించారు. శనివారం సిపిఎం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో 9వ వార్డులో రోడ్లను పరిశీలించారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సూర్యాపేట పట్టణంలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పేరుతో కొత్తగా వేసిన రోడ్లన్నీ సైతం వదలకుండా ఇస్తానుసారం రోడ్లను పగలగొట్టి పైపులు వేసిన గుప్తాదారులు దానిపై కొత్త రోడ్డు వేయకుండా వెళ్లిపోయారని ఈ విషయంపై స్థానిక ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డి మౌనం వీడాలని కోరారు. అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పేరుతో రోడ్లను ఇష్టానుసారంగా పగలగొట్టి ఎనిమిది నెలలు అవుతున్న ఈ విషయంపై స్పందించకపోవడం దురదృష్టకరమన్నారు. ఎమ్మెల్యేకు ప్రజల ఓట్లు తప్ప వారి సమస్యలు పట్టవా అని ప్రశ్నించారు. తక్షణమే అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పేరుతో పగలగొట్టిన రోడ్లను పునర్నిర్మాణం చేయాలన్నారు. రోడ్లను పగలగొట్టి గుంతలుగా మార్చడంతో నిత్యం అనేకమంది వృద్ధులు, పిల్లలు, వాహనదారులు గుంతలలో పడి కాళ్లు, చేతులు, తలకాయలు పగలగొట్టుకున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే కొత్త రోడ్లను నిర్మాణం చేపట్టి సూర్యాపేట పట్టణ ప్రజల ఇబ్బందులను పరిష్కరించాలని లేనియెడల సిపిఎం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పట్టణ కమిటీ సభ్యులు మామిడి పుల్లయ్య, కప్పల సత్యం, నాయకులు బుద్ధ సంతోష్, నల్ల మేకల రామ్ కుమార్, ఉపేందర్ పాల్గొన్నారు.

# క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న ప్రభుత్వ విప్ బీర్ల





**మూట కొండూరు డిసెంబర్ 27. (అఖండభూమి న్యూస్):** క్రిస్మస్ పర్వదినాన్ని పురస్కరించుకొని యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూర్ మండలంలోని సికిందర్ నగర్ గ్రామంలో ఏర్పాటు చేసిన క్రిస్మస్ వేడుకలలో ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బీర్ల అయిలయ్య పాల్గొన్నారు. సికిందర్ నగర్ లోని తిరుకుటుంబ మహోత్సవంలో పాల్గొని క్రిస్టియన్ సోదరీ సోదరులందరికీ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏసుక్రీస్తు చూపించిన మార్గంలో మనమందరం నడవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామ సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డు సభ్యులు, క్రిస్టియన్ సోదరీ, సోదరీమణులు, తదితరులు పాల్గొన్నారు....

# కలెక్టర్ ఇలా త్రిపాఠి ని కలిసిన : డిసిసి అధ్యక్షులు పున్న కైలాష్ నేత...!

నల్గొండ జిల్లా శరవేగంగా అమృత్ పనులు....



**ఆలేరు డిసెంబర్ 27. (అఖండభూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు ప్రజల దాహార్తిని తీర్చేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఉమ్మడిగా చేపట్టిన అమృత్ 2,0 పనులు అతివేగంగా సాగుతున్నాయి. పెరుగుతున్న ప్రజల అవసరాల దృశ్య ఆలేరు పట్టణ కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల వద్ద 1000 క్యూసెక్కుల, పాత మున్సిపల్ కార్యాలయం వద్ద 700 క్యూసెక్కుల సామర్థ్యంతో రెండు భారీ నీటి ట్యాంకులను నిర్మిస్తున్నారు. వీటితోపాటు ఇతర పనులను ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బీర్ల ఐలయ్య పర్యవేక్షణలో సాగుతున్నాయి.....

# రక్తదానంలో డాక్టర్ బాలు సేవలు అభినందనీయం

వాగ్దేవి డిగ్రీ మరియు పీజీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ శేషాచలం..



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి డిసెంబర్ 27 (అఖండ భూమి న్యూస్):** కామారెడ్డి జిల్లా కేంద్రానికి చెందిన ఐవీఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్,రెడ్ క్రాస్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలు ను హనుమకొండ లో నిర్వహించిన కార్యక్రమంలో వాగ్దేవి డిగ్రీ మరియు పీజీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ శేషాచలం, సమన్వయకర్త నారాయణ లు సన్మానించడం జరిగింది.వ్యక్తిగతంగా 78 సార్లు రక్తదానం చేయడమే కాకుండా, 18 సంవత్సరాల నుండి అత్యవసర పరిస్థితుల్లో ఉన్నవారికి రక్తాన్ని అందజేయడం,రక్తదాన శిబిరాల నిర్వహణ,యువతకు రక్తదానం పై అవగాహన సదస్సులు,తలసేమియా వ్యాధితో బాధపడుతున్న చిన్నారుల కోసం ఐదు వేల యూనిట్ల రక్తాన్ని సేకరించిన మొదటి వ్యక్తిగా ఇండియా బుక్ ఆఫ్ రికార్డ్స్,ఆసియా బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డులో చోటు దక్కించుకోవడం అభినందనీయమని అన్నారు. సేవలకు గుర్తింపును ఇచ్చినందుకు కళాశాల యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో శకావత్,అశోక్,సంతోష్ మరియు అధ్యాపకులు పాల్గొన్నారు.

# ముదిరాజులు రంగాలలో అభివృద్ధి చెందుతేనే దేశం ముందుకు వెళుతుంది....

తెలంగాణ ముదిరాజ్ మహాసభ రాష్ట్ర అధ్యక్షులు బండ....



ఆలేరు డిసెంబర్ 27.(అఖండభూమి న్యూస్): ముదిరాజ్ సామాజిక వర్గానికి చెందిన వారందరూ అన్ని రంగాలలో అభివృద్ధి చెందినప్పుడే రాష్ట్రం, దేశం అభివృద్ధి చెందుతుందని తెలంగాణ ముదిరాజ్ మహాసభ రాష్ట్ర అధ్యక్షులు, శాసనమండలి డిప్యూటీ చైర్మన్ బండ ప్రకాష్ అన్నారు. శనివారం నాడు యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణ కేంద్రంలోని వైయస్ఎన్ గార్డెన్లో నూతనంగా ఎన్నికైన ముదిరాజ్ సామాజిక వర్గ సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డు సభ్యులకు ఆత్మీయ సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన పంచాయతీ ఎన్నికలలో విజయం సాధించిన వారిని శాలువాలతో సన్మానించి, మెమెంటోలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముదిరాజ్ సామాజిక వర్గానికి చెందిన వారు ప్రధానంగా కుల వృత్తులపై ఆధారపడి తమ కుటుంబాలను పోషించుకుంటున్నారని చెప్పారు. తమ కుల వృత్తులలో నిమగ్నమైన వారు తమ పిల్లలకు ఉన్నత విద్యను అందించి ఉన్నత స్థానాలకు చేరుకునేలా ప్రోత్సహించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు కొలుపుల హరినాథ్ ముదిరాజ్, నాయకులు, భువనగిరి మాజీ మున్సిపల్ చైర్మన్, ప్రముఖ న్యాయవాది కొలుపుల కమలాకర్ ముదిరాజ్, రాజపేట మండల అధ్యక్షులు పులి చంద్రమౌళి ముదిరాజ్, వివిధ గ్రామాల సర్పంచులు, ఉప సర్పంచులు, వార్డు సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# అధైర్య పడవద్దు అందరికీ పదవులు వస్తాయి

అన్ని మండలాల నుంచి కాంగ్రెస్ జిల్లా కమిటీ కూర్పు

బిఆర్ఎస్ లో కమిటీలు లేకుండానే గులాంగిరి

ఆ ముగ్గురిని మించిన తిమింగలం సూర్యాపేటలో జగదీశ్ రెడ్డి

పిసిసి పరిశీలకులు బిజ్జి శత్రు రావు, మానాల మోహన్ రెడ్డి

వ్యవసాయ,రైతు సంక్షేమ కమిషన్ సభ్యులు చెవిటి వెంకన్న యాదవ్

డీసీసీ అధ్యక్షుడు గుడిపాటి నర్సయ్య





**సూర్యాపేట, డిసెంబర్ 27,(అఖండ భూమి న్యూస్):** కాంగ్రెస్ పార్టీ పటిష్టత కోసం పాటుపడ్డ ప్రతి కార్యకర్తకు పదవులు వస్తాయని అన్ని మండలాల నుంచి డిసిసి కార్యవర్గ ఎన్నిక కూర్పు చేస్తున్నామని పీసీసీ పరిశీలకులు బిజ్జి చత్రురావు,మానాల మోహన్ రెడ్డి లు అన్నారు. శనివారం స్థానిక జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయం(రెడ్ హౌస్) లో ఏర్పాటు చేసిన డిసిసి నూతన కార్యవర్గ సభ్యుల ఎన్నిక సమావేశంలో వారు పాల్గొని మాట్లాడారు. జనవరి ఒకటో తేదీ వరకు జిల్లా కమిటీ పూర్తి అవుతుందని పదవులు రానివారు సహకరించి కార్యవర్గానికి బాసటగా నిలవాలన్నారు. అందరి సహకారంతోనే సూర్యాపేట జిల్లాలో అత్యధిక గ్రామపంచాయతీ స్థానాలను గెలుపొందామని ఈ విజయంలో గెలుపొందిన వారి కంటే గెలుపుకు కృషిచేసిన వారికే ధన్యవాదాలు తెలుపుతామన్నారు. నియోజకవర్గంలో రెండు ఉపాధ్యక్షులు, నాలుగు జనరల్ సెక్రటరీలు, మండలానికో సెక్రెటరీ నియమించి డిసిసి కమిటీని పూర్తి చేస్తామన్నారు. గ్రామస్థాయిలో నేతలను బలోపేతం చేసే దిశగా అన్ని మండలాలకు అవకాశాలు కల్పిస్తున్నట్లు తెలిపారు. గత పది సంవత్సరాలుగా టిఆర్ఎస్ పార్టీ కమిటీలు వేయకుండా కార్యకర్తలతో గులాం గిరి చేయించుకుందన్నారు. మన పార్టీకి అన్ని రకాల కార్యవర్గాలు ఉన్నాయని ప్రజాస్వామ్యబద్ధంగా కాంగ్రెస్ ప్రజల్లోకి వెళుతుందన్నారు. నూతన కార్యవర్గం అందరిని కలుపుకొని పనిచేస్తూ రాబోయే జెడ్పిటిసి ఎంపిటిసి మున్సిపల్ ఎన్నికల్లో విజయకేతనం ఎగురవేయాలి అన్నారు. పదవులు రాలేదని బాధపడవద్దని కాంగ్రెస్ పార్టీలో ఎప్పుడు ఎలాంటి అవకాశాలు వస్తాయో ఎవరు చెప్పలేరని అన్నారు. అన్ని వర్గాలకు ప్రాధాన్యత కల్పిస్తూ ముఖ్యంగా మహిళలకు 20% పదవులు కేటాయించనున్నట్లు తెలిపారు. గత పది ఏళ్ల టిఆర్ఎస్ ప్రభుత్వంలో కేసీఆర్ కుటుంబ సభ్యులతో కుటుంబ పాలన కొనసాగించాడన్నారు. లక్షల కోట్ల అవినీతికి పాల్పడ్డారని సయానా ఆయన కుమార్తె చెప్పిందని తెలిపారు. కెసిఆర్, కేటీఆర్, హరీష్ రావులే కాకుండా వారి కుటుంబ సభ్యుడిగా ఉండే మరో తిమింగలం సూర్యాపేట శాసనసభ్యులు జగదీష్ రెడ్డి అన్నారు. పదేండ్లలో జరిగిన అవినీతిలో జగదీష్ రెడ్డికి కూడా భాగం ఉందని సామాన్య వ్యక్తిగా ఉన్న జగదీష్ రెడ్డికి వందల కోట్లు ఎలా వచ్చాయని ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావడం ప్రతి కార్యకర్త విజయమని పదవులు రాని వారు అధైర్య పడకుండా శక్తి వంచన లేకుండా పనిచేసే పార్టీ పటిష్టతను పెంపొందించాల్సిందిగా పిలుపునిచ్చారు.

# దేవాలయం అభివృద్ధికి తన వంతు సహకారం గా రెండు లక్షల వెయ్యి నూట పదహారు రూపాయలు ప్రకటించిన చండూర్ మాజీ ఎంపీపీ, మాజీ మున్సిపల్ చైర్పర్సన్ తోకల చంద్రకళ వెంకన్న...!



**చండూరు మండలం డిసెంబర్ 27 (అఖండ భూమి న్యూస్):** చండూర్ మున్సిపాలిటీలో గల అయ్యప్ప స్వామి దేవాలయంలో శుక్రవారం నిర్వహించిన పడిపూజా కార్యక్రమంలో పాల్గొని, దేవాలయం అభివృద్ధికి తనవంతు సహకారంగా 2,01,116 రూపాయలు ప్రకటించిన చండూర్ మున్సిపల్ మాజీ ఛైర్ పర్సన్, చండూర్ మాజీ ఎంపిపి తోకల చంద్రకళ వెంకన్న. ఈ కార్యక్రమంలో గురుస్వాములు కట్ట అంజయ్య, బొమ్మరబోయిన (డీలర్ ) వెంకటేశం, కోడి శ్రీనివాస్, రంగన్ బాయి వెంకన్న, కోడి గిరి బాబు, దోటి వెంకటేశం, ఐతరాజు మలేష్ స్వాములు, భక్తులు పాల్గొన్నారు..

# అసభ్య పదజాలంతో దూషించిన వ్యక్తిపై మహిళా ఫిర్యాదు

**రాజపేట డిసెంబర్ 27. అఖండభూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా రాజపేట మండల కేంద్రానికి చెందిన గౌటే ధనమ్మ ఫిషరీస్ ఇండస్ట్రియల్ కోఆపరేటివ్ అసోసియేషన్ సభ్యురాలుగా పనిచేస్తూ, రాజపేట గ్రామంలో డిసెంబర్ 25న సాయంత్రం చేపలు విక్రయిస్తున్న సమయంలో మండలంలోని పుట్టగూడెం గ్రామానికి చెందిన మూడవ మంచా టాటా ఏస్ వాహనంలో చేపలు విక్రయించే స్థలానికి వచ్చి, చేపల ధరను అడిగిన అతను మద్యం మత్తులో అకారణంగా గొడవకు దిగడంతో పాటు అసభ్య పదజాలంతో దూషించి, తనపై దాడి చేసి కొడుతుండగా తన కుమారుడు భరత్ కుమార్ వచ్చి ఆపినట్లు తెలిపారు. ఈ సందర్భంగా మద్యం మొత్తంలో ఉన్న మాంచా తన కుమారుడు భరత్ ను కత్తితో బెదిరిస్తూ, చంపుతానని హెచ్చరించినట్లు ఆమె పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేపడుతున్నట్లు పోలీసులు తెలిపారు....

# అంబారీపేటలో నూతన పాలకవర్గాన్ని సన్మానించిన మండల కాంగ్రెస్ కమిటీ...



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి డిసెంబర్ 27 (అఖండ భూమి న్యూస్):** కామారెడ్డి జిల్లా దోమకొండ మండలం అంబర్ పేట్ గ్రామపంచాయతీ నూతన సర్పంచ్ అరుట్ల.కవిత అనిల్ , ఉపసర్పంచ్ రంగోల్. సత్య గౌడ్ , వార్డ్ మెంబర్లు నిమ్మ .లావణ్య, రంగోల్ .ఈశ్వర్ గౌడ్, నీల. దేవేందర్, బిళ్ళకుర్తి. నికిత, ఫిరంగి.అశోక్, బి. చంద్రారెడ్డి, నిమ్మ. అమర్ , బి. కవిత , డి .పూజిత , నిమ్మ. దేవవ్వ. గ్రామ పాలకవర్గాన్ని మండల కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో శాలువతో సన్మానించారు. గ్రామ అభివృద్ధికి జిపి పంచాయతీ పాలకవర్గం పనిచేయాలని ఆయన గ్రామస్తుల తరపున విన్నపించారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు అనంతరెడ్డి, మాజీ జెడ్పిటిసి తిరుమలగౌడ్ ,జిల్లా యువజన విభాగం జనరల్ సెక్రెటరీ శ్రీకాంత్ ,బిక్నూరు మార్కెట్ కమిటీ ఏ ఎం సి డైరెక్టర్ గోపాల్ రెడ్డి ,మాజీ కో ఆప్షన్ మెంబెర్ షమ్మీ , కాంగ్రెస్ సీనియర్ నాయకులు శంకర్ రెడ్డి గారు, అబ్రబోయిన రాజు , గ్రామపంచాయతీ నూతన పలకవర్గానికి శాలువతో ఘనంగా సన్మానించారు.

# క్రిస్మస్ పండుగ రోజే భారత రాజ్యాంగ ప్రాథమిక హక్కులను కాల రాస్తున్న మతోన్మాదులు



నార్త్ ఇండియాలో మహిళలపై, చర్చ్ లపై,పలు చోట్ల భయకర దాడులు పట్టించుకోని ప్రభుత్వలు

బిషప్ దుర్గం ప్రభాకర్

తెలంగాణ క్రిస్టియన్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి రెవ. జలగం జేమ్స్

సూర్యాపేట నియోజకవర్గ పాస్టర్స్ పెలోషిఫ్ అధ్యక్షులు

**సూర్యాపేట, డిసెంబర్ 27 (అఖండ భూమి న్యూస్):** సూర్యాపేట పట్టణ కేంద్రం నందు నల్లాల బావి సెంటర్ ఏపూర్ బస్టాండ్ వద్ద సూర్యాపేట నియోజకవర్గ పాస్టర్స్ పెలోషిప్ అధ్యక్షులు రెవ. జలగం జేమ్స్ ఆధ్వర్యంలో తెలంగాణ క్రిస్టియన్ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బిషప్ దుర్గం ప్రభాకర్ మాట్లాడుతూ భారత రాజ్యాంగ ప్రాథమిక హక్కులు 1)సమానత్వపు హక్కు 2)స్వాతంత్రపు హక్కు 3)మతస్వాతంత్రపు హక్కు లను కాల రాస్తున్న మతోన్మాదులు మత స్వాతంత్ర్యపు హక్కు భారతదేశంలోని ప్రతి పౌరుడికి తమకు నచ్చిన మతాన్ని స్వీకరించడానికి,ఆచరించడానికి, ప్రచారం చేసుకోవడానికి ఉన్న స్వేచ్ఛ ఇది భారత రాజ్యాంగంలోని ఆర్టికల్స్ 25–28 ద్వారా లభించే ప్రాథమిక హక్కు, దీనిలో మత స్వేచ్ఛ, మత సంస్థల నిర్వహణ, మతపరమైన పన్నులు, విద్యా సంస్థలలో మత బోధనపై పరిమితులు ఉంటాయి, అయితే ఇది ప్రజా శాంతి, ఆరోగ్యం, నైతికత వంటి అంశాలకు లోబడి ఉంటుంది. ఆర్టికల్ 25 ప్రతి వ్యక్తికి తమ మనస్సాక్షికి అనుగుణంగా ఏదైనా మతాన్ని స్వీకరించే, ఆచరించే, ప్రచారం చేసుకునే స్వేచ్ఛ ఉంటుంది, అయితే ఇది ప్రజా క్రమం, నైతికత,ఆరోగ్యం, మరియు రాజ్యాంగంలోని ఇతర నిబంధనలకు లోబడి ఉంటుంది.ఆర్టికల్ 26 మతపరమైన వ్యవహారాలను నిర్వహించుకునే స్వేచ్ఛను మత సమూహాలకు ఇస్తుంది, అంటే తమ మత సంస్థలను స్థాపించుకోవడం,నిర్వహించుకోవడం, మరియు ఆస్తులను కలిగి ఉండటం వంటివి ఆర్టికల్ 27 ఏ మత ప్రచారానికి కూడా పన్నులు విధించకూడదని నిర్దేశిస్తుంది అంటే, ప్రభుత్వం ఏ ఒక్క మతాన్ని ప్రోత్సహించడానికి పన్నులు వసూలు చేయకూడదు.ప్రభుత్వ నిధులతో నడిచే విద్యా సంస్థల్లో మత బోధనను నిషేధిస్తుంది, మరియు ప్రభుత్వ ఆర్థిక సహాయం పొందే విద్యా సంస్థల్లో మత ప్రార్థనలలో పాల్గొనమని ఎవరినీ బలవంతం చేయకూడదని పేర్కొంటుందనీ భారతదేశాన్ని లౌకిక రాజ్యంగా నిలబెట్టడం ఈ హక్కుల ముఖ్య ఉద్దేశ్యం,అన్ని మతాలను సమానంగా గౌరవించడం దీని లక్ష్యం మని ఇది వ్యక్తిగత స్వేచ్ఛను, మతపరమైన వైవిధ్యాన్ని ప్రోత్సహిస్తుందనీ, పౌరులందరూ భయం లేకుండా తమ విశ్వాసాలను పాటించడానికి వీలు కల్పిస్తుందనీ. రాజ్యాంగంను తుంగలో తొక్కి గత 10 సంవత్సరాలుగా క్రైస్తవుల పై ప్రతిరోజు ఇలాగే ఎక్కడో ఒకచోట దాడులు జరుగుతున్నాయనీ.మరి వీటిని మీడియా గానీ రాజకీయ నాయకులు గానీ సమాజ సేవకులు గానీ ఎవరూ ఖండించడం లేదని,ఈదేశంలో యువత పెరిగిపోతున్నరు ఉద్యోగలు లేవు,మతం పేరుతో ఇలా దారిమళ్లించారు, క్రిష్టియన్ శాంతిమార్గంలోఉంటారనీ, మతం పేరుతో ఒక పార్టీ కొన్ని సంస్థలను దేశం మీద వదిలేసింది ఒకరు దోచుకుంటున్నారు,ఇంకొకరు మతం పేరుతో గొడవలు చేస్తున్నారు నార్త్ ఇండియాలో మహిళలపై,చర్చ్ లపై,పలు చోట్ల ఎక్కువ దాడులు పట్టించుకోని ప్రభుత్వలు సోద్యం చూస్తూ మాట్లాడని అన్నీ పార్టీలు, రాజకీయనాకులు,ప్రజా సంఘాలు,మేధావులు,మీడియా వారు మనం భారత దేశాన్ని ఇప్పుడు రక్షించకపోతే అభివృద్ధి శూన్యం అవుతుందనీ ఆవేదన వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమం లో ఆర్చ్ బిషప్ యం. పి. హెచ్. హెచ్ మోజెస్, సూర్యాపేట నియోజకవర్గ గౌరవ సలహాదారులు రెవ బొక్క ఏలీయా రాజు,పాస్టర్ వరికుప్పల మత్తయి, రెవ. పంది మార్కు,పాస్టర్ బానోత్ సుధాకర్, పాస్టర్ రెడ్డిపల్లి ప్రేమ్ సాగర్, పుల్లూరు బోయాజ్, పాస్టర్ ధరవత్ మంగ్య నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# 13 వ సారి రక్తదానం చేసిన రాజు



**సూర్యాపేట, డిసెంబర్ 27,(అఖండ భూమి న్యూస్) :** మున్సిపల్ పరిధిలోని పిల్లలమర్రి గ్రామానికి చెందిన జక్కలి నాగరాజు శనివారం 13వ సారి రక్తదానం చేశారు. హుజూర్నగర్ నియోజకవర్గం మఠంపల్లి మండలం యాతవాకిల్ల గ్రామానికి చెందిన మాలోతు దివ్య డెలివరీ నిమిత్తం సూర్యాపేట జనరల్ ఆసుపత్రి లో చేరగా బి నెగిటివ్ రక్తం అవసరమని బంధువులు సమాచారం సోషల్ మీడియా లో పంపగా స్పందించి రక్తదానం చేశారు. ఆపదలో ఉన్న ఎవరైనా తన దృష్టికి రాగానే వెంటనే స్పందించి రక్త దానం చేస్తున్న నాగరాజు ను పలువురు అభినందించారు.

# బొక్క కోసం కుక్కలా ఎదురుచూసే పరిస్థితి నీది

– మా పార్టీ నాయకుల గురించి మాట్లాడే అర్హత నీకు లేదు.. బచ్చల భారతి



**మాణుగూరు, డిసెంబర్ 27 (అఖండ భూమి న్యూస్):** బొక్క కోసం కుక్కలా ఎదురుచూస్తూ మండల అధ్యక్ష పదవి కోసం అర్హత లేని స్టేట్మెంట్లు ఇస్తున్న నవీన్ తన స్థాయిని గుర్తించాలని తెలుగుదేశం పార్టీ నాయకురాలు,మాజీ సర్పంచ్ బచ్చల భారతి పేర్కొన్నారు. తెలుగుదేశం పార్టీపై ఎమ్మెల్యే తీరుకు నిరసనగా రాష్ట్ర నాయకులు వట్టం నారాయణ దొర స్టేట్మెంట్ ఇస్తే అర్హత లేని నవీన్ విషయం తెలియకుండా ఖండిస్తున్నానంటూ ఇచ్చిన ప్రకటనలు హాస్యాస్పదంగా ఉన్నాయన్నారు.అసెంబ్లీ ఎన్నికల సమయంలో పినపాక నియోజకవర్గంలో టిడిపి దమ్మేంటో తెలుసు కాబట్టి ఆనాడు మీ ఎమ్మెల్యే మా కార్యాలయానికి వచ్చి మా మద్దతు కావాలని కోరడం వల్లే కాంగ్రెస్ పార్టీని గెలిపించేందుకు తామంతా కృషి చేశాం.రాష్ట్రవ్యాప్తంగా టిడిపి మద్దతుతోనే కాంగ్రెస్ పార్టీ విజయం సాధించిందని స్వయాన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారే ప్రకటించారు.అది తెలుసుకోకుండా అర్హత లేని నవీన్ అడ్డగోలు మాటలు మాట్లాడడం తగ్గించుకుంటే మంచిది అడ్డగోలుగా మాట్లాడితే నాలుక చీరేస్తాం జాగ్రత్త.మా నాయకుడు వట్టం నారాయణ మాట్లాడిన దాంట్లో ఏదైనా తప్పు ఉంటే ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు స్పందించాలి కానీ మండల అధ్యక్ష పదవి కోసం కక్కుర్తి పడే నువ్వు మా గురించి మాట్లాడితే తగిన బుద్ధి చెబుతాం.మా మద్దతు కోరి పాయం మా కార్యాలయం కి వచ్చిన రోజు నువ్వు ఎక్కడ ఉన్నావో ఒకసారి పరిశీలించుకో. మీకు అంత దమ్మో ఉంటే ఆరోజు గతిలేక మా దగ్గరకు ఎందుకు వచ్చారో మీ నాయకుల్ని అడిగి తెలుసుకో.పదేళ్లు సర్పంచ్ గా ఉండి సమితి సింగారం పంచాయతీని పట్టించుకోలేదని విమర్శిస్తున్న మీరు మా కుటుంబాన్ని పొంగులేటి దగ్గరికి తీసుకువెళ్లి నా గురించి,10 ఏళ్ల నా పాలన గురించి గొప్పగా వివరించిన రోజున ఈ జ్ఞానం ఏమైంది.ఇచ్చిన మాటను నిలబెట్టుకోలేక దాన్ని సమర్థించుకునేందుకు ఈరోజు మీరు మాట్లాడుతున్నది పాలు తాగి రొమ్ము గుద్దిన తీరుగా ఉంది. స్థాయిని మరిచి గిరిజనులను చిన్నచూపు చూస్తూ తప్పుడు మాటలు మాట్లాడితే తాటతీస్తామని హెచ్చరిస్తున్నాం. మాకు మద్దతు ఇచ్చిన నాయకులు కూడా కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులే అని తెలుసుకో.ఇచ్చిన మాట నిలబెట్టుకోలేని మీ పార్టీ నాయకులు మాట మీద నిలబడే ఆ నాయకుల గురించి మాట్లాడడం చూస్తే దయ్యాలు వేదాలు వల్లించినట్లుగా ఉంది.ఇప్పటికైనా నీ అర్హత స్థాయి గుర్తుంచుకుంటే మంచిదని సూచిస్తున్నాం...

# క్రైస్తవ మైనారిటీ సంక్షేమానికి ప్రత్యేక ప్రాధాన్యం.- ఎమ్మెల్యే జారె





**దమ్మపేట, డిసెంబర్ 27 (అఖండ భూమి న్యూస్):** తెలంగాణ ప్రభుత్వం నిర్వహిస్తున్న క్రిస్మస్ వేడుకలు దమ్మపేట మండల కేంద్రంలోని సెయింట్ మేరీస్ ఇంగ్లీష్ మీడియం ప్రైవేట్ పాఠశాల నందు అలాగే అశ్వారావుపేట మండల కేంద్రంలోని రైతు వేదిక నందు ఘనంగా నిర్వహించబడ్డాయి.ఈ కార్యక్రమాలకు స్థానిక ఎమ్మెల్యే జారె ఆదినారాయణ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా క్రైస్తవ సోదర సోదరీమణులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మాట్లాడుతూ... ప్రతి ఒక్కరూ ఒకరినొకరు గౌరవిస్తూ ఐకమత్యంతో జీవించాలని పిలుపునిచ్చారు.అన్ని మతాల పండుగలను సమానంగా గౌరవించే సంస్కృతి తెలంగాణ రాష్ట్రానికి గర్వకారణమని పేర్కొన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజల సంక్షేమానికి కట్టుబడి ఉందని క్రైస్తవ మైనారిటీ సంక్షేమానికి కూడా ప్రత్యేక ప్రాధాన్యతనిస్తో%శీ%దని తెలిపారు. ఈ కార్యక్రమాలలో రెండు మండలాల అధ్యక్షులు మద్దిశెట్టి సత్య ప్రసాద్,తుమ్మా రాంబాబు,యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు కాకా రమేష్,ఆత్మ కమిటీ చైర్మన్ సుంకవల్లి వీరభద్ర రావు,దిశా కమిటీ సభ్యురాలు సొంగా ఏసుమణి,దమ్మపేట ఇంచార్జ్ తహసీల్దార్ వాణి,అశ్వారావుపేట తహసీల్దార్ రామకృష్ణ,ఎంపీడీవో అప్పారావు,దమ్మపేట సర్పంచ్ పగడాల రమాదేవి,ఉప సర్పంచులు వార్డు మెంబర్లు కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి డిసెంబర్ 27 (అఖండ భూమి న్యూస్):** కామారెడ్డి జిల్లా బీబీపేట్ మండలం మాందాపూర్ గ్రామానికి చెందిన అల్వాల శ్రీనివాస్ శనివారం రోజున మరణించగా రెడ్ క్రాస్ సొసైటీ స్టేట్ ఎగ్జిక్యూటివ్ కమిటీ మెంబర్ సంజీవరెడ్డికి రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా వైస్ చైర్మన్ అంకన్నగారి నాగరాజ్ గౌడ్ కుటుంబపరిస్థితి తెల్పగా 5,000 రూపాయలు నగదు ఆర్థిక సహాయం నగదును కుటుంబ సభ్యులకు అందించారు. ఈ కార్యక్రమంలో గజెల్లి నర్సింలు, రంగు శ్రీనివాస్,సహదేవ్, దేవదాస్,మహిపాల్ రెడ్డి, బాల్ చంద్,రాజిరెడ్డి స్వామి, చంద్రం, మాధవ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పేదల సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగుతున్న కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం

– ఇందిరమ్మ ఇల్లులు – నిరుపేద జీవితాల్లో కొత్త వెలుగులు

– ఇందిరమ్మ ఇంటి పనులను పరిశీలించిన సయ్యద్ ఇక్బాల్ హుస్సేన్



**కరకగూడెం, డిసెంబర్ 27 (అఖండ భూమి న్యూస్):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కరకగూడెం మండలం,కరకగూడెం గ్రామపంచాయతీలో సర్పంచ్ పోలేబోయిన సుజాత ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం ద్వారా సంక్షేమ పథకమైన ఇందిరమ్మ ఇల్లు లబ్ధి పొందిన నిరుపేదలు నూతనంగా నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇంటి పనులను పరిశీలించిన కాంగ్రెస్ పార్టీ కరకగూడెం మండల అధ్యక్షులు సయ్యద్ ఇక్బాల్ హుస్సేన్ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...తెలంగాణ రాష్ట్రం కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం ఇందిరమ్మ రాజ్యంలో నిరుపేదల సొంతింటి కలలు సాకారం అవుతున్నాయని అన్నారు.ఇందిరమ్మ ఇల్లులు నిరుపేదల జీవితాల్లో కొత్త వెలుగులు నింపి భరోసా కల్పిస్తున్నాయన్నారు.కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వంలో అర్హులైన పేదలకు సొంత ఇల్లు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని,ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంకల్పం అని తెలిపారు.తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ఇలాంటి సంక్షేమ కార్యక్రమాలు కొనసాగుతూ ముఖ్యంగా పినపాక నియోజకవర్గంలో ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో ప్రతి అర్హుడికి న్యాయం జరుగుతుందని వారు స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో మండల కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు నాగ బండి వెంకటేశ్వర్లు,మండల నాయకులు సోలం బాబు,గొగ్గలి కార్తీక్,పంచాయతీ కార్యదర్శి రామకృష్ణ,కార్యకర్తలు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# అంబేడ్కర్, జగజ్జీవన్ రామ్ భవనాల నిర్మాణానికి స్థలం కేటాయించాలి..

కలెక్టర్ కృతికశుక్ల కు వినతిపత్రం అందించిన ఎంఆర్పిఎస్ రాష్ట్ర అధ్యక్షులు అడపా మోహన్ మాదిగ.



**చిలకలూరిపేట డిసెంబర్ 27 (అఖండ భూమి న్యూస్):** పల్నాడు జిల్లా కేంద్రమైన నర్సరావుపేటలోని కలెక్టరేట్ పరిసర ప్రాంతంలో డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ మరియు డాక్టర్ బాబు జగజ్జీవన్ రామ్ భవనాల నిర్మాణానికి ఒక ఎకరం స్థలం కేటాయించాలని ఎంఆర్పిఎస్. రాష్ట్ర అధ్యక్షులు అడపా మోహన్ మాదిగ జిల్లా కలెక్టర్ కృతిక శుక్ల ను కోరారు.ఈ మేరకు ఆయన కలెక్టర్కువినతిపత్రం సమర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కొత్తగా ఏర్పడిన పల్నాడు జిల్లాలో దళిత, బహుజన బిడ్డల ఆత్మగౌరవ ప్రతీకలుగా,సామాజిక చైతన్యకేంద్రాలుగా ఈ భవనాలు ఉండాల్సిన అవసరం ఎంతైనా ఉందని పేర్కొన్నారు. నర్సరావుపేట పట్టణంలోని కలెక్టరేట్ సమీపంలోనే ఈ భవనాలనిర్మాణానికి ప్రభుత్వం మరియు జిల్లా యంత్రాంగం చొరవ చూపి, తక్షణమే స్థల కేటాయింపు చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు.జిల్లా నలుమూలల నుండి వచ్చే పేద విద్యార్థులకు, సామాజిక కార్యకర్తలకు ఈ భవనాలు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని, త్వరితగతిన నిధులు మంజూరు చేసి భవన నిర్మాణ పనులు ప్రారంభించాలని అడపా మోహన్ మాదిగ కోరారు.

# దోమకొండ జిపి పాలకవర్గానికి సన్మానం...



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి డిసెంబర్ 27 (అఖండ భూమి న్యూస్):** కామారెడ్డి జిల్లా దోమకొండ గ్రామపంచాయతీ నూతన పాలకవర్గ సర్పంచ్ ఐరేని నరసయ్య. ఉప సర్పంచ్ బొమ్మెర శ్రీనివాస్ తో పాటు 16 వార్డులకు సంబంధించిన ,వార్డు సభ్యులను రాష్ట్ర మీడియా కోఆర్డినేటర్ పిన్నం రామచంద్రం. పెరిక సంఘం కోశాధికారిగొర్ల ప్రభాకర్లు శాలువాలు కప్పి సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఒకటో వార్డు సభ్యుడు స్వామి. నేతుల బాలమణి సుధాకర్. పాలకుర్తి శేఖర్. కొండల్ రెడ్డి. నర్సింలు. శ్రీకాంత్. లతా సంతోష్. లతా రాజేందర్. రమ్య సుధాకర్. బీసు సతీష్. అమర్నాథ్. బత్తిని సునితా సిద్ధరాములు. నాగరపు కమల ఎల్లయ్య. కటిక శ్రీనివాస్. చంద్రకళ. తో పాటు పలువురు వార్డు సభ్యులను చాలా కప్పి సన్మానించారు ఈ కార్యక్రమంలో కొండ్ల గోపాల్. పిన్నెం నాగేంద్ర వర్మ తదితరులు ఉన్నారు.

## జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్ ను మర్యాదపూర్వంగా కలిసి ఘనంగా సత్కరించిన నియోజకవర్గ ఫీల్డ్ అసిస్టెంట్లు





**కాకినాడ జిల్లా జగ్గంపేట డిసెంబర్ 27 (అఖండ భూమి న్యూస్):** జగ్గంపేట మండలం ఇర్రిపాక గ్రామంలోని ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ స్వగృహంలో జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్ రెండోసారి జిల్లా పగ్గాలు చేపట్టడంతో జగ్గంపేట నియోజకవర్గం లోని జగ్గంపేట, గండేపల్లి, కిర్లంపూడి, గోకవరం మండలాల గ్రామీణ ఉపాధి ఫీల్డ్ అసిస్టెంట్లు జ్యోతుల నవీన్ మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా సత్కరించి కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేసి జ్ఞాపిక అందించారు.జగ్గంపేట మండలం నుండి కేశినిడి అప్పారావు, గోవింద్, గోపి కిర్లంపూడి మండలం నుండి సత్య వేణి, గండేపల్లి మండలం రాజేష్, గోకవరం మండలం నుండి సత్యనారాయణ, రాజు ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో 60 గ్రామాల నుండి ఫీల్డ్ అసిస్టెంట్లు అందరూ హాజరయ్యారు. మా అభిమాన నాయకుడికి జిల్లా టిడిపి అధ్యక్షుడిగా రెండోసారి అవకాశం కల్పించడంతో మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశామని వారు అన్నారు.

## ఇష్టకామేశ్వరి దేవాలయానికి అదనంగా టికెట్లు పెంచాలి. ఫారెస్ట్ ఉన్నతాధికారులను కి కొమరం భీమ్ ఆదివాసి చెంచు గిరిజన సంక్షేమ సంఘం గౌరవ అధ్యక్షులు వై ఆశీర్వాదంకోరారు



**శ్రీశైలం డిసెంబర్ 27 (అఖండ భూమి న్యూస్):** శ్రీశైలం నియోజవర్గం లో స్థానికంగా కార్యాలయంలో కొమరం భీమ్ ఆదివాసి చెంచు గిరిజన సంక్షేమ గౌరవ అధ్యక్షులు వై ఆశీర్వాదం మాట్లాడుతూ ప్రకాశం జిల్లా ఎర్రగొండపాలెం నియోజకవర్గ పరిధిలో నక్కంటి రేంజ్ లో ఇష్టకామేశ్వరి దేవాలయం అమ్మవారి దర్శనానికి మన రెండు తెలుగు రాష్ట్రాలే కాకుండా అన్ని రాష్ట్రాల.తో పాటు ఇతర దేశస్తులు అమ్మవారి ఫారెస్ట్ ఉన్నతాధికారులు. దర్శనార్థం 16,ఆన్లైన్లో ఉంటాయి 120,టికెట్లు?మాత్రమే.అనుమతి ఇచ్చారు కేవలం 16 టికెట్లు?ఆన్లైన్లో పెట్టారు. భక్తుల సంఖ్య పెరుగుతున్న నేపథ్యంలో ఇష్ట కామేశ్వరి దేవాలయం అమ్మవారిని దర్శించుకోవాలని ఆసక్తి గల భక్తుల రోజు రోజు కు పెరుగుతున్న నేపథ్యంలో టికెట్ తీసుకోవాలంటే భక్తులు ఒకరోజు రాత్రి వేళల్లో టికెట్ల కౌంటర్ల వద్ద వృద్ధులు చిన్న పిల్లలు,క్యూలో నిలబడుతుంటారు నిలబడినప్పటికీ కొంతమందికి టికెట్లు అందక?అమ్మవారి మీదున్న భక్తితో దుఃఖముతో కొంతమంది భక్తులు నిరాశ చెంది అధిక శాతం మహిళలు వృద్ధులు ఇబ్బందులు గురవుతున్నారు. పెరుగుతున్న భక్తుల సంఖ్యను దృష్టిలో పెట్టుకొని అదనంగా ఉన్నతాధికారులు ఇష్టకామేశ్వరి దర్శనానికి టికెట్లు అదనంగా పెంచాలని భక్తులు నిరాశ చెందకుండా.చూడాలని మార్కాపురం డి.ఎఫ్.ఓకి ఎఫ్ డి కి సి సి ఎఫ్ కి రాష్ట్ర ప్రభుత్వాన్ని కొమరం భీమ్ ఆదివాసి చెంచు గిరిజన సంక్షేమ సంఘం వారిని కోరడమైనది ఈ కార్యక్రమంలో కొమరం భీం ఆదివాసి చెంచు గిరిజన సంక్షేమ సంఘం కార్యదర్శి కుడుముల వెంకటేశ్వర్లు.అంకన్న.భ్రమరాంబ పార్వతి. కామేశ్వరి బాబు మల్లీ .మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు

## సాంకేతికతతో సామాన్యులకు మెరుగైన సేవలు అందించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యం

లిఅంగన్‌వాడీ టీచర్లకు 5జీ స్మార్ట్ ఫోన్లు పంపిణీ చేసిన మంత్రి ఎన్ ఎండి ఫరుక్



**నంద్యాల డిసెంబర్ 27 (అఖండ భూమి న్యూస్):** సామాన్య ప్రజలకు సాంకేతిక పరిజ్ఞానాన్ని చేరువ చేసి, మెరుగైన సేవలు అందించడమే కూటమి ప్రభుత్వ ప్రధాన ఉద్దేశమని రాష్ట్ర న్యాయ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి వర్యులు ఎన్ఎండి ఫరూక్ పేర్కొన్నారు. శనివారం నంద్యాలలోని మంత్రి క్యాంప్ కార్యాలయం నందు అంగన్‌వాడీ టీచర్లకు ప్రభుత్వం తరపున 5జీ స్మార్ట్ మొబైల్ ఫోన్లను ఆయన అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ అంగన్‌వాడీ కేంద్రాలకు వచ్చే చిన్నారుల వివరాలు, వారి ఆరోగ్య స్థితిగతులు మరియు ఇతర కీలక సమాచారాన్ని ఎప్పటికప్పుడు ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేసేందుకు వీలుగా ఈ 5జీ మొబైల్స్‌ను పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. టెక్నాలజీని ఉపయోగించుకోవడం ద్వారా పాలనలో పారదర్శకత పెరుగుతుందని, తద్వారా లబ్ధిదారులకు వేగంగా సేవలు అందుతాయని మంత్రి ఫరూక్ వివరించారు. చిన్నారుల విషయంలో అంగన్‌వాడీ కార్యకర్తలు మరింత బాధ్యతగా వ్యవహరించాలని, వారి ఎదుగుదలకు తోడ్పడాలని మంత్రి సూచించారు. అంగన్‌వాడీ కేంద్రాల్లో మౌలిక సదుపాయాలకు సంబంధించి ఎటువంటి సమస్యలున్నా వాటిని సకాలంలో పరిష్కరిస్తామన్నారు. ఏదైనా ఇబ్బంది ఉంటే నేరుగా నా దృష్టికి తీసుకురావాలి” అని మంత్రి ఫరూక్ అంగన్వాడి కార్యకర్తలను తెలిపారు ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.

## నంద్యాల జిల్లా టీడీపీ కార్యవర్గ సభ్యులు కరిష్మా భాను, సౌభాగ్యలను ఎన్నిక





**నంద్యాల టౌన్ డిసెంబర్ 27 (అఖండ భూమి న్యూస్):** తెలుగుదేశం పార్టీ బలోపేతమే లక్ష్యంగా నంద్యాల జిల్లా కార్యవర్గ కమిటీని 40 మంది సభ్యులతో విజయవంతంగా ఎంపిక చేయడం జరిగింది. పార్టీ అధిష్టానం నంద్యాల అసెంబ్లీ నియోజకవర్గం నుండి క్రియాశీలక నాయకురాళ్లకు జిల్లా కమిటీలో కీలక బాధ్యతలు అప్పగించింది. నంద్యాల పట్టణంలోని 24వ వార్డుకు చెందిన కరిష్మా భాను ను జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీగా, అలాగే 38వ వార్డుకు చెందిన బి. సౌభాగ్య ను జిల్లా సెక్రటరీగా నియమిస్తూ పార్టీ నిర్ణయం తీసుకుంది. ఈ నియామకం నేపథ్యంలో నూతనంగా ఎన్నికైన కరిష్మా భాను మరియు బి. సౌభాగ్య శనివారం నంద్యాలలోని మంత్రి క్యాంపు కార్యాలయంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయశాఖ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ ని మర్యాదపూర్వకంగా కలిశారు. తమపై నమ్మకంతో ఈ బాధ్యతలు అప్పగించినందుకు వారు మంత్రి ఫరూక్ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి ఫరూక్ మాట్లాడుతూ పార్టీ కోసం కష్టపడి పనిచేసే కార్యకర్తలకు ఎల్లప్పుడూ గుర్తింపు ఉంటుందని పేర్కొన్నారు. కొత్తగా ఎన్నికైన సభ్యులు సమన్వయంతో పనిచేసి, ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని, పార్టీ ప్రతిష్టను మరింత పెంచాలని ఆయన దిశానిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో 24 వార్డ్ టీడీపీ ఇంచార్జి సాయిరాం రాయల్, జ్యోతి రాయల్, 38 వార్డ్ టీడీపీ ఇంచార్జి తాటికొండ బుగ్గ రాముడు, అడ్వకేట్ నందం బాబురావు, ప్రసాద్ రెడ్డి మరియు పార్టీ ముఖ్య నేతలు మరియు కార్యకర్తలు పాల్గొని నూతన కార్యవర్గ సభ్యులకు అభినందనలు తెలియజేశారు.

## చల్లారావుని పరామర్శించిన టిడిపి యువ నాయకులు వెలగా వెంకటకృష్ణారావు



**అనకాపల్లి జిల్లా నాతవరం మండలం డిసెంబర్ 27 (అఖండ భూమి న్యూస్):** అనకాపల్లి జిల్లా నర్సీపట్నం మార్కెట్ యార్డ్ డైరెక్టర్ తెలుగుదేశం పార్టీ యువ నాయకులు పారిశ్రామికవేత్త వెలగా వెంకట కృష్ణారావు కోటనందూరు తెలుగుదేశం పార్టీ నాయకులు గింజల చె ల్లా రావు అనారోగ్య కారణముతో ఉన్నందున వారిని పరామర్శించి వారి బాగుయోగులు అడిగి తెలుసుకుని మెరుగైన వైద్యం కొరకు వైద్యాధికారులతో మాట్లాడి మెరుగైన వైద్యం అందించాలని ఆయన అన్నారు ఆయన వెంట టిడిపి నాయకులు యువకులు పాల్గొని పరామర్శించడం జరిగింది

## మహిళల భాగస్వామ్యం.. ప్రగతికి.. ప్రజా సంక్షేమానికి దోహదం : ప్రత్తిపాటి

నరసరావుపేట పార్లమెంట్ కార్యనిర్వాహక కార్యదర్శి అమరా రమాదేవి అభినందించిన ప్రత్తిపాటి.

అన్నాక్యాంటీన్ల నూతన ఛైర్మన్ లను, తెలుగు మహిళా నాయకురాలకు సత్కారం





**చిలకలూరిపేట డిసెంబర్ 27( అఖండ భూమి న్యూస్):** తెలుగుదేశం పార్టీ పదవులు, ప్రభుత్వ విభాగాల నియామకాల్లో ముఖ్యమంత్రి చంద్రబాబు మహిళలకు ఇస్తున్న ప్రాధాన్యత.. రాష్ట్ర ప్రగతికి, ప్రజా సంక్షేమానికి ఎనలేని దోహదం చేస్తుందని, తెలుగు మహిళల శక్తియుక్తులు ప్రపంచానికి తెలిసేలా చేసిన నాయకుడు చంద్రబాబు అని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు కొనియాడారు. శనివారం తనతో మర్యాదపూర్వకంగా సమావేశమైన నరసరావుపేట లోక్ సభ టీడీపీ కార్యనిర్వాహక కార్యదర్శిగా ఇటీవల నియమితురాలైన అమరా రమాదేవి, పట్టణంలోని మూడు అన్నా క్యాంటీన్లకు కొత్తగా నియమింపబడిన ఛైర్మన్లు పాములపాటి శివమ్మ, రాయని హరిత, కనమర్లపూడి లక్ష్మీ తిరుమల లను, ప్రత్తిపాటి అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పార్టీ అధిష్టానం.. ప్రభుత్వం తమపై ఉంచిన నమ్మకాన్ని మహిళా నాయకులు నిలబెట్టుకోవాలని, ప్రజాసేవతో పాటు.. సమస్యల పరిష్కారం.. రాష్ట్రాభివృద్ధిలో తమదైన పనితీరు కనబరచాలని సూచించారు. ముఖ్యమంత్రి చంద్రబాబుకు తెలుగుమహిళల సమర్థతపై మంచి నమ్మకం ఉందన్న ప్రత్తిపాటి, వారి శక్తియుక్తులు రాష్ట్రపురోగతికి ఉపయోగపడాలన్నదే ఆయన అకాంక్ష అన్నారు. తమకు అప్పగించిన బాధ్యతల్ని సమర్థవంతంగా, నిష్పక్షపాతంగా నిర్వహిస్తామన్న మహిళా నేతలు.. తమ ఎంపికకు కారకులైన ప్రత్తిపాటిని సన్మానించి, కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం ఇటీవల పదవులు పొందిన తెలుగు మహిళా నాయకులకు నియోజకవర్గ వర్గ మహిళా అధ్యక్షురాలు అద్దంకి అనిత, ప్రధాన కార్యదర్శి గుదే అంజలి, అంగన్వాడీ నియోజకవర్గ ఎస్.హెచ్.జి నల్లమోతు ఉదయ లక్ష్మీ, పట్టణ అధ్యక్షురాలు కునాల ప్రమీల లను అభినందించి, సన్మానించారు. కార్యక్రమంలో టీడీపీ సమన్వయకర్త నెల్లూరి సదాశివరావు, మార్కెట్ యార్డ్ ఛైర్మన్ షేక్ టీడీపీ కరీముల్లా, మున్సిపల్ ఛైర్మన్ షేక్ రఫాని, పట్టణ అధ్యక్షులు పఠాన్ సమాధ్ ఖాన్, ప్రధాన కార్యదర్శి మద్దుమాల రవి, గంగా శ్రీనివాసరావు, మురకొండ మల్లిబాబు, తెలుగు మహిళా నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## రైతుల ప్రయోజనాలే నూతన పాలకవర్గం పరమావధి కావాలి : ప్రత్తిపాటి





గుంటూరు మిర్చి యార్డ్ నూతన ఛైర్మన్ కు మాజీమంత్రి ప్రత్తిపాటి సూచన.

ఎమ్మెల్యేతో మర్యాదపూర్వకంగా సమావేశమైన కుర్రా అప్పారావు.

తొలిసారి చిలకలూరిపేట ప్రాంతానికి యార్డ్ ఛైర్మన్ కేటాయించినందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి లోకేశ్, ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ లు, ఉమ్మడి గుంటూరు జిల్లా కూటమి నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపిన ప్రత్తిపాటి, కుర్రా.

**చిలకలూరిపేట డిసెంబర్ 27 (అఖండ భూమి న్యూస్):** రాష్ట్ర మిర్చి రైతుల ప్రయోజనాలు, క్రయవిక్రయాల్లో వారు ఎదుర్కొనే సమస్యల పరిష్కారమే ప్రధానాంశంగా గుంటూరు మిర్చియార్డ్ నూతన కార్యవర్గం నిబద్ధతతో పనిచేయాలని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు సూచించారు. మిర్చి క్రయవిక్రయాల్లో రైతులు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యల పరిష్కారంపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని, కూటమిప్రభుత్వానికి రైతాంగంలో మంచిపేరు వచ్చేలా పనిచేయాలని ప్రత్తిపాటి నూతన ఛైర్మన్ కు సూచించారు. గుంటూరు మిర్చియార్డ్ నూతన ఛైర్మన్ గా నియమితులైన కుర్రా అప్పారావు శనివారం మాజీమంత్రి ప్రత్తిపాటిని కలిసి, మర్యాదపూర్వకంగా ఆయనతో సమావేశమయ్యారు. స్థానిక క్యాంపు కార్యాలయానికి విచ్చేసిన అప్పారావును సన్మానించి, అభినందించిన ప్రత్తిపాటి, రైతుల ప్రయోజనాలే లక్ష్యంగా యార్డ్ కార్యకలాపాలు కొనసాగించాలని సూచించారు. గత ప్రభుత్వంలో రైతుల యార్డుకు వెళ్లడానికే భయపడ్డారు. గత ప్రభుత్వంలో ఎన్నో అవకతవకలు, అవినీతి వ్యవహారాలకు కేంద్ర బిందువుగా మారిన మిర్చియార్డుకు వెళ్లడానికే రైతులు భయపడ్డారని, తమ పంటఉత్పత్తుల్ని అమ్ముకోవడానికి కూడా కమీషన్లు చెల్లించాల్సిన దుస్థితి ఎదుర్కొన్నారని ప్రత్తిపాటి ఆవేదన వ్యక్తం చేశారు. పారదర్శక, ప్రజారంజక పాలన సాగిస్తున్న కూటమిప్రభుత్వంలో ఎలాంటి మోసాలు, సమస్యలు లేకుండా రైతుల్లో చెరగని ముద్రపడేలా నూతన పాలకవర్గం తమ పనితీరుతో మంచి పేరు ప్రఖ్యాతులు పొందాలని ప్రత్తిపాటి సూచించారు ప్రతి రైతూ గర్వంగా ఇది మా యార్డ్.. మా ప్రభుత్వం అనుకునేలా నూతన పాలకవర్గం విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుట్టాలని, అన్నదాత ప్రయోజనాలే పరమావధిగా కొత్త పాలక వర్గం వినూత్నసంస్కరణలు చేపట్టాలని సూచించారు. గతంలో మన్నవ సుబ్బారావు హయాంలో రైతులకు ఉపయోగపడేలా, కొన్ని మంచి నిర్ణయాలు తీసుకోవడం జరిగిందన్నారు. కూటమిప్రభుత్వ ఆశీస్సులతో ఆసియాలోనే అతిపెద్దదైన గుంటూరు మిర్చియార్డ్ నూతన ఛైర్మన్ గా వివాదరహితుడు, రైతుపక్షపాతి అయిన కుర్రా అప్పారావు నియామకానికి కారకులైన ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి లోకేశ్, ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ లకు, ఉమ్మడి గుంటూరు జిల్లా కూటమి నాయకత్వానికి ఈ సందర్భంగా ప్రత్తిపాటి, కుర్రా అప్పారావు కృతజ్ఞతలు తెలియచేశారు.కార్యక్రమంలో టీడీపీ సమన్వయకర్త నెల్లూరి సదాశివరావు, మార్కెట్ యార్డ్ ఛైర్మన్ షేక్ టీడీపీ కరీముల్లా, మున్సిపల్ ఛైర్మన్ షేక్ రఫాని, పట్టణ అధ్యక్షులు పఠాన్ సమాధ్ ఖాన్, మండల అధ్యక్షులు జవ్వాజి మధన్ మోహన్, కామినేని సాయిబాబు , జిల్లా రైతు అధ్యక్షులు మద్దూరి వీరారెడ్డి, టీడీపీ నాయకులు ముద్దన నాగేశ్వరరావు, కొండ్రుగుంటూ శ్రీను, గంగా శ్రీనివాసరావు, శివరామకృష్ణ, పిల్లి కోటేశ్వరరావు , టీడీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## జనసేన ఆధ్వర్యంలో చోద్యంలో పదో తరగతి విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణీ



**గొలుగొండ డిసెంబర్ 27 (అఖండ భూమి న్యూస్):** జనసేన పార్టీ ఆధ్వర్యంలో శనివారం గొలుగొండ మండలం చోద్యం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదో తరగతి చదువుతున్న విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం జనసేన పార్టీ నర్సీపట్నం నియోజకవర్గ ఇన్చార్జ్, బీసీ కార్పొరేషన్ స్టేట్ డైరెక్టర్ రాజాన వీర సూర్యచంద్ర ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమానికి హాజరైన కృష్ణదేవిపేట ఎస్సై రుషికేశ్వరరావు మాట్లాడుతూ పదో తరగతి విద్యార్థులకు అవసరమైన స్టడీ మెటీరియల్ అందజేయడం అభినందనీయమన్నారు. ఇలాంటి కార్యక్రమాలు విద్యార్థుల ఆత్మవిశ్వాసాన్ని పెంచడంతో పాటు చదువులో మెరుగైన ఫలితాలు సాధించేందుకు దోహదపడతాయని తెలిపారు. ఈ సందర్భంగా సూర్యచంద్ర మాట్లాడుతూ విద్యే సమాజాన్ని ముందుకు నడిపించే ప్రధాన ఆయుధమన్నారు. ముఖ్యంగా పదో తరగతి విద్యార్థులకు ఇది అత్యంత కీలక దశ అని, ఈ సమయంలో సరైన మార్గదర్శకత్వం, అవసరమైన స్టడీ మెటీరియల్ అందితే మంచి ఫలితాలు సాధించవచ్చని పేర్కొన్నారు. జనసేన పార్టీ చేపడుతున్న విద్యాసంబంధిత కార్యక్రమాల్లో భాగంగానే నియోజకవర్గ వ్యాప్తంగా పదో తరగతి విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణీ చేస్తున్నామని తెలిపారు. విద్యార్థులు ఈ మెటీరియల్ ను సద్వినియోగం చేసుకుని మంచి ఉత్తీర్ణత సాధించి ఉన్నత లక్ష్యాలను చేరుకోవాలని ఆకాంక్షించారు. జనసేన ఆధ్వర్యంలో విద్యార్థుల అభ్యున్నతిని దృష్టిలో ఉంచుకుని ఇలాంటి కార్యక్రమాలు నిరంతరం కొనసాగిస్తామని సూర్యచంద్ర స్పష్టం చేశారు. పేద, మధ్యతరగతి కుటుంబాల విద్యార్థులకు చదువులో ఎలాంటి ఇబ్బందులు లేకుండా సహాయపడటమే పార్టీ లక్ష్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన జిల్లా సెక్రటరీ అల్లాడ సురేష్, నర్సీపట్నం మార్కెట్ కమిటీ డైరెక్టర్ సలాదుల ప్రసాద్ బాబు, దేవి, గొలుగొండ మండల జనసేన పార్టీ అధ్యక్షులు గండెం దొరబాబు, లీగల్ సెల్ అలివేలు మంగ, వాసం వెంకటేష్, ఎస్సీ సెల్ అధ్యక్షులు బోయిన చిరంజీవి, పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు శ్రీనివాసరావు గారు స్కూల్ కమిటీ చైర్మన్ పోతల సత్తిబాబు, జనసేన నాయకులు అబ్బాయి నాయుడు, జనసేన నాయకులు తదితరులు పాల్గొన్నారు.??

## అభివృద్ధి కార్యక్రమాలలో పాల్గొన్న ఎమ్మెల్యే కోట్ల







**డోన్ ప్రతినిధి డిసెంబర్ 27 (అఖండ భూమి న్యూస్):** డోన్ పట్టణంలోని స్థానిక శ్రీరామ్‌నగర్‌లో ఉన్న ఉమర్ బిన్ ఖతాబ్ మస్జిద్ సమీపంలో ఆల్ మైనారిటీ ఎంప్లాయీస్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ వారి ఆధ్వర్యంలో నూతనంగా నిర్మించబడుతున్న బాలికల మద్రాస ఫౌండేషన్ కార్యక్రమం ఎమ్మెల్యే కోట్ల చేతుల మీదుగా ఘనంగా నిర్వహించబడింది. మద్రసా నిర్వహణ, విద్యా సదుపాయాల అభివృద్ధి మరియు విద్యార్థుల శ్రేయస్సు కోసం ఉపయోగించుకునే విధంగా ఎమ్మెల్యే 1 లక్ష రూపాయలను విరాళంగా ప్రకటించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ బాలికల విద్య సమాజ అభివృద్ధికి మూలాధారమని, విద్యతోనే బాలికలు ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగగలరని పేర్కొన్నారు. అలాగే డోన్ మండలంలోని గుండాల గ్రామంలో రూ.1 కోటి 80 లక్షల వ్యయంతో నిర్మించబడుతున్న పంప్ హౌస్ మరియు చెక్ డ్యామ్ నుండి కొత్త బురుజు, చిన్న పుద్దిళ్ళ గ్రామాలకు పైప్‌లైన్ ద్వారా లిఫ్ట్ ఇరిగేషన్ నీటిని అందించేందుకు చేపట్టిన పనుల భూమి పూజా కార్యక్రమం ఘనంగా నిర్వహించి భూమి పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ఈ లిఫ్ట్ ఇరిగేషన్ పథకం ద్వారా రైతులకు సాగునీటి సమస్యలు తొలగిపోతాయని, వ్యవసాయాభివృద్ధికి ఇది ఎంతో దోహదపడుతుందని అన్నారు. చెక్ డ్యామ్ ద్వారా నిల్వ చేసిన నీటిని సమర్థవంతంగా వినియోగించి గ్రామాలకు సరఫరా చేయడం వల్ల పంటల దిగుబడి పెరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, రైతులు మరియు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ రోజు ప్యాపిలి పట్టణంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో రూ.58 లక్షల రూపాయల వ్యయంతో అదనపు గదుల నిర్మాణానికి





చేపట్టిన భూమి పూజా కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. డోన్ శాసనసభ్యులు శ్రీ కోట్ల జయసూర్య ప్రకాష్ రెడ్డి హాజరై భూమి పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, బాలికల విద్యాభివృద్ధే సమాజ పురోగతికి మూలాధారమని, కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం వంటి సంస్థలు గ్రామీణ ప్రాంతాల్లో విద్యను ప్రోత్సహించడంలో కీలక పాత్ర పోషిస్తున్నాయని తెలిపారు. అదనపు గదుల నిర్మాణంతో విద్యార్థినులకు మెరుగైన వసతులు లభిస్తాయని అన్నారు. అలాగే, పాఠశాలలో విద్యార్థినులకు అందిస్తున్న మధ్యాహ్న భోజన నాణ్యతను డోన్ శాసనసభ్యులు శ్రీ కోట్ల జయసూర్య ప్రకాష్ రెడ్డి పరిశీలించి, భోజనం నాణ్యతతో పాటు పరిశుభ్రత ప్రమాణాలు కచ్చితంగా పాటించాలని సంబంధిత అధికారులకు సూచనలు చేశారు. డోన్ ఎమ్మెల్యే కోట్ల జయ సూర్య ప్రకాష్ ప్రజా సమస్యల పరిష్కార వేదిక (గ్రీవెన్స్) కార్యక్రమంలో భాగంగా ప్యాపిలి పట్టణంలోని మండల పరిషత్ కార్యాలయం నందు ప్రజల నుండి వినతిపత్రాలు స్వీకరించారు. ఈ సందర్భంగా, ప్రజలు నీటి సరఫరా, రోడ్లు, పింఛన్లు, విద్యుత్, ఆరోగ్య సదుపాయాలు వంటి ప్రధాన సమస్యలను ఎమ్మెల్యే గారికి వివరించారు.ఎమ్మెల్యే గారు ప్రతి వినతిని శ్రద్ధగా పరిశీలించి, సంబంధిత శాఖాధికారులతో సమన్వయం చేసి తగిన చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. ప్రజా సంక్షేమమే తన ప్రధాన లక్ష్యమని పేర్కొంటూ, అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని స్పష్టం చేశారు. ప్రజలు ఎప్పుడైనా తమ సమస్యలను తెలియజేయవచ్చని సూచిస్తూ, వాటి పరిష్కారానికి తగిన చర్యలు తీసుకుంటానని భరోసా ఇచ్చారు. ప్యాపిలి పట్టణంలోని అయ్యప్ప స్వామి దేవస్థానంలో నిర్వహించిన పడిపూజ కార్యక్రమానికి కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారి ఆశీస్సులు పొందారు. అనంతరం భక్తులను ఉద్దేశించి మాట్లాడుతూ, అయ్యప్ప స్వామి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని, ప్రాంతం సర్వతోముఖాభివృద్ధి సాధించాలని ఆకాంక్షించారు.

# శ్రీశైలదేవస్థా నానికి ఆన్‌లైన్ ద్వారా అధిక మొత్తంలో రాబడి

**శ్రీశైలం డిసెంబర్ 27 (అఖండ భూమి న్యూస్):** గతంలో ఎన్నడూ లేనంతగా భారీస్థాయిలో ఆన్‌లైన్ ద్వారా రాబడి భక్తుల సౌకర్యార్థం విస్తృతంగా ఏర్పాట్లు చేసిన దేవస్థానం రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు దేవస్థానం ఆన్‌లైన్ విధానాన్ని విస్తృతంగా అమలు చేస్తోందని ధర్మకర్తల మండలి అధ్యక్షులు పోతుగుంట రమేష్‌నాయుడు మరియు కార్యనిర్వహణాధికారి యం. శ్రీనివాసరావు సంయుక్త ప్రకటనలో తెలియజేశారు. ఈ ఆన్‌లైన్ ద్వారా భక్తులు శ్రీస్వామివారి స్పర్శదర్శనం, రూ. 300ల, అతిశీఘ్రదర్శనం, రూ. 150/-ల శీఘ్రదర్శనంటికెట్లను అందుబాటులో ఉంచడం జరిగిందన్నారు. అదేవిధంగా మొత్తం 14, ఆర్జితసేవలకు సంబంధించిన సేవాటికెట్లు కూడా ఆన్‌లైన్‌లో అందుబాటులో ఉంచడం జరిగిందని పేర్కొన్నారు. మనమిత్ర' వాట్సాప్ గవర్నెన్స్ 95523 00009, ద్వారా కూడా దర్శనం మరియు ఆర్జితసేవలు పొందే అవకాశం కల్పించబడిందన్నారు. కాగా నిన్నటిరోజున 26.12.2025 ఈ ఆన్‌లైన్ ద్వారా దేవస్థానానికి రూ. 73,19,314.00లు,రాబడిగా లభించింది. ఆన్‌లైన్ ద్వారా ఇంత భారీ మొత్తంలో దేవస్థానానికి రాబడిగా లభించడం ఇదే మొదటిసారి కావడం విశేషమని వారు పేర్కొన్నారు. నిన్నటి 26.12.2025, రోజున ఆన్‌లైన్ ద్వారా మొత్తం 12000 ట్రాన్సాక్షన్స్,జరిగాయన్నారు. ఒకేరోజున ఇన్ని ట్రాన్సక్షన్స్, జరగడం ఇదే మొదటిసారి అన్నారు.దర్శనాలు, లడ్డుప్రసాదాలు, ఆర్జిత



అభిషేకాలు, ఇతర ఆర్జితసేవలు, విరాళాలు, కేశఖండనం మొదలైనవాటి ద్వారా ఈ రాబడి లభించిందన్నారు.అదేవిధంగా ఆఫ్‌లైన్ ద్వారా కూడా రూ. 73,75,511.00లు రాబడిగా రావడం జరిగిందన్నారు.ఆన్‌లైన్ మరియు ఆఫ్‌లైన్ ద్వారా నిన్నటి రోజున మొత్తం రూ. 1,46,94,825.00లు రాబడిగా రావడం జరిగిందని వారు తెలియజేశారు. సాధారణ రోజులలో ఇంత అధికమొత్తంలో రికార్డుస్థాయిలో రాబడి రావడం జరిగిందన్నారు. కాగా భక్తులరద్దీని దృష్టిలో ఉంచుకుని దేవస్థానం పలు ఏర్పాట్లు కూడా చేసిందని ప్రకటనలోపేర్కొన్నారు.ప్రణాళికబద్ధంగా క్యూలైన్లు నిర్వహించడం జరిగిందన్నారు. దాదాపుగా దేవస్థానం సిబ్బందికంతా




కూడా ప్రత్యేక విధులను కేటాయించామన్నారు. అదేవిధంగా క్యూకాంప్లెక్సు, దర్శనం క్యూలైన్లు, అన్నప్రసాదవితరణ మొదలైనచోట్ల శివసేవకుల స్వచ్ఛందసేవలను కూడా విస్తృతంగా వినియోగించుకోవడం జరిగిందని పేర్కొన్నారు. భక్తుల సౌకర్యార్థమై క్షేత్రపరిధిలో ఆన్‌లైన్ నమోదు సహాయ కేంద్రాలను కూడా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. నందిగుడి దగ్గర, రథశాల వద్ద నూతనంగా ఏర్పాటు చేసిన విరాళాల సేకరణ కేంద్రం, క్యూలైన్ ప్రవేశద్వారం ఎదురుగా మరియు పాత విరాళాల కేంద్రం వద్ద ఈ సహాయ కేంద్రాలు ఏర్పాటు చేయబడ్డాయన్నారు.దేవస్థానం కల్పిస్తున్న ఆన్‌లైన్ సేవలను భక్తులు విరివిగా వినియోగించుకోవాలని ధర్మకర్తల మండలి అధ్యక్షులు మరియు కార్యనిర్వహణాధికారివారు ఈ సందర్భంగా ప్రకటనలో తెలియజేశారు.

# విద్యుత్ స్తంభాలకు వేలాడుతున్న వైర్లు

### ఒరిగి ప్రమాద అంచున ఉన్న మరో స్తంభం.

### విద్యుత్ శాఖ అధికారులు తీరిపై ఆగ్రహం వ్యక్తం చేసిన సర్పంచ్

**కొయ్యూరు, అల్లూరి జిల్లా డిసెంబర్ 27 (అఖండ భూమి న్యూస్):** విద్యుత్ స్తంభాలు విగిరిపోయి ఒక్క పక్క, మరో పక్క స్తంభం పడిపోయే ప్రమాద స్థితితో ఉన్న వాటిపై పిర్యాదు చేసినా అధికార్ల నిర్లక్ష్యం, స్పందన లేకపోవటంతో ప్రమాదం పొంచి ఉందనేది తెలిసిన పట్టించుకోని అధికార్లు ప్రమాదం జరిగితే తప్పా! పట్టించుకోరా అంటూ బాలారం సర్పంచ్ మండి పడుతున్నారు. దాదాపు 6నెలలుగా ఇదే పరిస్థితిపై పిర్యాదు చేసినా నేటికీ పట్టించుకోని విద్యుత్ అధికార్ల పై జిల్లా కలెక్టర్ , విద్యుత్ శాఖ మంత్రికి పిర్యాదు చేసినట్టు ఆ సర్పంచ్ అప్పన అప్పలనార్స ఒక ప్రకటనలో తెలిపారు. కొయ్యూరు మండలం బాలారం పంచాయితీ లో ఒక వీధిలో విద్యుత్ స్తంభం విరిగిపోయి ఉండగా, మరోక్క స్తంభం ఇప్పటికే విరిగిపోయి, పడిపోయే పరిస్థితి లో ఉండటమే కాక






విద్యుత్ వైర్లు ప్రజలకి అంటూకూనే విధంగా వేలడుతూ దర్శనం ఇస్తూ ప్రమాదం చోటు చేసుకునే విధంగా ఉన్నట్టు ఈ పిర్యాదు లో పేర్కొన్నారు. విరిగిపోయి ప్రమాద పరిస్థితిలో ఉన్న వాటిని సరిచేయాలంటూ గత 6నెలలుగా ఆ శాఖ అధికారులకు ప్రమాదం జరగక ముందే మార్చాలంటూ తెలిపినా పట్టించుకోదని సర్పంచ్ ఈ ప్రకటనలో తెలిపారు. ఈ ప్రాంత విద్యుత్ లైన్ మెన్, ఏ ఈ లతో అనేక సార్లు మొరపెట్టినా స్పందన లేదని పేర్కొన్నారు. ఇక్కడకు సమీపంలో ఉన్న ఏకలవ్య పాఠశాలకు నూతన స్తంభాలు వేసిన ఆ శాఖ అధికారులకు బాలారం గ్రామంలో ప్రమాద పరిస్థితిలో విద్యుత్ స్తంభాలు ఉన్నయాంటూ పిర్యాదు చేసినా పట్టించికోపోవటంతో బాలారం సర్పంచ్ అప్పలనార్స మండిపడుతున్నారు. 6, నెలలుగా వీటిని మార్పు చేయుటకు సమయం సరిపోలేదా అంటూ ప్రశ్నిస్తున్నారు. డబ్బులు ఇచ్చిన వాటికే స్తంభాలు వేస్తారా అంటూ ఆమె ఆరోపిస్తున్నారు.ఈ పంచాయితీ పరిధిలో లైన్ మెన్ 6, నెలలుగా రాకపోవటం పై అసలు ఈ బాలారం పంచాయితీ కి విద్యుత్ లైన్ మెన్ ఉన్నాడా.. లేడా అని ప్రశ్నించారు. ప్రజలకు అందుబాటులో లైన్ మెన్ లేక రాక ప్రేవేట్ వ్యక్తులతో వేల రూపాయిలు వెచ్చించవలసి వస్తుందని సర్పంచ్ అప్పలనార్స తెలిపారు. ఇప్పటికైనా విద్యుత్ అధికార్లు స్పందించక పోతే ఆ శాఖ మంత్రికి, జిల్లా కలెక్టర్ కు పిర్యాదు చేస్తామని బాలారం సర్పంచ్ అప్పన అప్పలనార్స ఈ ప్రకటనలో తెలిపారు.

# శ్రీశైల దేవస్థానం మల్లికార్జున నందు ఆధ్యాత్మిక గ్రంథాలయం ఏర్పాటు చేసిన శ్రీశైలం ధర్మకర్తల మండలి అధ్యక్షులు పోతుగుంట రమేష్ నాయుడు







**శ్రీశైలం డిసెంబర్ 27 (అఖండ భూమి న్యూస్):** దేవస్థానం నూతనంగా ఏర్పాటు చేసిన ఆధ్యాత్మిక గ్రంథాలయాన్ని దేవస్థాన ధర్మకర్తల మండలి అధ్యక్షులు పోతు గుంట రమేష్‌నాయుడు, కార్యనిర్వహణాధికారి యం. శ్రీనివాసరావు, పలువురు ధర్మకర్తల మండలి సభ్యులు, ధర్మకర్తల మండలి ప్రత్యేక ఆహ్వానితులు ప్రారంభించారు.మల్లికార్జునసదన్‌లోని ఈ ఆధ్యాత్మిక గ్రంథాలయం ఏర్పాటు చేయబడింది. అని ఈ సందర్భంగా ధర్మకర్తల మండలి అధ్యక్షులు పోతు గుంట రమేష్ నాయుడు మాట్లాడుతూ హిందూ ధర్మప్రచారంలో భాగంగా ఈ ఆధ్యాత్మికగ్రంథాలయం ఏర్పాటు చేయబడిందన్నారు.గ్రంథాలయంలో పురాణాలు, ఇతిహాసాలు, భక్తిసాహిత్యం మొదలైన గ్రంథాలను భక్తులకు అందుబాటులో ఉంచడం జరిగిందన్నారు. ఇంకా వారు మాట్లాడుతూ ప్రస్తుతం గంగాధర మండపం వద్ద గల తిరుపతి సత్రం పాత భవనాన్ని తొలగించి ఆ ప్రదేశంలో ఆధ్యాత్మిక గ్రంథాలయం, మ్యూజియం, గదులను నిర్మించనున్నట్లు తెలియజేశారు.అనంతరం కార్యనిర్వహణాధికారి యం.శ్రీనివాసరావు మాట్లాడుతూ భక్తులలో భక్తిభావాలను మరింతగా పెంపొందించి వారిలో ఆధ్యాత్మిక చింతను కలిగించేందుకు ఈ గ్రంథాలయంఎంతగానో తోడ్పడుతుందన్నారు. దశలవారిగా గ్రంథాలయాన్ని విస్తరించడం జరుగుతుందన్నారు. ప్రస్తుతం తిరుమల తిరుపతి దేవస్థానం వారి నుంచి సుమారు 1000కి, పైగా గ్రంథాలను పొంది పాఠకులకు అందుబాటులో ఉంచడం జరిగిందన్నారు. అదేవిధంగా సుమారు 1400లకు పైగా ఇతర ఆధ్యాత్మిక గ్రంథాలను కూడా గ్రంథాలయంలో అందుబాటులో ఉంచామన్నారు. దాదాపుగా 2,400,పైగా ఆధ్యాత్మిక పుస్తకాలను గ్రంథాలయంలో అందుబాటులో ఉంచడం జరిగిందన్నారు. అలాగే పలువురు ఆధ్యాత్మిక రచయితలు మరియు ఇతర సంస్థల నుంచి ఆధ్యాత్మిక మరిన్ని ఆధ్యాత్మిక గ్రంథాలను పొందేందుకు చర్యలను తీసుకుంటున్నామన్నారు. ఈ గ్రంథాలయంలో దినపత్రికలను, పలు ఆధ్యాత్మిక మాసపత్రికలను కూడా అందుబాటులో ఉంచడం జరుగుతోందన్నారు. స్థానికులు, భక్తులు ఈ గ్రంథాలయ సదుపాయాన్ని వినియోగించుకోవాలని ధర్మకర్తల మండలి అధ్యక్షులు మరియు కార్యనిర్వహణాధికారివారు కోరారు. కాగా ఈ సందర్భంగా శ్రీశైలక్షేత్రంపై దేవస్థానం ఇటీవల ప్రచురించిన కాఫీటేబుల్ బుక్కును కార్యనిర్వహణాధికారియం. శ్రీనివాసరావు ధర్మకర్తల మండలి వారికి అందజేశారు. ఈ కార్యక్రమములో ధర్మకర్తల మండలి సభ్యులు ఏ.వి. రమణ, బి. రవణమ్మ, చిట్టి బోట్ల భరద్వాజశర్మ, జి. లక్ష్మీశ్వరి, జి.గంగమ్మ, శంకర శెట్టి పిచ్చయ్య, జె రేణుక గౌడ్, ఎ.అనిల్‌కుమార్, బి. వెంకటసుబ్బారావు, చిలువేరు కాశీనాథ్, మేడ మురళీధర్, జిల్లెల శ్రీదేవి పాల్గొన్నారు. అలాగే ప్రత్యేక ఆహ్వానితులు కె. నాగమల్లేశ్వరరావు, చంద్రమౌళీశ్వరరెడ్డి, కట్ట సుధాకరరెడ్డి, వి. వెంకటేశ్వర్లు,ఎ శ్రీనివాసులు పాల్గొన్నారు.

# నర్సిపూడిలో సైబర్ నేరాలపై సిఐ, ఎస్సై అవగాహన కార్యక్రమం.



**ఆలమూరు, డిసెంబర్ 27(అఖండ భూమి న్యూస్):** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ఎస్పీ రాహుల్ మీనా ఐపిఎస్ వారి ఉత్తర్వులు మేరకు, కొత్తపేట డీఎస్పీ సుంకర మురళీ మోహన్ వారి ఆదేశాలు మేరకు, రావులపాలెం రూరల్ సీఐ సిహెచ్ విద్యాసాగర్ తో కలిసి ఆలమూరు ఎస్సై జి నరేష్, పోలీసు సిబ్బంది సహాయంతో ఆలమూరు మండలం నర్సిపూడి గ్రామంలో సైబర్ నేరాలు, గంజాయి నేరాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రావులపాలెం రూరల్ సీఐ విద్యాసాగర్ మాట్లాడుతూ ప్రస్తుతం సైబర్ నేరాలు అధికంగా జరుగుతున్నాయని ప్రజలు వీటిపై అవగాహన కల్గి ఉండాలన్నారు. గ్రామంలో ఉండే లైవ్ ఇష్యూస్ గురించి, రోడ్డు ఆక్సిడెంట్స్ జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# నర్సిపూడిలో పోలీసులు పల్లె నిద్ర



**ఆలమూరు, డిసెంబర్ 27(అఖండ భూమి న్యూస్):** ఆలమూరు మండలం నర్సిపూడి సచివాలయంలో శుక్రవారం రాత్రి పోలీసులు పల్లె నిద్ర కార్యక్రమం జరిగింది. రావులపాలెం రూరల్ సీఐ సీహెచ్ విద్యాసాగర్ ఆధ్వర్యంలో ఆలమూరు ఎస్సై నరేష్, పోలీసు సిబ్బంది గ్రామంలోనే బస చేసి ప్రజల సమస్యలను వినతిపత్రాల రూపంలో స్వీకరించారు. అందిన సమస్యల పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకుంటామని ఎస్సై నరేష్ తెలిపారు. కార్యక్రమంలో ఏఎస్ఐ సూర్యచంద్రరావు, కానిస్టేబుల్ రాజు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూను, జ్యోతుల నవీన్ ను మర్యాదపూర్వకంగా కలిసిన కాకినాడజిల్లా టిడిపి ఉపాధ్యక్షులు చుండ్రు వెంకన్న రావు చౌదరి





**కాకినాడ జిల్లా జగ్గంపేట డిసెంబర్ 27 (అఖండ భూమి న్యూస్):** కాకినాడ రూరల్ నియోజకవర్గం కరప మండలం వేలంగి గ్రామానికి చెందిన చుండ్రు వెంకన్న రావు చౌదరి జిల్లా టిడిపి ఉపాధ్యక్షులుగా నియమితులైన శుభ సందర్భంగా కాకినాడ జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు జ్యోతుల నవీన్ ను జగ్గంపేట మండలం ఇర్రిపాక వ్యవసాయ క్షేత్రం లో మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం నవీన్ వెంకన్న రావు చౌదరిని అభినందించి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం రావులమ్మ నగర్ లోని ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ లో ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ ను కలిసి ఘనంగా సత్కరించి ఆశీస్సులు తీసుకున్నారు. ఈ సందర్భంగా వెంకన్న రావు చౌదరి మాట్లాడుతూ నాకు జిల్లా టిడిపి ఉపాధ్యక్షుడిగా అవకాశం కల్పించిన అధినేత చంద్రబాబుకి ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ కి జిల్లా టిడిపి జ్యోతుల నవీన్ కి, ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూను మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని నవీన్ నాయకత్వంలో జిల్లాలో తెలుగుదేశం పార్టీని మరింత బలోపేతం చేసి రేపు రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో అన్ని స్థానాల్లోనూ విజయం సాధించే దిశగా కార్యకర్తలు అందరూ సమిష్టి కృషితో పని చేస్తామని వెంకన్న రావు అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర టిడిపి కార్యదర్శి ఎస్ వి ఎస్ అప్పలరాజు, కోటగిరి మహేంద్ర, బుజ్జి బాబు చౌదరి, గొల్లపల్లి బుజ్జి, వెలుగుల లక్ష రావు, మేడిశెట్టి పట్టాభి, గండి వెంకటేశ్వరరావు, కంటే సత్తిబాబు, వాసిరెడ్డి సత్యనారాయణ, పబ్బినేడి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# మేలుకొలుపు లో పాల్గొన్న ఏపీ పురం సర్పంచ్ రమేష్ నాయుడు



**అనకాపల్లి జిల్లా నాతవరం మండలం డిసెంబర్ 27 (అఖండ భూమి న్యూస్):** అనకాపల్లి జిల్లా నాతవరం మండలంలో గల ఏపీ పురం గ్రామంలో అంగరంగ వైభవంగా మేలుకొలుపు కార్యక్రమం గ్రామ ప్రజలు భక్తులు ఏర్పాటు చేయడం జరిగింది . ఏపీ పురం గ్రామ సర్పంచ్ పైన రమేష్ నాయుడు పాల్గొని స్వామివారి ఊరేగింపులో పాల్గొని స్వామి వారి ఘుట్టమను భుజముపై పట్టుకొని గ్రామ పురవీధుల్లో హరి భజనలు సంకీర్తనలతో స్మరిస్తూ భక్తిశ్రద్ధలతో మేలుకొలుపు కార్యక్రమంలో పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పారుపల్లి రాము కొర్రోపోలు రాజు యువకులు భక్తులు మహిళలు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు

# దేశ నిర్మాణంలో పిల్లలను భాగస్వామ్యం చేయాలి




**శంఖవరం డిసెంబర్ 27 (అఖండ భూమి న్యూస్):** పాఠశాలలలో విద్య అభ్యసిస్తున్న విద్యార్థులకు చిన్ననాటి నుండే దేశ భక్తి, స్ఫూర్తి ప్రదాతల జీవిత గాధలను వివరిస్తూ దేశ నిర్మాణంలో పిల్లలను భాగస్వామ్యం చేయాలని ప్రత్తిపాడు నియోజకవర్గం బిజెపి పూర్వ కన్వీనర్ ఘంటా బాలుదొర అన్నారు. బిజెపి కాకినాడ జిల్లా అధ్యక్షులు బిక్కిన విశ్వేశ్వరరావు గారి ఆదేశాలు మేరకు ప్రత్తిపాడు నియోజకవర్గంలోని శంఖవరం మండలం నెల్లిపూడి ఎంపియుపి పాఠశాలలో ఈ రోజు వీర బాల దివస్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా బాలుదొర మాట్లాడుతూ దేశాన్ని, ధర్మాన్ని కాపాడడం కోసం ప్రాణాలు అర్పించిన సిక్కు 10వ మత గురువు గురు గోవింద సింగ్ నలుగురు కుమారుల వీర గాథలను తెలియ జేస్తూ, రాజ్యం కాపాడుటలో మొగలులతో యుద్ధం చేసి, ప్రాణాలు కోల్పోయారని, మరొక ఇద్దరు జోరావర్ సింగ్, ఫతే సింగ్ చిన్నతనంలోనే హిందూ ధర్మ పోరాటంలో నవాబుల చేతిలో బంధీలై సజీవ దహనం అయ్యారన్నారు. బాలుదొర విద్యార్థులకు దేశ నిర్మాణంలో పిల్లలను భాగస్వామ్యం చేసే విధంగా విద్యార్థులను తీర్చిదిద్దాల్సిన భాద్యత ఉపాధ్యాయులపైనే ఉందన్నారు. పిల్లలు కూడా ఆపరేషన్ సింధూర్ సమయంలో మన సైనికులకు లస్సి, మజ్జిగ, రొటీలను దేశారక్షణలో ఉన్న సైనికులకు అందించి ఈ రోజు రాష్ట్రపతి చేతుల మీదుగా వీర్ బాల్ అవార్డు అందుకున్న 10 సంవత్సరాల పంజాబ్ కు చెందిన శ్రవణ్ సింగ్ ను చూసి ప్రేరణ పొందాలని కోరారు. అదేవిదంగా ఉపాధ్యాయులు కూడా నిజమైన చరిత్రను భోధించి భవిష్యత్ భారత్ పౌరులను భాధ్యాతాయుతంగా తయారు చేయాలని బాలుదొర కోరారు. కార్యక్రమంలో బిజెవైఎం కార్యకర్తలు మునశాల రాజు, మండల కార్యదర్శి కోట సిద్దు తదితరులు పాల్గొన్నారు.

# తెర్నేకల్ గ్రామంలో ఘనంగా ముగిసిన రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలు



**దేవనకొండ డిసెంబర్ 27 (అఖండ భూమి న్యూస్):** గ్రామంలో ముందుగా బహుమతుల ధాతలను స్వాగతం పలుకుతు కబడ్డీ పోటీలో గెలుపొందిన విజేతలకు బహుమతులు ప్రధానం దాతల చేతుల మీదుగా బహుకరించడం జరిగింది మొదటి బహుమతి ప్యాపిలి టీమ్ కి వైస్సార్సిపి ఆలూరు శాసనసభ్యులు బూసిని వీరుపాక్షి గారిసోదరుడు బూసిని శ్రీరాములు చేతులమీదుగా 50,016 రూపాయలు,రెండవ బహుమతి విజయవాడ కే యల్ యూనివర్సిటీ సినీయర్స్ టీమ్ కి వైయస్సార్సిపి రాష్ట్ర కార్యదర్శి తెర్నేకల్ సురేంద్ర రెడ్డి గారి చేతుల మీదుగా 35,016 రూపాయలు,మూడవ బహుమతి గొనెగండ్ల టీమ్ కు వైయస్సర్సీపి రాష్ట్ర బూత్ కమిటీ సయుక్త కార్యదర్శి కొత్తకాప మధు సూదున్ రెడ్డి గారి చేతులమీదుగా 25,016 రూపాయలు, నాలుగో బహుమతి గుండ్ల కొండ, దేవనకొండ మండల అధ్యక్షులు భర్త మాజీ కేడిసిసి డైరెక్టర్ దాసరి లుముంబ గారి చేతులు మీదగా 15,016 రూపాయలు,ఐదోవ బహుమతి విజయవాడ కే యల్ యూనివర్సిటీ జూనియర్స్ కి తెర్నేకల్ సర్పంచ్ మొగతాల్ అరుణ్ కుమార్ గారు 10,016 రూపాయలు,ఆరోవ బహుమతి తెర్నేకల్ టీమ్ కి వైయస్సార్సిపి దేవనకొండ మండల క్రిస్టియన్ మైనార్టీ ప్రెసిడెంట్ పులి నరేష్ 5,016 రూపాయలు ఇవ్వడం జరిగింది. అదేవిదంగా ఈ ఆటలు ఆడుటకు స్థల దాత గిరిపోగు తప్పటి కుటుంబం ఇచ్చింది. వచ్చిన క్రీడా కారులకు భోజన వసతి మొగతాలి నర్సన్న (బుచ్చన్న)కుటుంబం కలిపించింది. మ్యాట్ ను తెర్నేకల్ యస్సి కాలిని ఆటో యూనియన్ వాళ్ళు ఏర్పాటు చేసారు. ఆర్గానిజర్స్ చంటి, బన్నీ, వాలంటీర్లు మాదన్న, మహేష్, లక్ష్మన్నా, బాలయ్య, పెద్ది, బాలు, పీఈటీ లు ఆనంద్, ప్రతాప్, సునీల్ నరసన్న, ప్రిన్స్, మరియు ఈ కార్యక్రమం లోదేవనకొండ సీ ఇ వేణుగోపాల్, అలిగేరి వెంకట్ రెడ్డి, శ్రీనివాసు రెడ్డి,రామి రెడ్డి ములుగుందం ప్రభాకర్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు

# కాకినాడ జిల్లా టిడిపి ఉపాధ్యక్షులు కందుల చిట్టిబాబు ను ఘనంగా సత్కరించి భగవద్గీత అందించి శుభాకాంక్షలు తెలియజేసిన భారతీయ ధర్మ పరిషత్ రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షులు, టిడిపి యువనేత పాలచర్ల నాగేంద్ర చౌదరి




**కాకినాడ జిల్లా జగ్గంపేట డిసెంబర్ 27 (అఖండ భూమి న్యూస్):** జగ్గంపేట మండలం ఇర్రిపాక శివాలయం వద్ద జగ్గంపేట శాసనసభ్యులు, టీటీడీ బోర్డు సభ్యులు జ్యోతుల నెహ్రూ సమక్షంలో కాకినాడ జిల్లా తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షుడిగా నియమితులైన కందుల చిట్టిబాబుకు శుభాకాంక్షలు తెలియజేసి ఘనంగా సత్కరించి భగవద్గీత అందించిన భారతీయ ధర్మపరిషత్ రాష్ట్ర కార్యనిర్వాక అధ్యక్షులు, తెలుగుదేశం పార్టీ యువ నాయకులు పాలచర్ల నాగేంద్ర చౌదరి. ఈ సందర్భంగా నాగేంద్ర చౌదరి మాట్లాడుతూ మాకు అత్యంత ఆప్తులు కందుల చిట్టిబాబు జిల్లా టిడిపి ఉపాధ్యక్షుడిగా జ్యోతుల నవీన్ టీం లో పదవి పొందడం వారి ఇరువురు జిల్లా తెలుగుదేశం పార్టీని మరింత బలోపేతం చేసి కాకినాడ జిల్లాలో తెలుగుదేశం పార్టీకి తిరుగులేదు అనే విధంగా పనిచేస్తారని వారి నాయకత్వంలో పంచాయతీలు, జడ్పిటిసిలు, ఎంపీటీసీలు ఎన్నికలు అన్ని కూడా కూటమి పార్టీలు విజయం విజయం సాధిస్తాయని ఆశాభావం వ్యక్తం చేసిన నాగేంద్ర చౌదరి ఈ కార్యక్రమంలో రాష్ట్ర కమ్మ కార్పొరేషన్ డైరెక్టర్ పోతుల మోహనరావు, కందుల విజయ్, కందుల వినయ్ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా అభివృద్ధే ముందుకు సాగాలి

### జిల్లా అధ్యక్షురాలు గుడిసె కృష్ణమ్మ



**దేవనకొండ డిసెంబర్ 27 (అఖండ భూమి న్యూస్):** కర్నూలు జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షురాలు గుడిసె కృష్ణమ్మను తెర్నేకల్ గ్రామానికి చెందిన టీడీపీ నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఇటీవల జిల్లా అధ్యక్షురాలిగా బాధ్యతలు స్వీకరించిన అనంతరం ఆమెను కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా గ్రామంలో పార్టీ బలోపేతం, ప్రజా సమస్యలు, అభివృద్ధి కార్యక్రమాలపై విస్తృతంగా చర్చించారు. తెర్నేకల్ గ్రామంలో మౌలిక వసతుల కొరత, తాగునీటి సమస్య, రహదారుల అభివృద్ధి, ఉపాధి అవకాశాల కల్పన వంటి అంశాలను నాయకులు ఆమె దృష్టికి తీసుకువచ్చారు. అలాగే పార్టీ కార్యకర్తలకు సముచిత ప్రాధాన్యం కల్పించాలని కోరారు. ఈ సందర్భంగా గుడిసె కృష్ణమ్మ మాట్లాడుతూ%" % తెలుగుదేశం పార్టీ ఎల్లప్పుడూ ప్రజల పక్షాన నిలబడిందని, గ్రామస్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు పార్టీని మరింత బలోపేతం చేయడమే తన లక్ష్యమని స్పష్టం చేశారు. కార్యకర్తలే పార్టీకి బలమని, వారి కష్టసుఖాల్లో పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. అభివృద్ధి, సంక్షేమమే ఎజెండాగా ముందుకు సాగాలని, ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం పోరాడాలని సూచించారు. అలాగే రానున్న రోజుల్లో గ్రామాల్లో విస్తృతంగా పర్యటనలు చేపట్టి ప్రజలకు పార్టీ కార్యక్రమాలను చేరువ చేస్తామని తెలిపారు. నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేస్తే జిల్లాలో టీడీపీ మరింత బలంగా ఎదుగుతుందన్నారు. ఈ భేటీలో తెర్నేకల్ గ్రామ టీడీపీ నాయకులు, లతీఫ్ జర్నలిస్టు, చిన్న రాముడు, పరామల నాగేషు, బోండాలు తిమ్మప్ప, ఎరుకల సతీష్ కార్యకర్తలు పాల్గొని పార్టీ భవిష్యత్తుపై ఆశాభావం వ్యక్తం చేశారు.

అఖండ భూమి

ఆదివారం 28-12-2025

## ఉజ్వల యోజన పథకం కింద ఉచిత గ్యాస్ సామగ్రి పంపిణీ



**ఆలమూరు, డిసెంబర్ 27(అఖండ భూమి న్యూస్):**ప్రధానమంత్రి ఉజ్వల యోజన పథకంలో భాగంగా నిరుపేద కుటుంబాలకు కేంద్ర ప్రభుత్వం ఉచిత గ్యాస్ కనెక్షన్లను అందిస్తుందని వెంకట సూర్య హెచ్.పీ గ్యాస్ ఏజెన్సీ అధినేత ఈదల చినబాబు అన్నారు.శనివారం ఆలమూరు మండలంలోని పెనికేరు గ్రామంలో అర్హులైన లబ్ధిదారులకు ఉచితంగా గ్యాస్ స్టవ్, నిండు సిలిండర్, రెగ్యులేటర్, పైపు, బాండ్లను వెంకట సూర్య హెచ్.పీ గ్యాస్ ఏజెన్సీస్ వారు 16 మందికి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఏ రాజు పాల్గొని స్థానిక నాయకులతో కలిసి లబ్ధిదారులకు స్వయంగా సామగ్రిని అందజేశారు.ఈ సందర్భంగా ఈదల చిన్నబాబు మాట్లాడుతూ, ఉజ్వల యోజన పథకం ద్వారా అర్హులైన ప్రతి లబ్ధిదారుడికి ఉచితంగా గ్యాస్ సిలిండర్ సహా అవసరమైన సామగ్రి అందించబడుతుందని తెలిపారు. ప్రతి ఒక్కరూ కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఉజ్వల గ్యాస్ స్కీమును సద్వినియోగం చేసుకోవాలన్నారు. అలాగే గ్యాస్ సామగ్రిని పొందిన లబ్ధిదారులు తమ ఆనందాన్ని వ్యక్తం చేస్తూ, ఈ పథకం తమ కుటుంబ జీవితాల్లో పెద్ద మార్పు తీసుకొస్తుందని పేర్కొన్నారు. మహిళల ముఖాలలో ప్రత్యేకమైన సంతోషం కనిపించగా, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, ఎమ్మెల్యే బండారు సత్యానందరావులకు వారు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో టిడిపి గ్రామ పార్టీ ప్రెసిడెంట్ గొడవర్తి సూర్య భాస్కరరావు, జనసేన గ్రామ పార్టీ ప్రెసిడెంట్ గోపు గోపాలకృష్ణ, కొమ్మిశెట్టి రఘు,కొమ్ము నారాయడు, గన్ని రామన్న చౌదరి, కుడుపూడి కొండ, గుత్తుల శ్రీకృష్ణ, మేక రామన్న , వంటిపల్లి సురేష్, కోన శ్రీనివాస్(దత్తుడు), పంచాయతీ కార్యదర్శి అయ్యన్న,లబ్ధిదారులు, హెచ్.పీ గ్యాస్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## డ్రగ్స్ మరియు ఆల్కహాల్ గురించి ప్రజలకు అవగాహన

ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ శ్రీ మార్టూరి శ్రీరామ్ ప్రసాద్



**చెరుకుపల్లి డిసెంబర్ 27 (అఖండ భూమి న్యూస్):** ప్రజల ఆరోగ్య రక్షణ ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం కేర్ కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మంగా ప్రారంభించిందని నగరం ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ శ్రీ మార్టూరి శ్రీరాం ప్రసాద్ అన్నారు. కార్యక్రమంలో భాగంగా శనివారం మండలంలోని న్యూ అంబేద్కర్ నగర్ పంచాయతీ ఆఫీసులో అవగాహన సదస్సు నిర్వహించారు. సదస్సు ద్వారా డ్రగ్స్ మరియు ఆల్కహాల్ గురించి స్థానికులకు అవగాహన కల్పించారు. మాదకద్రవ్యాల యొక్క అక్రమ రవాణా, వాటి దుర్వినియోగం, వాటి వాడకం వలన కలిగే అనర్థాలు గురించి వివరించారు. మాదక ద్రవ్యాలు అమ్మకం, కొనుగోలు, రవాణా గురించి 14405 నెంబర్ గల కంట్రోల్ రూమ్ కి గాని, నగరం ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ వారి నెం-9490455599 కి కానీ తెలియపరచాలని ఆయన సూచించారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయి అన్నారు. అనంతరం గ్రామ సర్పంచ్ కర్ర కిషోర్ సమక్షంలో స్థానికులచే ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో పంచాయితీ సిబ్బంది ,గ్రామస్తులు, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

వినియోగదారులు సహకరించవలసిందిగా కోరడమైనది

**చెరుకుపల్లి డిసెంబర్ 27 (అఖండ భూమి న్యూస్):** మండల పరిధిలోని చెరుకుపల్లి సబ్ స్టేషన్ పరిధిలో 11 కెవి టవర్ లైన్ నిర్మాణం కారణంగా నేడు పలు గ్రామాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందని అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ బి పోతురాజు శనివారం తెలిపారు. ఇందులో భాగంగా నడింపల్లి , పొన్నపల్లి, మతివారిపాలెం ,ఆరేపల్లి గ్రామాలకు ఉదయం 7 గంటల నుండి సాయంత్రం నాలుగు గంటల వరకు ,మండల కేంద్రమైన చెరుకుపల్లిలో ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయడం జరుగుతుందని వినియోగదారులు సహకరించాలని తెలిపారు.

## నిరుపేద కుటుంబాలకు ఏ కష్టం వచ్చినా అండగా ఉంటా-ముదునూరి





**ప్రత్తిపాడు, డిసెంబర్ 27 (అఖండ భూమి న్యూస్):** నిరుపేద కుటుంబాలకు ఏ కష్టం వచ్చినా అండగా ఉంటానని ప్రత్తిపాడు నియోజకవర్గం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు,నరసాపురం పార్లమెంట్ నియోజకవర్గం పరిశీలకులు,ఎంఎంఆర్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ముదునూరి మురళీ కృష్ణంరాజు అన్నారు.ప్రత్తిపాడు మండలం వెంకటనగరం గ్రామ పంచాయతీ వార్డు సభ్యులు మాదాసు శివ కొంతకాలంగా కాలికి గాయంతో బాధపడుతున్నారు.విషయం తెలుసుకున్న ముదునూరి మురళీకృష్ణంరాజు శనివారం మాదాసు శివను పరామర్శించి ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా శివ కుటుంబానికి 5000 రూపాయలు ఆర్థిక సాయం అందజేసి ధైర్యం చెప్పారు.ఈ సందర్భంగా మురళీకృష్ణంరాజు మాట్లాడుతూ ప్రత్తిపాడు నియోజకవర్గంలో నిరుపేద కుటుంబాలకు ఏ కష్టం వచ్చినా అండగా ఉంటానని తెలియజేసారు.ఈకార్యక్రమలో వైస్సార్సీపీ గ్రామ అధ్యక్షుడు ఏనుగు మార్నిబాబు,వైస్సార్సీపీ నాయకులు వెలుగుల రాజుబాబు,ముప్పిడి నూకరాజు,బైపా దొంగబ్బాయి, ముప్పిడి సత్యనారాయణ, మరిపిరెడ్డి శ్రీను,కోలా తాతబాబు,బొల్లు నాగేశ్వరరావు,జువ్వల దొరబాబు,యాళ్ల ఏసుబాబు,వైఎస్ఆర్సిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు

## శ్రీ బాల కోటేశ్వర స్వామి దేవస్థానం ప్రధాన అర్చకులు స్వర్ణ వెంకట శ్రీనివాస శర్మ మధ్యాహ్నం సివైక్యం పొందారు



**చెరుకుపల్లి డిసెంబర్ 27 (అఖండ భూమి న్యూస్):** మండల పరిధిలోని గోవాడలోని శతాధిక ఆలయాల ప్రతిష్టాపన ఆచార్యులు ...ఆగమ పరీక్ష అధికారి... శ్రీ బాల కోటేశ్వర స్వామి దేవస్థానం ప్రధాన అర్చకులు స్వర్ణ వెంకట శ్రీనివాస శర్మ శనివారం మధ్యాహ్నం శివైక్యం పొందారు. గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ హైదరాబాదులోని ప్రైవేట్ వైద్యశాలలో చికిత్స పొందుతూ శనివారం పరమపదించారు. వందకు పైగా ఆలయాలను ప్రతిష్టించడమే కాకుండా పలు బ్రాహ్మణ సంఘాలకు ప్రతినిధిగా వ్యవహరించారు. గత 25 సంవత్సరాలుగా గోవాడ బాల కోటేశ్వర స్వామి దేవస్థానం ప్రధాన అర్చకులుగా విధులు నిర్వహిస్తున్నారు. శ్రీనివాస శర్మకు భార్య, కుమారుడు, కుమార్తె ఉన్నారు. శ్రీనివాస శర్మ మృతి పట్ల బ్రాహ్మణ పరిషత్ అధ్యక్షులు రావూరి ఆంజనేయులు తీవ్ర విచారం వ్యక్తం చేశారు. కుటుంబ సభ్యులను పరామర్శించి సానుభూతి వ్యక్తం చేస్తూ వారికి ధైర్యం చెప్పారు. బ్రాహ్మణ పరిషత్ తరపున తమవంతుగా తగిన సహాయ సహకారాలను అందిస్తామన్నారు. కార్యక్రమంలో ఆర్ వి ఎస్ శర్మ, అగ్నిహోత్రం రంగనాథచార్యులు ,ఆలయ ఉప ప్రధాన అర్చకులు చావాలి శ్రీధర్ శర్మ ,మల్లెల కృష్ణమూర్తి ,అచ్యుత మణి, పలువురు పాల్గొన్నారు.

# పార్టీ గెలుపే లక్ష్యంగా అందరూ కృషి చేయాలని పార్టీ కోసం కష్టపడ్డ ప్రతి కార్యకర్తకు న్యాయం చేయ్యాలి

టీడీపీ అధ్యక్షుడు రాంగోపాల్ రెడ్డి నియోజకవర్గ పరిశీలకుడు నాదెండ్ల బ్రహ్మం చౌదరి,



**యర్రగొండపాలెం డిసెంబర్ 27 (అఖండ భూమి న్యూస్):** యర్రగొండపాలెం పట్టణంలోని స్థానిక టీడీపీ కార్యాలయంలో ఎంఎల్సీ,జోనల్ టీడీపీ అధ్యక్షుడు రాంగోపాల్ రెడ్డి నియోజకవర్గ పరిశీలకుడు నాదెండ్ల బ్రహ్మం చౌదరి, నియోజకవర్గ ఇంచార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబుతో కలిసి అన్ని మండలాల పార్టీ అధ్యక్షులు,గ్రామ కమిటీ,క్లస్టర్,యూనిట్,బూత్ లెవల్ వివిధ కమిటీల సభ్యులతో శనివారం సమావేశం నిర్వహించారు.నాయకులతో విడివిడిగా మాట్లాడి ఉన్న సమస్యలు,పార్టీ పటిష్టతపై వారి నుండి అభిప్రాయాలు తీసుకొని పార్టీ గెలుపే లక్ష్యంగా కృషి చేయాలని సూచించారు.ఇంకా కమిటీలు ఏర్పాటు చేయాని చోట నూతన కమిటిలు త్వరలో ఎంపిక చేయనున్నట్లు తెలిపారు.అనంతరం బ్రహ్మం చౌదరి,ఎరిక్షన్ బాబుతో కలిసి ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో రామ్ గోపాల్ రెడ్డి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధికారంలోకి వచ్చిన ఏడాదిన్నర కాలంలో ఎప్పుడు లేని విధంగా ప్రజలకు సంక్షేమ పథకాలతో పాటు ప్రతి గ్రామంలో అభివృద్ధి కార్యక్రమాలు అమలు చేస్తున్న విషయాన్ని ప్రజలకు వివరిస్తూ ఎక్కడ కూడా డబ్బుకు తావులేకుండా అన్ని గ్రామ పంచాయితీల్లో వందకు వంద శాతం టిడిపి గెలుపుకు కృషి చేయాలని కోరారు.గ్రామాల్లో ఉన్న చిన్న చిన్న సమస్యలు,పదవులు,పోస్టులు పంపకాల విషయంలో పార్టీ కోసం కష్టపడ్డ ప్రతి కార్యకర్తకు న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు.కొంత మంది స్వార్థపరుల వల్ల ఏఎంసీ చైర్మన్ పదవి గురించి కోర్టులో వేశారని దాని కోసం ప్రభుత్వం తరపున న్యాయం జరిగేలా చేస్తామని తెలిపారు.ఎరిక్షన్ బాబుకు పార్టీ అప్పజెప్పిన ప్రతి కార్యక్రమంలో నాయకుడు,కార్యకర్త పార్టీ ఆదేశించిన నియమాలను తూచా తప్పకుండా పాటించాలని పార్టీ క్యాడర్ కు దిశానిర్దేశం చేశారు.ఈ కార్యక్రమంలో టీడీపీ మండల పార్టీ కన్వీనర్లు చిట్యాల వెంగళ రెడ్డి,పోట్ల గోవిందు,మేకల వలరాజు,మాబు,శ్రీనివాస్ రెడ్డి,ఎస్టీ కార్పొరేషన్ డైరెక్టర్ సేవ్యా నాయక్,నాయకులు చేకూరి సుబ్బారావు,తోట మహేష్ నాయుడు,బివి సుబ్బారెడ్డి,మంత్రు నాయక్,పయ్యావుల ప్రసాద్,వేగినాటి శ్రీనివాస్,వెంకట కోటయ్య,మల్లికార్జున రావు,కేసనపల్లి మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు.

# కూటమిప్రభుత్వం వచ్చాకే వైద్యరంగం మెరుగుపడింది : ప్రత్తిపాటి



ఎన్టీఆర్ వైద్యసేవతో పాటు.. సీఎంఆర్ఎఫ్, ఎల్.వో.సీల పంపిణీకి ప్రాధాన్యత.

రూ.9కోట్ల అభివృద్ధి పనులు సకాలంలో పూర్తికాకుంటే కాంట్రాక్ట్ రద్దుచేస్తాం.

అవినీతిమంత్రి ఆసుపత్రి అభివృద్ధి కంటే అవినీతికే ప్రాధాన్యమిచ్చారు.

స్థానిక ఏరియా ఆసుపత్రి అభివృద్ధి కమిటీ 6వ సలహా సమావేశంలో మాజీమంత్రి ప్రత్తిపాటి.

**చిలకలూరిపేట డిసెంబర్ 27 (అఖండ భూమి న్యూస్):** కూటమిప్రభుత్వం ఏర్పడ్డాకే ప్రజలకు ప్రభుత్వాసుపత్రుల్లో మెరుగైన వైద్యసేవలు అందుతున్నాయని, వైద్యరంగం మెరుగుపడిందని, చిలకలూరిపేట ఏరియా ఆసుపత్రి ఇతర నియోజకవర్గాల ప్రజలకు కూడా నాణ్యమైన వైద్యసేవలు అందిస్తోందని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు.శనివారం సాయంత్రం ఆయన స్థానిక 100 పడకల ఆసుపత్రి అభివృద్ధి కమిటీ 6వ సలహా సమావేశంలో పాల్గొని అభివృద్ధి పనులపై సమీక్షించారు.

**సకాలంలో అభివృద్ధి పనులు పూర్తికాకుంటే కాంట్రాక్ట్ రద్దుచేస్తాం..**

సమావేశానంతరం ప్రత్తిపాటి మాట్లాడుతూ.. అన్ని విభాగాల్లో సరిపడా వైద్యసిబ్బంది ఉన్నారని, అవసరమైన పరికరాల్ని కూడా సమకూర్చామని, పేదలకు ఉత్తమమైన వైద్యసేవలు అందించాలని ఆదేశించడం జరిగిందన్నారు. కూటమిప్రభుత్వం ఆసుపత్రి అభివృద్ధికోసం కేటాయించిన రూ.9కోట్ల నిధులకు సంబంధించిన పనుల జాప్యంపై గుత్తేదారుకు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చామని చెప్పారు. పనులు సకాలంలో పూర్తిచేయాలని, లేకుంటే కాంట్రాక్ట్ రద్దు చేయడానికి కూడా వెనుకాడమని చెప్పినట్టు ప్రత్తిపాటి తెలిపారు. తాత్కాలిక అవసరాలకు కూడా నిధుల కొరత లేదన్న ప్రత్తిపాటి.. గతంలో కంటే ఓపీలు పెరిగాయన్నారు. పేదలకు ఇబ్బంది లేకుండా ఉత్తమమైన వైద్యసేవలు అందించినప్పుడే వైద్యసిబ్బందికి, ప్రజాప్రతినిధులకు, ప్రభుత్వానికి మంచిపేరు వస్తుందన్నారు. ప్రహరీ నిర్మాణంతో పాటు, మిగిలిన పనులన్నీ పూర్తయితే ఏరియా ఆసుపత్రి రూపురేఖలే మారిపోతాయన్నారు. చంద్రబాబు ప్రజారోగ్యానికి అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నారని, ఎన్టీఆర్ వైద్యసేవ కింద మెరుగైన వైద్యసేవ లు అందించడంతో పాటు, వివిధ అనారోగ్య సమస్యలతో బాధపడేవారికి అడిగిన వెంటనే సీఎంఆర్ఎఫ్, ఎల్.ఓ.సీలు కూడా అందచేస్తున్నారని ప్రత్తిపాటి పేర్కొన్నారు.

**అవినీతికి ప్రాధాన్యమిచ్చి.. ప్రజారోగ్యాన్ని గాలికి వదిలేశారు.**

గతంలో ఈ ప్రాంతం నుంచి ప్రాతినిధ్యం వహించిన ఆరోగ్యశాఖమంత్రి అవినీతికి ప్రాధాన్యమిచ్చి, ప్రజారోగ్యాన్ని గాలికి వదిలేశారని ప్రత్తిపాటి తెలిపారు. నియోజకవర్గ కేంద్రంలోని ఆసుపత్రిని సర్వహం గులతో తీర్చిదిద్దే అవకాశమున్నా, ఏమాత్రం పట్టించుకోలేదన్నారు. కూటమిప్రభుత్వం వచ్చాకే ఆసుపత్రి అభివృద్ధి, వైద్యసిబ్బంది పనితీరు మెరుగుపడిందన్నారు. గత ప్రభుత్వం తమకు కమీషన్లు రావనే ఎలాంటి సమావేశాలు నిర్వహించలేదన్నారు.సమావేశంలో మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని, పట్టణ అధ్యక్షులు పఠాన్ సమాధ్ ఖాన్, ప్రధాన కార్యదర్శి మద్దుమాల రవి, టీడీపీ నాయకులు మురకొండ మల్లిబాబు, హాస్పిటల్ అడ్వైజరీ కమిటీ సభ్యులు డాక్టర్ ముప్పాల హనుమంతరావు, శ్రావణి, ఆసుపత్రి సూపరిడెంట్ శ్రీనివాసరావు, డాక్టర్లు, కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మద్యం మత్తులో గాయపడ్డ బాలుడు మృతి.



**జి. మాడుగుల డిసెంబర్ 27 (అఖండ భూమి న్యూస్):** మత్తుకు బానిసైన యువకుడు ప్రమాదవశాత్తు కిందపడి గాయాలపాలై మృతి చెందినట్లు ఎస్సై సాయిరాం పడాల్ తెలిపారు. స్థానికులు పోలీసులు అందించిన వివరాల ప్రకారం మద్యం మత్తులో శుక్రవారం అర్ధరాత్రి ఇంటి వద్ద కిందపడి గాయాల పాలయ్యాడు. తలకు బలమైన గాయం కావడంతో కుటుంబ సభ్యులు జి.మాడుగుల ఆసుపత్రికి తరలించారు. అక్కడ నుండి పాడేరు జిల్లా ఆసుపత్రికి తరలించారు. అప్పటికే మృతి చెందినట్లు డాక్టర్లు నిర్ధారించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిర్వహించి కుటుంబ సభ్యులకు అప్పగించారు. ఈ ఘటనపై తల్లి రాజేశ్వరి ఇచ్చిన ఫిర్యాదుతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

## ఎం.టి.ఎస్ ఉద్యోగులు యూనిఫాం నిమిత్తం 6500 తీసుకుంటూ యూనిఫాం వేయకుండా విధులు నిర్వహిస్తున్న వైనం




**యానం డిసెంబర్ 27 (అఖండ భూమి న్యూస్):** యానాం నియోజవర్గంలో ఉన్న పలుప్రభుత్వ కార్యాల యాలలో పనిచేస్తున్న స్తున్న ఎం.టి.ఎస్ (బహుళ పనులు చేసే సహాయక సిబ్బంది) హౌస్ కీపింగ్,వాచ్ మెన్ తదితర జనరల్ ఉద్యోగులకు పుదుచ్చేరి/కేంద్ర ప్రభుత్వం దుస్తుల భత్యం(డ్రెస్ అలవెన్స్) ప్రతీ సంవత్సరము జులై నెలలో సుమారు 6500 రూపాయలు వీరికి ఇవ్వబడు తున్నది..కానీ ఎం.టి. ఎస్ ఉద్యోగులు కొంతమంది యూనిఫాం వేసుకోకుండా తమ తమవిదులు నిర్వహిస్తున్నారని గతంలో యానం ప్రాంతీయ పరిపాలన అధికారిగా బాధ్యతలు నిర్వహించి ప్రజా సమస్యలపై స్పందించకుండా ప్రజా సమస్యలను గాలికి వదిలి యానాంని సర్వనాశనం చేసి పుదుచేరి బదిలీ పై వెళ్లిన ఆర్.మును స్వామికి పలువురు ప్రజలు ఫిర్యాదు చేసిన విషయము పాఠకులకు విధితమే..యానం నియోజకవర్గంలో ప్రజాసమస్యలు రోజురోజుకూ పెరుగుతున్నాయే తప్ప ప్రజాసమస్యలను పరిష్కరించే దిశగా అధికారులకు ఆలోచన గాని బాధ్యతగాని లేదని ఇకనైనా యానాం ప్రాంతీయ పరిపాలనాధికారిగా బాధ్యతలు నిర్వహిస్తున్న అంకిత్ కుమార్ ఐ.ఎ.ఎస్

**ఎం.టి.ఎస్ ఉద్యోగులు యూనిఫామ్**

వేయకుండా దుస్తుల భత్యం(డ్రెస్ అలవెన్స్) తీసుకుంటూ విధులు నిర్వహిస్తున్న వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని లేదా దుస్తుల భత్యం(డ్రెస్ అలవెన్స్)కు ప్రభుత్వం ఇచ్చే 6500 రూపాయ లను రద్దుచేయాలని ఈ సందర్భంగా పలువురు ప్రజలు తెలిపారు.ముఖ్యంగా యానం ప్రభుత్వ సామాన్య ఆసుపత్రిలో ఎం.టి.ఎస్ గా విధులు నిర్వహిస్తున్న కొంతమంది ఉద్యోగులు ఉద్యోగినిలు యూనిఫామ్ లు వేయకుండా విధులు నిర్వహిస్తున్నారని అట్టి వారిపై సంబంధిత అధికారి మరియు ప్రాంతీయ పరిపాలనాధికారి అంకిత్ కుమార్ ఐ.ఎ. ఎస్ చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, పలువురు తెలిపారు..

## జిల్లా ఉపాధ్యక్షులు మాకినీడి నాగ సత్యనారాయణ ను సన్మానించిన ఎమ్మెల్యే వనమూడి, ఎమ్మెల్సీ పేరాబత్తుల








**శంఖవరం డిసెంబర్ 27 (అఖండ భూమి న్యూస్):** ప్రత్తిపాడు తాలూకా ఏపీ ఎన్జీజివోల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని జిల్లా ఉపాధ్యక్షులుగా ఎన్నికైన మాకినీడి నాగ సత్యనారాయణ అన్నారు. కాకినాడలో జరిగిన ఏపీఎన్జీ జీవో ఎన్నికల్లో ప్రత్తిపాడు తాలూకా కి చెందిన మాకినీడి.నాగ సత్యనారాయణ ఏకగ్రీవంగా ఎన్నిక కావడం పట్ల కాకినాడ ఎమ్మెల్యే వనమాడి కొండబాబు, ఎమ్మెల్సీ పేరాబత్తుల రాజశేఖర్, ప్రత్తిపాడు తాలూకా ఏపీఎన్జీజివో మాజీ అధ్యక్షులు రామిశెట్టి రాంబాబు, మరియు కార్యవర్గ సభ్యులు సత్యనారాయణకు పూల మాల, శాలువా వేసి ఘనంగా సత్కరించారు. ఉపాధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నికైన సత్యనారాయణ మాట్లాడుతూ నా విజయానికి సహకరించిన ఏపీఎన్జీజివో సభ్యులందరికీ కృతజ్ఞతలు తెలియజేశారు. ప్రత్తిపాడు తాలూకా ఏపీఎన్జీజివో ఉద్యోగస్తులు సమస్యలు ఏమైనా ఉంటే జిల్లా నాయకులు దృష్టికి తీసుకెళ్లి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో జువ్వల రాజా, జె. శ్రీనివాస్, పిఎస్ రామకృష్ణ, కె.వి అప్పారావు, ఎం చంద్రరావు, కార్యవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## విజయవాడ కనకదుర్గమ్మ ను దర్శించుకున్న ఏపీ ఈడబ్ల్యుఐడీసీ రాష్ట్ర డైరెక్టర్ గంజాయి నాగముని



**నందికొట్కూరు డిసెంబర్ 27 (అఖండ భూమి న్యూస్):** విజయవాడ కనకదుర్గమ్మను దర్శించుకున్న ఏపీఈడబ్ల్యూఐడి సి రాష్ట్ర డైరెక్టర్ గంజాయి. నాగముని ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నా మీద నమ్మకం ఉంచి నాకు రాష్ట్రస్థాయి బాధ్యతలు అప్పజెప్పిన ఏపీ ముఖ్యమంత్రి నారా.చంద్రబాబు నాయుడుకు మరియు సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది. అలాగే విజయవాడ కనకదుర్గమ్మ యొక్క దీవెనలు ఆశీస్సులు ఎల్లప్పుడూ ప్రజలకు ఉండాలి అని నా మీద పెట్టిన బాధ్యతలు సక్రమంగా ప్రజలకు సేవ చేయాలని దుర్గమ్మ యొక్క ఆశీస్సులు ఎల్లప్పుడూ ప్రజలకు ఉండాలని అలాగే భవిష్యత్తులో కూడా ఆ తల్లి ఆశీస్సుల వలన మరింత ఉన్నతమైన పదవులు బాధ్యతలు సక్రమంగా ప్రజలకు సేవ చేసే భాగ్యము అనుగ్రహించాలని విజయవాడ కనకదుర్గమ్మను దర్శించుకోని నారా లోకేష్ బాబు, గౌరు చరితమ్మ కర్నూలు జిల్లాలోని మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఎమ్మెల్సీలు,పార్టీ నాయకులు,వివిధ హోదాలో ఉన్న నాయకులు, కార్యకర్తలు, కుటుంబ సభ్యులు, అభిమానులు,పై కనకదుర్గమ్మ ఆశీస్సులు మెండుగా ఉండాలి అని కోరుకోవడం జరిగింది అని ఆయన అన్నారు.

## మొండిపోరలో ఇల్లు దగ్ధం



**కాట్రేనికోన డిసెంబర్ 27 (అఖండ భూమి న్యూస్):** కాట్రేనికోన మండలం మొండిపోరలో శనివారం మధ్యాహ్నం తాటాకిల్లు దగ్ధమైంది. జగడం నానికి చెందిన ఇల్లు విద్యుత్తు షార్ట్ సర్క్యూట్ వల్ల దగ్ధమైనట్లు స్థానికులు తెలిపారు. ఆ సమయంలో ఇంట్లో ఎవరు లేకపోవడంతో ప్రమాదం తప్పింది. బంగారం, డబ్బు, ఇతర వస్తువులు అగ్నికి ఆహుతి అయ్యాయి. బాధితులు కట్టు బట్టలతో మిగిలారు.ప్రభుత్వం తమ కుటుంబాన్ని ఆదుకోవాలని వీరు వేడుకుంటున్నారు.

## తెలుగుదేశం పార్టీ నూతన కర్నూలు జిల్లా అధ్యక్షులు కలసిన దేవనకొండ మండలం సీనియర్ నాయకులు



**దేవనకొండ డిసెంబర్ 27 (అఖండ భూమి న్యూస్):** దేవనకొండ మండలం తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు. బండి గింజల రంగన్న. వెంకట స్వామి గౌడ్. ఈదుల దేవరబండ సుభాన్.ఆకుల వీరేష్. కప్పట్రాళ్ల మల్లికార్జున. భాస్కర్.స్థానిక ఆదోని గుడిసె కిష్టమ్మ గారి నివాసం నందు మన కర్నూలు జిల్లా అధ్యక్షులు గా గౌరవ. శ్రీ మతి. గుడిసె ఆది కిష్టమ్మ గారినీ కలసి పూల మాలలతో సన్మానించి అభినందనలు తెలిపారు ఈ కార్యక్రమం దేవనకొండ నాయకులు.రాముడు. నాగేష్ రావు రాజా సాహెబ్.మస్తాన్ వీరేష్.టీవీ రామాంజిని. పరమేష్.చాందు నాగ భూషణం.విష్ణు వర్ధన్ రెడ్డి.కాశీమ్.వీరకృష్ణ.తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## తెర్నేకల్ గ్రామంలో ఘనంగా ముగిసిన జిల్లా స్థాయి క్రికెట్ పోటీలు



**దేవనకొండ డిసెంబర్ 27 (అఖండ భూమి న్యూస్):** ముందుగా బహుమతుల ధాతలను స్వాగతం పలుకతు క్రికెట్ పోటీలో గెలుపొందిన విజేతలకు బహుమతులు ప్రధానం దాతల చేతుల మీదుగా బహుకరించడం జరిగింది.మొదటి బహుమతి ఎమ్మిగనూరు లెవెన్ టీమ్ కు జిల్లా వినియోగదారుల వివాదల పరిష్కర కమిషన్ సభ్యులు శ్రీ.నరహరి నారాయణ రెడ్డి సార్ గారి చేతులమీదుగా 50,016/-రూ ఇవ్వడం జరిగింది అలాగే రెండవ బహుమతి తెర్నేకల్ లిటిల్ స్టార్ టీమ్ కు మాజీ సర్పంచ్ బాటమీద రాజన్న గారి చేతుల మీదుగా ఇవ్వడం జరిగింది.మూడవ బహుమతి ఎమ్మిగనూరు ఎస్ ఎన్ ఎస్ టీమ్ కు మాజీ ఉప సర్పంచ్ గిరిపోగు సత్యరాజు గారి చేతులమీదుగా ఇవ్వడం జరిగింది. అలాగే గ్రౌండ్ ధాత జే.క్రాంతి కుమార్,క్రికెట్ కిట్ స్పాన్సర్ బోయ కృష్ణ %ం/శీ% చిన్ననాగి మెమంటోస్ స్పాన్సర్ సూర్య స్పోర్ట్స్ వెర్ పత్తికొండవారిని క్రికెట్ టోర్నమెంట్ కు ముఖ్య అతిధులుగా విచ్చేసిన దేవనకొండ సిఐ వేణుగోపాల్ అలాగే బహుమతుల ధాతలను,సన్మానించాడం జరిగింది, ఈ కార్యక్రమం లో పెద్దలు, బాపులదొడ్డి నాగభూషణం,వేణుగోపాల్,శివారెడ్డి, వీటి చెన్నప్ప, సందప్ప రాముడు, బోయ మనోహర్,బెల్లం దొడ్డి రాజు,బోయ హనుమంతు,పుల్లపురం కిష్టన్న,ఆర్టీసీ హనుమంతు, సుందరం,మలిగెలి సుధాకర్, నరసింహులు,అలాగే క్రికెట్ కోచ్ ప్రసాద్,ఆర్ వి ఆర్ స్కూల్ మేనేజ్మెంట్ నాగరాజు,గిరిపోగు విజయ్ నాథం, గిరిపోగు,చిట్టిబాబు,విద్యాసాగర్,జి రవి, నరసింహులు,సంజీవ్,మరియు క్రికెట్ ఆర్గనైజషన్ సభ్యులు,వెంకీ, శ్రీనాథ్,మని,రాజేష్,అనుకర్,శరత్, చిన్న,సంజయ్,తదితరులు పాల్గొన్నారు.

అఖండ భూమి

ఆదివారం 28-12-2025

# నందికొట్కూరు పట్టణంలో రూ 35 లక్షలు ఎం. పి. నిధులతో 6 నూతన మినరల్ వాటర్ ప్లాంట్లు ప్రారంభం చేసిన...నంద్యాల ఎంపీ డాక్టర్. బైరెడ్డి. శబరి

దళిత కాలనీల్లో నూతన మినరల్ వాటర్ ఫ్లాంట్ల ఏర్పాటుకు మొదటిప్రాధాన్యత... నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి. శబరి...



**నందికొట్కూరు డిసెంబర్ 27 (అఖండ భూమి న్యూస్):** నంద్యాల జిల్లా నందికొట్కూరు పట్టణం పరిధిలోని ఎస్ సి, ఎస్టీ, బి సి, మైనారటీ ప్రజలు అధికంగా ఉండే దళిత కాలనీలలో తన ఎంపీ నిధులచే నిర్మాణం చేసే మినరల్ వాటర్ ఫ్లాంట్లకు మొదటి ప్రాధాన్యత ఇస్తున్నామని, స్కూల్లు, ప్రభుత్వం ఆసుపత్రులు, ఆర్ టీ సి బస్టాండ్లతో పాటు నిరుపేదలు అధికంగా ఉన్న కాలనీ లలో మినరల్ వాటర్ ఫ్లాంట్లు ఏర్పాటు చేసి శుద్ధి చేసిన మంచినీరు అందించేందుకు కృషి చేస్తున్నామని నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ డాక్టర్ బైరెడ్డి శబరి అన్నారు. శనివారం నంద్యాల జిల్లా నందికొట్కూరు మున్సిపాలిటీ పరిధిలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల, పగిడ్యాల రోడ్డులోని బైరెడ్డి నగర్, సి ఎస్ ఐ పాలెం, సంతగేటు స్కూల్ సమీపంలో, ప్రభుత్వం ఆసుపత్రి ఆవరణలో, ఆర్ టీ సి కొత్త బస్టాండ్ ఆవరణలో నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి ఎంపీ నిధులు రూ. 35 లక్షలతో నూతనంగా మినరల్ వాటర్ ఫ్లాంట్లు నిర్మాణం పూర్తి చేసి ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి ప్రజలకు అంకితం చేశారు. ఈ సందర్భంగా ఆమె. మాట్లాడుతూ జిల్లా ప్రజల ప్రజల దాహార్తిని తీర్చేందుకు, ఎంపీ నిధులు ఎక్కువ ఖర్చు చేస్తున్నామన్నారు. ప్రజలు కూడా మినరల్ వాటర్ ఫ్లాంట్ల వద్ద క్యూ పద్ధతి, పరిసరాల పరిశుభ్రత పాటించాలని కోరారు. శుద్ధి చేసిన మంచినీరుతో ఎక్కువ రోగాలు దూరం అవుతాయని, కలుషిత నీటికి దూరంగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో నందికొట్కూరు మున్సిపల్ చైర్మన్ దాసి సుధాకర్ రెడ్డి, వార్డు కౌన్సిలర్లు, టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డాక్టర్ కాకరవాడ చిన్న వెంకటస్వామి, రైల్వే జోనల్ వినియోగదారుల సలహా కమిటీ మెంబర్ నాగేశ్వరావు, మురళీధర్ రెడ్డి, వెంకటేశ్వర్లు, రఘు రామిరెడ్డి టి.డీ.పి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## నేడు 3 మండలాల్లో విద్యుత్ సరఫరాలో అంతరాయం



**యర్రగొండపాలెం డిసెంబర్ 27 (అఖండ భూమి న్యూస్):** నేడు యర్రగొండపాలెం మండలంలోని కొలుకుల, వీరబద్రాపురం, వెంకటాద్రిపాలెం,గంజివారిపల్లి గ్రామాలలోని 132/33 కేవీ విద్యుత్ సబ్ స్టేషన్లలో మరమ్మతులు చేయనున్న నేపథ్యంలో ఉదయం 7.30 నుండి 11.30 వరకు విద్యుత్ సరఫరాకు అంతరాయం కలగనున్నట్లు యర్రగొండపాలెం విద్యుత్ ఏఈ పిల్లి కిషోర్ తెలిపారు.అలాగే పుల్లలచెరువు మండలలో 33కేవి చాపలమడుగు, కవలకుంట్ల,మర్రివేముల సబ్ స్టేషన్లలో మధ్యాహ్నం 1.30 నుండి 5.30 వరకు సప్లై అంతరాయం కలుగుతుంది. వీటితో పాటు త్రిపురాంతకం మండలంలోని అన్ని గ్రామాలలో 12.00 నుండి 1.30 వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం జరుగుతుందని చెప్పారు. ప్రజలు విద్యుత్ సరఫరాలో జరిగే అంతరాయాన్ని దృష్టిలో పెట్టుకొని సహకరించాలని విద్యుత్ ఏఈ పిల్లి కిషోర్ తెలిపారు.

## శ్రీశైలం దేవస్థానంలో సాంస్కృతిక కార్యక్రమాలు




**శ్రీశైలం డిసెంబర్ 27 (అఖండ భూమి న్యూస్):** దేవస్థానము నిర్వహిస్తున్న ధర్మపథంలో భాగంగా నిత్యకళారాధన కార్యక్రమంలో భాగంగా డి. సుధారమ్య మరియు వారి బృందం, హైదరాబాద్ వారిచే సంప్రదాయ నృత్య ప్రదర్శన ఏర్పాటుచేయబడింది. ఆలయ దక్షిణ మాడవీధిలోని నిత్యకళారాధన వేదిక వద్ద ఈ రోజు సాయంకాలం నుండి ఈ సంప్రదాయ నృత్య ప్రదర్శన కార్యక్రమం నిర్వహించబడుతున్నాయి. ఈ కార్యక్రమములో వినాయక విఘ్నరాజ, మూషికవాహన, జతిస్వరం, నమశ్శివాయతే, శంభో శివశంభో తదితర గీతాలకు పల్లవి, నిత్య, శరణ్య, గౌరి, విజయ తదితరులు నృత్యప్రదర్శన చేయనున్నారు. కాగా ఈ నిత్య కళారాధనలో ఆయా రోజులలో హరికథ, బుర్రకథ, సంప్రదాయ నృత్యం, వాయిద్య సంగీతం, భక్తిరంజని లాంటి కార్యక్రమాలు ఏర్పాటు చేయబడుతున్నాయి. శ్రీస్వామిఅమ్మవార్లకు ఆయా కైంకర్యాలన్నీ పరిపూర్ణంగా జరగాలని మరియు ప్రాచీన సంప్రదాయ కళల పరిరక్షణలో భాగంగా ఈ నిత్యకళారాధన కార్యక్రమాలు నిర్వహించబడుతున్నాయి.

## నూతన సర్పంచ్, మరియు ఉప సర్పంచ్ ల ఆత్మీయ సన్మాన కార్యక్రమం...!



**నకిరేకల్ నియోజకవర్గం డిసెంబర్ 27 (అఖండ భూమి న్యూస్):** నల్గొండ జిల్లా నకిరేకల్ నియోజకవర్గం పరిధిలోని వివిధ గ్రామాలల్లో నూతనంగా ఎన్నికైన సర్పంచ్ మరియు ఉపసర్పంచ్ ల ఆత్మీయ సన్మాన కార్యక్రమములో,నకిరేకల్ నియోజకవర్గ శాసనసభ్యులు వేముల వీరేశం మరియు భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి, మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి,తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామెల్ గారితో కలిసి పాల్గొన్న నల్గొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ-అధ్యక్షులు (డిసిసి)పున్న కైలాష్ నేత...

## పున్న కైలాస్ నేత ను సన్మానించిన : నల్గొండ ఎంపీ, దేవరకొండ ఎమ్మెల్యే...!



**నల్గొండ జిల్లా డిసెంబర్ 27 (అఖండ భూమి న్యూస్):** నల్గొండ జిల్లా నకిరేకల్ నియోజకవర్గం లో ఏర్పాటుచేసిన నూతనంగా గెలుపొందిన సర్పంచ్ లు, ఉప సర్పంచ్ లు, మరియు వార్డు మెంబర్ల ఆత్మీయ సన్మాన కార్యక్రమంలో,నల్గొండ ఎంపీ రఘువీర్ రెడ్డి,మరియు దేవరకొండ శాసనసభ్యులు నేనావత్ బాలు నాయక్ ఆధ్వర్యంలో నూతనంగా ఎన్నికైన నల్గొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ-(డిసిసి)అధ్యక్షులుగా నియమితులైన పున్నకైలాష్ నేత ను హార్థిక శుభాకాంక్షలు తెలిపి, పుష్ప గుజ్జం అందజేసి,ఘనంగా సన్మానించడం జరిగింది..

## మృతురాలి కుటుంబానికి బియ్యం అందజేసిన ఉపేందర్ రెడ్డి....



**ఆలేరు డిసెంబర్ 27. (అఖండభూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలంలోని కొల్లూరు గ్రామానికి చెందిన సీతకోరు నరసమ్మ ఇటీవల మరణించిన విషయం తెలుసుకున్న టిపిసిసి ప్రధాన కార్యదర్శి జనగాం ఉపేందర్ రెడ్డి శనివారం నాడు కాంగ్రెస్ పార్టీ నాయకుల ద్వారా నరసమ్మ కుటుంబ సభ్యులను పరామర్శించి, మనోధైర్యం కల్పించారు. అనంతరం బియ్యాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ జనగాం సుధారాణి, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు జనగాం శ్రీపాల్ రెడ్డి, ఆలేరు తాజా మాజీ వైస్ ఎంపీపీ గాజుల లావణ్య వెంకటేష్ యాదవ్, మాజీ సర్పంచ్ పిల్లలమర్రి శంకరయ్య, ఉప సర్పంచ్ గాజుల దశరథ యాదవ్, మహిళ కాంగ్రెస్ మండల అధ్యక్షురాలు గ్యాదపాక దీప, వార్డు సభ్యులు ఆచ్చిని బిక్షపతి, గ్యాదపాక అరుణ, ఎండి మస్తాన్, బుసిగంపల అంజయ్య, గ్యాదపాక సదానందం, యాదగిరి, సుధాకర్, యువజన కాంగ్రెస్ నాయకులు గాజుల కరుణాకర్, ఎండి ఇమ్రాన్, నరసమ్మ కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## మురుగు కాలువల సమస్యల పరిష్కారం కోసం చర్యలు తీసుకోవాలి



సర్పంచును కోరిన గ్రామ ప్రజలు....

**రాజపేట డిసెంబర్ 27. (అఖండభూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా రాజపేట మండలంలోని చల్లూరు గ్రామంలో మురుగు కాలువల సమస్య తీవ్రంగా ఉన్నదని గ్రామానికి చెందిన సామల రమేష్ శనివారం నాడు గ్రామ సర్పంచ్ భీమ గాని రూప బాల నరసయ్య లకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో మురుగు కాలువల సమస్యలతో పాటు విద్యుత్ వీధిలైట్ల సమస్య, పారిశుద్ధ్య సమస్య ఉన్నదని అన్నారు. వెంటనే సమస్య పరిష్కారం కోసం కృషి చేయాలని కోరారు. సానుకూలంగా స్పందించిన సర్పంచ్ రూప బాల నరసయ్య, ఉప సర్పంచ్ బొంత సుధాకర్, గ్రామపంచాయతీ కార్యదర్శి లక్ష్మణ్, గ్రామపంచాయతీ పాలకవర్గ సభ్యులు సమస్య పరిష్కారం కోసం యుద్ధ ప్రాతిపదికన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు....

## నూతన సంవత్సర వేడుకలలో మద్యం సేవించి, వాహనాలు నడిపే వారిపై కఠిన చర్యలు తప్పవు





సీఐ యాలాద్రి హెచ్చరిక...

**ఆలేరు డిసెంబర్ 27. (అఖండభూమి న్యూస్):** నూతన సంవత్సర వేడుకల సందర్భంగా డిసెంబర్ 31న ప్రతి ఒక్కరు తమ కుటుంబ సభ్యులతో జరుపుకోవాలని ఆలేరు సీఐ యాలాద్రి సూచించారు. మద్యం సేవించి వాహనాలు నడిపే వారిని పోలీసులు పట్టుకుంటే జైల్లో వేయడం ఖాయమని హెచ్చరించారు. ప్రభుత్వ నిబంధనలను ఉల్లంఘించే ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదని అన్నారు. విద్యార్థులు, యువకుల తల్లిదండ్రులు తమ పిల్లలను తమ నివాసంలోనే నూతన సంవత్సర వేడుకలు జరుపుకునేలా ప్రోత్సహించాలని పిలుపునిచ్చారు....

## మురుగు కాలువల సమస్యల పరిష్కారం కోసం చర్యలు తీసుకోవాలి

సర్పంచును కోరిన గ్రామ ప్రజలు....



**రాజపేట డిసెంబర్ 27. (అఖండభూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా రాజపేట మండలంలోని చల్లూరు గ్రామంలో మురుగు కాలువల సమస్య తీవ్రంగా ఉన్నదని గ్రామానికి చెందిన సామల రమేష్ శనివారం నాడు గ్రామ సర్పంచ్ భీమ గాని రూప బాల నరసయ్య లకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో మురుగు కాలువల సమస్యలతో పాటు విద్యుత్ వీధిలైట్ల సమస్య, పారిశుద్ధ్య సమస్య ఉన్నదని అన్నారు. వెంటనే సమస్య పరిష్కారం కోసం కృషి చేయాలని కోరారు. సానుకూలంగా స్పందించిన సర్పంచ్ రూప బాల నరసయ్య, ఉప సర్పంచ్ బొంత సుధాకర్, గ్రామపంచాయతీ కార్యదర్శి లక్ష్మణ్, గ్రామపంచాయతీ పాలకవర్గ సభ్యులు సమస్య పరిష్కారం కోసం యుద్ధ ప్రాతిపదికన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు....

# సంక్రాంతికి రైతుభరోసా..!




**తెలంగాణ డిసెంబర్ 27 (అఖండ భూమి న్యూస్):** యాసంగి సీజన్ రైతు భరోసా డబ్బులను (ఏడాదికి ఎకరానికి రూ.12,000) సంక్రాంతి సందర్భంగా విడుదల చేయాలని ప్రభుత్వం భావిస్తోంది. శాటిలైట్ ఇమేజెస్ ద్వారా రైతులు, పంట డేటా సిద్ధం చేస్తోంది. జనవరి రెండో వారం నాటికి ఈ ప్రక్రియ పూర్తి చేయనుంది. పంటలు సాగు చేయని భూములను రైతు భరోసా నుంచి మినహాయించే అవకాశం ఉందని ప్రభుత్వ వర్గాలు చెబుతున్నాయి. అసెంబ్లీ సమావేశాల్లో దీనిపై క్లారిటీ వచ్చే అవకాశం ఉంది..

## తెలంగాణ జర్నలిస్టు సంఘాల - జేఏసీ రాష్ట్ర కో కన్వీనర్

సీనియర్ పాత్రికేయులు- కందుకూరి యాదగిరి నియామకం



**సూర్యాపేట, డిసెంబర్ 27,(అఖండ భూమి న్యూస్):** తెలంగాణ జర్నలిస్టు సంఘాల జేఏసీ రాష్ట్ర కో...కన్వీనర్ గా సూర్యాపేట జిల్లాకు చెందిన సీనియర్ పాత్రికేయులు కందుకూరి యాదగిరి నియామకం అయ్యారు. శనివారం హైదరాబాద్ సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో జరిగిన సమావేశంలో యాదగిరి కి ఈ బాధ్యతలు అప్పగించారు. ఈ సందర్భంగా టీ యు డబ్ల్యు జె ఎఫ్ రాష్ట్ర కన్వీనర్ మామిడి సోమయ్య, టీ జె ఎస్ ఎస్ అధ్యక్షులు ఆనించిన్ని వెంకటేశ్వర్లు, ఏ ఐ డబ్ల్యుజే ఏ అధ్యక్షులు కోటేశ్వరరావు లు మాట్లాడుతూ యాదగిరి గత నాలుగు సంవత్సరాలుగా జర్నలిస్టుల సంక్షేమం కోసం రాష్ట్రవ్యాప్తంగా ఎన్నో కార్యక్రమాలు చేపట్టి జర్నలిస్టుల అభివృద్ధి కోసం కృషి చేయడం అభినందనీయం అని తెలిపారు. ఆయన అసోసియేషన్ ద్వారా చేపట్టిన అన్ని కార్యక్రమాలను చూస్తున్నామని తెలిపారు. కష్టపడిన ప్రతి ఒక్కరికి తగిన సమయంలో గుర్తింపు లభిస్తుందని అన్నారు.ఈ సందర్భంగా యాదగిరి మాట్లాడుతూ జేఏసీ ఎప్పుడు ఎలాంటి పిలుపునిచ్చిన తాము అన్ని కార్యక్రమాలలో చురుకుగా పాల్గొంటామని పేర్కొన్నారు. తనపై నమ్మకం ఉంచి బాధ్యతలు అప్పగించిన పెద్దలందరికీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఇప్పటికీ రాష్ట్రవ్యాప్తంగా ఎన్నో కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని గుర్తు చేశారు

## జిల్లా విద్యాధికారిచే ఇంగ్లీష్ టీచర్ కర పుస్తకం ఆవిష్కరణ



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి డిసెంబర్ 27 (అఖండ భూమి న్యూస్):** కామారెడ్డి జిల్లా విద్యాధికారి రాజు ఆంగ్ల ఉపాధ్యాయుల కొరకు ఇల్ట %జూూూ% (ఇంగ్లీష్ లాంగ్వేజ్ టీచర్స్ అసోసియేషన్) వారి ఆధ్వర్యంలో తయారుచేయబడిన పదవతరగతి ఆంగ్ల పుస్తక కరదీపికను (హ్యాండ్ బుక్) శనివారం ఉపాధ్యాయులతో కలిసి విడుదల చేశారు. ఈ సందర్భంగా డీఈఓ రాజు మాట్లాడుతూ ఈ ఉపాధ్యాయ కరపుస్తకం ఆంగ్ల భాష ఉపాధ్యాయులకు చాలా ఉపయోగకరంగా ఉందని, విద్యార్థుల్లో ఆంగ్లం పట్ల భయాన్ని తొలగించడానికి, ఆత్మవిశ్వాసం పెంపొందించుదానికి దోహదపడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎల్టా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు అనిల్ కుమార్, శ్రీనివాస్ యాదవ్, డీఎస్ఓ సిద్ధరామారెడ్డి, డీసీఈబీ సెక్రటరీ నీలం లింగం, ఎల్టా కోశాధికారి విష్ణు వర్ధన్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేత...!



**మునుగోడు మండలం డిసెంబర్ 27 (అఖండ భూమి న్యూస్):** మునుగోడు శాసనసభ్యు లు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి చొరవతో మంజూరైన రూ.60,000/- సి.ఎం.ఆర్.ఎఫ్ నిధి చెక్ ను లబ్ధిదారుడు అయిన తీర్పారి ఆంజయ్య కుటుంబ సభ్యులకు వెలగలగూడెం గ్రామ సర్పంచ్ శ్రీమతి తీర్పారి నాగమణి ఆంజనేయులు చేతుల మీదుగా నల్లగొండ జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు మేకల ప్రమోద్ రెడ్డి ఈరోజు ఎలగలగూడెం గ్రామంలో అందజేశారు..ఈ కార్యక్రమంలో ఎలగలగూడెం గ్రామ ఉపసర్పంచ్ దాం మంజుల శ్రీశైలం, వార్డు సభ్యుడు దాం రామకృష్ణ, అలాగే కాంగ్రెస్ పార్టీ నాయకులు తీర్పారి ఆంజనేయులు, కొమ్ము మహేష్, దాం ఎట్టయ్య,తీర్పారి రాజు,తీర్పారి నాగరాజు, తీర్పారి శ్రీశైలం,తీర్పారి చింటూ,తీర్పారి నవీన్ తదితరులు పాల్గొన్నారు..

## పాస్టర్లుకు ఒక్కొక్కరికి 60 వేలు అకౌంట్ కు జమ చేసిన సీఎం చంద్రబాబు నాయుడు

చంద్రబాబు చిత్రపటానికి పాలాభిషేకం చేసినా పాస్టార్లు



**యర్రగొండపాలెం డిసెంబర్ 27 (అఖండ భూమి న్యూస్):** యర్రగొండపాలెం పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో సీఎం చంద్రబాబు నాయుడు పాస్టర్లకు 12 నెలల వేతనం ఒక్కొక్కరికి 60 వేల రూపాయలు అకౌంట్ కు జమ చేసినందుకు టీడీపీ ఇంచార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు కి సారథ్యంలో పాస్టర్లు సీఎం చంద్రబాబు చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. అనంతరం కేక్ కట్ చేసి పాస్టర్లర్లు సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కూటమి ప్రభుత్వానికి, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కి పాస్టర్లు ధన్యవాదములు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏ యమ్ సీ చైర్మన్ చేకూరి. సుబ్బారావు , మండల టీడీపీ అధ్యక్షులు చిట్యాల వెంగళరెడ్డి, శెనగా నారాయణ రెడ్డి, రెంట పల్లి సుబ్బారెడ్డి మరియు పాస్టర్లు, తదితరులు పాల్గొన్నారు.

# సమస్యల పరిష్కారమే ప్రజా దర్బార్

నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు




**యర్రగొండపాలెం డిసెంబర్ 27 (అఖండ భూమి న్యూస్):** యర్రగొండపాలెం పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నిర్వహించిన ప్రజా దర్బార్ కార్యక్రమంలో పాల్గొన్న యర్రగొండపాలెం నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు . ఈ సందర్భంగా ప్రజా సమస్యలను అర్జీల రూపంలో అర్జీదారుల నుండి తీసుకున్నారు. ప్రతి సమస్యను త్వరలోనే పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ చేకూరి సుబ్బారావు , మండల టీడీపీ అధ్యక్షులు చిట్యాల వెంగళ రెడ్డి , టౌన్ అధ్యక్షులు పేరుమల్ల మల్లికార్జున రావు, టిడిపి సీనియర్ నాయకులు శెనగా నారాయణరెడ్డి, రెంటపల్లి. సుబ్బారెడ్డి, మహేష్ నాయుడు, మరియు టీడీపీ కూటమి నాయకులు పాల్గొన్నారు.

## పల్లంకుర్రులో 33/11 కేవీ విద్యుత్ ఉప కేంద్రాన్ని ప్రారంభించిన ఎంపీ హరీష్ బాలయోగి, ఎమ్మెల్యే బుచ్చిబాబు



**కాట్రేనికోన డిసెంబర్ 27 (అఖండ భూమి న్యూస్):** డాక్టర్ బీ ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కాట్రేనికోన మండలం పల్లంకుర్రు గ్రామంలో నూతనంగా నిర్మించిన 33/11 కేవీ విద్యుత్తు ఉప కేంద్రాన్ని అమలాపురం ఎంపీ గంటి హరీష్ బాలయోగి, ముమ్మిడివరం ఎమ్మెల్యే దాట్ల బుచ్చిబాబుతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ అభివృద్ధికి కూటమి ప్రభుత్వం పెద్ద పీట వేస్తుందన్నారు. ప్రజా సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేస్తున్నామని అందులో భాగంగా పల్లంకుర్రు గ్రామంలో ఈ విద్యుత్ ఉప కేంద్రాన్ని ప్రారంభించామన్నారు. ఈ ఉప కేంద్రం వల్ల చుట్టూ ప్రక్కల గ్రామాలకు విద్యుత్ వోల్టేజీ సమస్యలు తీరతాయన్నారు. అలాగే ప్రజలకు భవిష్యత్తులో నాణ్యమైన, నిరంతరాయంగా విద్యుత్ సరఫరా చేసేందుకు స్థానిక ఎమ్మెల్యే బుచ్చిబాబు తో కలిసి కృషి చేస్తానని ఎంపీ హరీష్ బాలయోగి పేర్కొన్నారు.

## జ్యోతుల నవీన్ ను మర్యాద పూర్వకంగా కలిసిన రాష్ట్ర ఏపీఆర్డీసీ డైరెక్టర్ వెన్నా శివ

ఇటీవల రెండోసారి జిల్లా టీడీపి అధ్యక్షుడిగా నవీన్ నియామకం

తన అనుచరులతో కలిసి వెళ్లి శుభాకాంక్షలు తెలిపిన శివ





**ప్రత్తిపాడు, డిసెంబర్ 27 (అఖండ భూమి న్యూస్):** కాకినాడ జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడిగా జ్యోతుల నవీన్ కుమార్ ను పార్టీ అధిష్టానం ఆదేశాలతో రెండోసారి నియమితులైన సందర్భంగా శంఖవరం మండలం కత్తిపూడి గ్రామానికి చెందిన రాష్ట్ర రోడ్డు డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్, రాష్ట్ర టిఎన్టియుసి ఉపాధ్యక్షులు వెన్నా శివ తన అనుసురులతో కలిసి జగ్గంపేట మండలం ఇర్రిపాకలో నవీన్ వ్యవసాయ క్షేత్రంలో మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా జ్యోతుల నవీన్ ను ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేయడంతో పాటు తన అనుచరులను ఆయనకు పరిచయం చేశారు.నూతన జిల్లా పార్టీ అధ్యక్షుడు జ్యోతుల నవీన్ కుమార్ నాయకత్వంలో తెలుగుదేశం పార్టీ తిరిగిలేని శక్తిగా ఎదగాలని రాష్ట్ర రోడ్డు డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్,రాష్ట్ర టిఎన్టియుసి ఉపాధ్యక్షులు వెన్నా శివ ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో కత్తిపూడి సొసైటీ చైర్మన్ గాబు కృష్ణమూర్తి,మాజీ ఎంపీటీసీ కంచిపోయిన శ్రీను, కత్తిపూడి గ్రామ కమిటీ అధ్యక్షుడు కేళంగి జన,యువ నాయకులు రౌతు శివ,గాబు శివ,జ్యోతుల శివ,ఉల్లి చక్రధర్ తదితరులు పాల్గొన్నారు

## కుండలేశ్వర స్వామి ఆలయ అభివృద్ధికి కృషి చేస్తామని ఎమ్మెల్యే దాట్ల సుబ్బరాజు పేర్కొన్నారు.



**కాట్రేనికోన డిసెంబర్ 27 (అఖండ భూమి న్యూస్):**కుండలేశ్వరం పార్వతి సమేత కుండలేశ్వర స్వామి ఆలయంలో కార్తీక మాసం సందర్భంగా భక్తులకు అన్నదానం నిర్వహించేందుకు సహకరించిన దాతలకు ఏర్పాటు చేసిన సన్మాన కార్యక్రమంలో అమలాపురం పార్లమెంట్ సభ్యులు గంటి హరీష్ మాధుర్ తో కలిసి ప్రభుత్వ విప్ మరియు ముమ్మిడివరం ఎమ్మెల్యే దాట్ల సుబ్బరాజు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు ఆలయ అభివృద్ధి గురించి మాట్లాడుతూ, రాబోయే పుష్కరాలను దృష్టిలో పెట్టుకొని కూటమి ప్రభుత్వం దేవాలయాల అభివృద్ధికి అవసరమైన గ్రాంట్లు, సహాయ సహకారాలు అందిస్తున్నట్లు తెలిపారు. అన్నదానానికి సహకరించిన దాతల సేవాభావాన్ని అభినందించారు. కార్యక్రమంలో ఎఎంసీ చైర్మన్ ఓగూరి భాగ్య శ్రీ, నాగిడి నాగేశ్వరరావు, టీడీపీ మండల అధ్యక్షుడు చెల్లి సురేష్, చెయ్యేరు సొసైటీ అధ్యక్షుడు త్సవటపల్లి శ్రీనివాసరావు, త్సవటపల్లి నాగేంద్రరావు, దాట్ల పవన్, విత్తనాల నాగ శ్రీనివాస్, పి.ఎస్.ఎన్.రాజు, గెద్దనపల్లి సర్పంచ్ కృష్ణరాజు ఇతర కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## రౌతులపూడి లో అగ్ని ప్రమాదం జరిగిన కుటుంబానికి ఓం ఫౌండేషన్ వారి ఆర్థిక సహాయం





**రౌతులపూడి మండలం, డిసెంబర్ 27 (అఖండ భూమి న్యూస్):** రౌతులపూడి గ్రామం సినిమా సెంటర్ సమీపాన నిరుపేద కుటుంబానికీ చెందిన జోళ్ళు కుట్టుకునే షాపు శుక్రవారం అగ్నికి ఆహుతై సర్వం బూడిదైనది. కట్టుబట్టలతో రోడ్డున పడిన మోర్త వాణీ కుటుంబం ఓం ఫౌండేషన్ ఇండియా వారిని సహాయం కోరడం జరిగినది, ఆ కుటుంబానికి రెండు నెలలకు సరిపడా నిత్యవసర సరుకులు, కూరగాయలు, దుప్పట్లు,చాపలు, ఇవ్వడం జరిగింది,గ్రామ, మండల, నియోజకవర్గ స్థాయిలో ఏ నిరుపేద కుటుంబానికి ఏ ఆపద వచ్చినా ఓం ఫౌండేషన్ వెంటనే స్పందించి వారిని ఆదుకుని, ధైర్యం చెప్పడం జరుగుతుంది, ఈ కార్యక్రమంలో స్వచ్ఛంద సామాజిక సేవకులు సుర్ల శ్రీనివాసు, కొరుప్రోలు రమేష్, పోలుపర్తి శ్రీను, అంకంరెడ్డి రాము, కొరుప్రోలు చంటి, పంచాడ సూరిబాబు, రిక్షా సత్తిబాబు,మరియు మహిళలు,తదితరులు పాల్గొన్నారు.

Editor, Printed, Published and Owned by"MASAPOGU ESWARAIAH ,"H.No - 77/1361-E-2-2-E, Faruk Nagar, (Srinivasa Nagar), Aditya Nagar, Kallur Estate, Kallur(M), Kurnool Dist-518003, Andhra Pradesh, R N I , APTEL 2 0 2 2 / 8 4 0 4 2"Printed at SK PUBLICATIONS, S.NO-46-683-A, BUDHAWARA PETA, KURNOOL DIST-518002, AP. E-mail : akhandabhoomitelugudaily@gmail.com, Cell : +91 9440912389, 9490315559

## పలు కార్యక్రమాలలో పాల్గొన్న బిక్షమయ్యగౌడ్....





**ఆలేరు డిసెంబర్ 27. (అఖండభూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు ఎం మండలంలోని కూరెళ్ళ, తుక్కాపురం గ్రామ సర్పంచులుగా ఇటీవల జరిగిన పంచాయతీ ఎన్నికలలో టిఆర్ఎస్ పార్టీ మద్దతుతో విజయం సాధించిన సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డు సభ్యులను శనివారం నాడు ఆలేరు మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్య గౌడ్, హైదరాబాదులోని తన నివాసంలో శాలువాలతో సన్మానించి, శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆత్మకూర్యం పట్టణ కేంద్రానికి చెందిన ఎలిమినేటి తీర్మాల్ రెడ్డి మనవడు, గడ్డం మహేష్ కుమారుని జన్మదిన వేడుకలు పాల్గొని చిన్నారిని ఆశీర్వదించారు. అనంతరం తుర్కపల్లి మండలంలోని మాదాపూర్ గ్రామానికి చెందిన గ్రామ మాజీ సర్పంచ్, సీనియర్ నాయకులు సుంకరి శెట్టయ్య మరణించిన విషయం తెలుసుకున్న ఆయన సుంకరి నివాసానికి వెళ్లి శెట్టయ్య పార్థివ దేహం పై పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. తదనంతరం యాదగిరిగుట్ట మండలంలోని మహబూబ్పేట గ్రామ మాజీ సర్పంచ్ ఆరే స్వరూప మల్లేష్ గౌడ్ సోదరుడు ఎల్లయ్య గౌడ్ అకాల మరణం పొందిన విషయం తెలుసుకున్న ఆయన ఎల్లయ్య గౌడ్ నివాసానికి వెళ్లి, ఆయన పార్థివ దేహం పై పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఈ కార్యక్రమంలో చొల్లేరు మాజీ సర్పంచ్ తోటకూర బీరయ్య, పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు....

## పాత గుట్టలో కొనసాగుతున్న ధనుర్మాస వేడుకలు




**యాదగిరిగుట్ట డిసెంబర్ 27. (అఖండభూమి న్యూస్):** ధనుర్మాస వేడుకలను పురస్కరించుకొని యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి దేవస్థానం పాత గుట్టలో శనివారం నాడు ధనుర్మాస వేడుకల సందర్భంగా 12వ పాశురాన్ని ఆలయ ఉప ప్రధాన అర్చకులు మాధవాచార్యులు భక్తులకు వివరించారు. కనైత్తిళం కత్తెరుమై కన్రుక్కిరంగి.

నినైత్తుములై వళియే నిన్రుపాల్ శోర,
ననైత్తిల్లమ్ శేరాక్కుమ్ నర్చెల్వన్తంగాయ్.
పనిత్తెలైవీళ నిన్వాశల్ కడైపత్తి,
చ్చినత్తినాల్ తెన్నిలజ్జైక్కోమానై చెత్త,
మనత్తుక్కినియానై ప్పాడవుమ్ నీ వాయ్ తిఱవాయ్.
ఇనిత్తా నెళున్దిరాయ్ ఈదెన్న పేరుఱక్కమ్.
అనైత్తిల్లత్తారు మఱిన్దేలో రెమ్బావాయ్.

లేగదూడలు గల గేదెలు పాలుపితుకువారు లేక తమ దూడలను తలంచుకొని వానిపై మనసు పోవుటచే ఆ దూడలే వచ్చి పొదుగులో మూతి పెట్టినట్లు తోచి పాలు పొదుగునుండి కారిపోవుటచే యిల్లంతయు బురద యగుచున్న యొకానొక మహైశ్వర్యసంపన్నుని చెల్లెలా ! మంచు తలపై పడుచుండ నీ వాకిట నిలిచి యుంటిమి. మీ యింటి ద్వారపు పైకమ్మిని పట్టుకొని నిలిచియుంటిమి. కోపముతో దక్షిణదిక్కున నున్న లంకకు అధిపతియైన రావణుని చంపిన మనోభిరాముడగు శ్రీరాముని గానము చేయుచుంటిమి. అది వినియైనను నీవు నోరు విప్పవా ! ఇంక మమ్మేలుకొనవా ! ఏమి యీ గాఢనిద్ర ! ఊరివారి కందరకును నీ విషయము తెలిసిపోయినది. లెమ్ము' అని కృష్ణుని విడువక సర్వకాలములనుండుటచే స్వధర్మమునుకూడ చేయలేని దశయందున్న ఐశ్వర్యసంపన్ను డగ్ ఒక గోపాలుని చెల్లెలిని మేల్కొలిపినాడు అని వివరించారు. ఈ కార్యక్రమం ఆలయ ఈవో వెంకట్రావు ఆధ్వర్యంలో జరగగా మహిళా భక్తులు మంగళహారతులతో హాజరయ్యారు....

## కార్గో వస్తువుల వేలం...



**యాదగిరిగుట్ట డిసెంబర్ 27. (అఖండభూమి న్యూస్):** కార్గో వేలం వస్తువులను యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట ఆర్టీసీ డిపోలోని లాజిస్టిక్ కౌంటర్ నందు సంబంధిత ప్రయాణికులు తీసుకుపోకుండా ఉన్న వస్తువులను డిసెంబర్ 30న వేలం వెయ్యనున్నట్లు డిపో మేనేజర్ తెలిపారు. ఆసక్తి గల వారు 30 మధ్యాహ్నం 12 గంటల నుండి నాలుగు గంటల వరకు డిపో మేనేజర్ కార్యాలయం యాదగిరిగుట్టలో పాల్గొనవచ్చునని సూచించారు....

## పదవ తరగతి అర్హతతో 25,487 ఉద్యోగ అవకాశాలు



దరఖాస్తుకు నాలుగు రోజుల సమయమే....

**ఆలేరు డిసెంబర్ 27. (అఖండభూమి న్యూస్):** కేంద్ర బలగాలలో 25,487 కానిస్టేబుల్ ఉద్యోగాలకు దరఖాస్తు చేసుకోవడానికి నాలుగు రోజుల సమయం (డిసెంబర్ 31) మాత్రమే ఉంది. పదవ తరగతి పాసై 18 నుండి 23 సంవత్సరాల మధ్య వయసు గల యువకులు ఈ ఉద్యోగానికి దరఖాస్తు చేసుకోవచ్చునని సంబంధిత అధికారులు సూచించారు. మొత్తం ఉద్యోగాలలో తెలుగు రాష్ట్రాలలో 1, 105 ఉన్నాయి. కంప్యూటర్ టెస్ట్, పీ ఎస్ టి, పిఈటి, మెడికల్ పరీక్షలు, డివి ద్వారా ఎంపిక చేస్తారు. 2026 ఫిబ్రవరి, ఏప్రిల్ లో సిబిటి ఉంటుందని తెలిపారు.....

## సీనియర్ సిటిజన్ సేవలు మరువలేనివి

ఎంపీడీవో సత్య ఆంజనేయ ప్రసాద్....



**ఆలేరు డిసెంబర్ 27. (అఖండభూమి న్యూస్):** అనేక రంగాలలో దేశం కోసం పనిచేసిన సీనియర్ సిటిజన్స్ సేవలు మరువలేనివని ఎంపీడీవో సత్యాంజనేయ ప్రసాద్ అన్నారు. శనివారం నాడు యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణ కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం ఆవరణలో సీనియర్ సిటిజన్స్ ఆధ్వర్యంలో ముద్రించిన 2026 క్యాలెండర్ను ఆయన ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సీనియర్ సిటిజన్స్ కు ప్రతి ఒక్కరు గౌరవం ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీనియర్ సిటిజన్స్ జిల్లా నాయకులు ఉగ్గ క్రిస్టఫర్, మండల అధ్యక్షుడు సిహెచ్ మల్లయ్య, కార్యదర్శి పి రాములు, నాయకులు బి లక్ష్మీనారాయణ, బి బిక్షపతి, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా క్రిస్టఫర్ మాట్లాడుతూ పంచాయతీ రాజు చట్టం ప్రకారం ప్రతి గ్రామ పాలకవర్గంలో ఎక్స్ అఫీషియో సభ్యులుగా సీనియర్ సిటిజన్స్, పురుషులు, మహిళలకు అవకాశం కల్పించాలని ఎంపీడీవోను కోరారు....

## నూతన సంవత్సరం సంక్రాంతి పండగ సందర్భంగా ముగ్గుల పంపిణి

39వ వార్డు కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మహమ్మద్ ఆబిద్, ఆధ్వర్యంలో,జిల్లా డీసీసీ ఏలే మల్లికార్జున్ ముగ్గుల పంపిణీ ...



**కామారెడ్డి జిల్లా ప్రతినిధిః డిసెంబర్ 27 (అఖండ భూమి న్యూస్):** కామారెడ్డి పట్టణంలోని కామారెడ్డి నియోజకవర్గ పార్టీ ఆఫీసులో 39వ వార్డు కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మహమ్మద్ ఆబిద్ ఆధ్వర్యంలో జిల్లా డిసిసి అధ్యక్షులు ఏలే మల్లికార్జున్ చేతుల మీదుగా శనివారం ముగ్గుల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ. ,ప్రతి సంవత్సరం మాదిరిగానే ఈ సంవత్సరం కూడా కామారెడ్డి పట్టణ ప్రజలు సుఖ సంతోషాలతో పాడిపంటలు బాగా పండాలని అన్నారు,ఈ కార్యక్రమంలో, టీపీసీసీ స్టేట్ జనరల్ సెక్రెటరీ గడ్డం చంద్రశేఖర్ రెడ్డి ,తాజా మాజీ మున్సిపల్ కౌన్సిలర్స్, పంపరి శ్రీనివాస్, నిమ్మ విజయకుమార్ రెడ్డి, ఊరుదొండా రవి,జూలూరి సుధాకర్,సలీం, తాటి ప్రసాద్,గడ్డమీది మహేష్,రంగా రమేష్ గౌడ్,చిన్న పోచయ్య,సర్గు నవీన్,ఆబిద్, కిరణ్, బల్ల శ్రీనివాస్, వేణు, పందు శ్రీకాంత్, శివ, యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఆగండి.. తొందరొద్దు




## ఆరోగ్య బీమా క్లెయిముల్లో తెలివిగా వ్యవహరించండిలా

ప్రస్తుతం ఆరోగ్య బీమాపై అందరిలోనూ అవగాహన పెరిగింది. ఎప్పుడు, ఎవరికి ఏమవుతుందో తెలియని పరిస్థితుల్లో ఉన్న మనకు బీమా.. కొండంత అండగానే చెప్పాలి. అయితే ఈ బీమా క్లెయిముల్లో మాత్రం చాలామంది తొందరపాటుతో వ్యవహరిస్తున్నారు. దీంతో బీమా ప్రయోజనాలను పాలసీదారులు పెద్ద మొత్తంలో కోల్పోవాల్సి వస్తున్నది. ముఖ్యంగా ఈ శీతాకాలంలో శ్వాసకోశ, చర్మ సంబంధ సమస్యలు, ఇన్ఫెక్షన్లు సహజం. అందుకే కంగారుపడి ప్రతీ చిన్న అవసరానికీ బీమానే ప్రత్యామ్నాయంగా చూడవద్దు. క్లెయిములకు వెళ్లవద్దు. అనారోగ్యం బారినపడకుండా తగు జాగ్రత్తలు తీసుకోండి. సమస్య ముదిరితే వైద్యుల సలహా మేరకే పెద్ద ఖర్చులకు మాత్రమే బీమాను వినియోగిస్తే మంచిది. అసలు ఆరోగ్య బీమాలో క్లెయిములు లేకపోతే వచ్చే లాభాలెంటో తెలుసా?

### నో-క్లెయిం బోనస్

ఆరోగ్య బీమా తీసుకున్నాక తర్వాతి రెన్యువల్ వరకు ఆ బీమాను ఉపయోగించకపోతే.. అందుకుగాను బీమా సంస్థలు పాలసీదారులకు ఇచ్చే ప్రోత్సాహకాలే ఈ నో-క్లెయిం బోనస్‌లు. వీటిలో క్యుములేటివ్ బోనస్, ప్రీమియంపై డిస్కౌంట్లుంటాయి.

### క్రమేణా పైపైకి

తొలి సంవత్సరం ఎలాంటి క్లెయిములు లేకపోతే మలి సంవత్సరం పాలసీ తీసుకునేటప్పుడు అంతే మొత్తానికి బీమా కవరేజీ 10 శాతం మేర పెరుగుతుంది. ఉదాహరణకు రూ.20 వేలు చెల్లించి రూ.20 లక్షల పాలసీని తీసుకున్నారు. తొలి ఏడాది కాలంలో ఏ క్లెయిం చేయలేదు. దీంతో రెండో ఏడాదీ అదే రూ.20 వేలకు రూ.22 లక్షల బీమా కవరేజీ లభిస్తుంది. ఇక్కడ నో-క్లెయిం బోనస్ రూ.2 లక్షలు (10 శాతం) అన్నమాట. ఇలా తర్వాతి సంవత్సరాల్లోనూ రూ.2 లక్షల చొప్పున బీమా కవరేజీ పెరుగుతూపోతుంది. వీటినే క్యుములేటివ్ బోనస్‌లు అంటారు.

### రాయితీలుజి

ప్రతి సంవత్సరం క్లెయిములు లేకపోతే ఆ పాలసీదారులకు ఇన్సూరెన్స్ సంస్థలు.. బీమా ప్రీమియంలపై రాయితీలనూ అందిస్తాయి. రెన్యువల్ సమయంలో ఈ తగ్గింపులను అందుకోవచ్చు. ఉదాహరణకు రూ.20 లక్షల ఆరోగ్య బీమాను రూ.20 వేలు పెట్టి తీసుకున్నారు. తొలి ఏడాది ఎలాంటి క్లెయిం చేయలేదు. దీంతో మీ ప్రీమియంలో 10 శాతం తగ్గింపు లభిస్తుంది. అంటే తర్వాతి సంవత్సరం రూ.18 వేలు చెల్లిస్తే చాలు. రూ.20 లక్షల కవరేజీ వస్తుంది. ఇలా తర్వాతి సంవత్సరాలకూ నిబంధనలకు లోబడి 10 శాతం తగ్గింపులు వర్తిస్తాయి.


### చివరగా..

చిన్నచిన్న వాటికే క్లెయిములు చేస్తే ఆరోగ్య బీమా ద్వారా పొందే ప్రయోజనాలను కోల్పోవాల్సి వస్తుంది. జలుబు, దగ్గు, జ్వరాలు, ఇతరత్రా సీజనల్ వ్యాధులకు ఆరోగ్య బీమాలను ఉపయోగించుకోవడం మానేయండి. పెద్ద సమస్యలు ఎదురైతేనే బీమాను వాడుకోండి. అలాగే ఆరోగ్యంగా ఉన్నప్పుడే బీమాలను తీసుకోండి. బీపీ, షుగర్ వంటివి వచ్చాక తీసుకుంటే ప్రయోజనాలకు కోతలు తప్పవు. ఆరోగ్య బీమా తీసుకునేటప్పుడు వాస్తవాలను వెల్లడించండి. ప్రీమియంలను రెగ్యులర్‌గా చెల్లించండి. నిజాలను దాస్తే ఇబ్బందులు తప్పవు. నో-క్లెయిం బోనస్‌లు.. ఫ్యామిలీ ఫ్లోటర్ ప్లాన్లు, ఇండివీడ్యువల్ హెల్త్ ఇన్సూరెన్స్‌లకూ వర్తిస్తాయి.

# రివర్స్ మార్ట్‌గేజ్




ఈ గృహ రుణం ఎవరికి, ఎలా వస్తుందో తెలుసా!




సంప్రదాయ గృహ రుణానికి భిన్నంగా ఇటీవలికాలంలో రివర్స్ మార్ట్‌గేజ్ లోన్లు స్థిరాస్తి మార్కెట్‌లో పాపులారిటీని సంతరించుకుంటున్నాయి. వృద్ధాప్యంలో ఏ ఆదాయం లేని ఇంటి యజమానులకు నిజంగా ఇవి ఆర్థిక భరోసానే కల్పిస్తున్నాయి. నగదు అవసరాలు లేదా ఇతరత్రా జీవన వ్యయాల కోసం ఉన్న ఇంటిని అమ్ముకొని రోడ్డునపడకుండా ఉన్న ఇంట్లోనే సంతోషంగా ఉంటూ ఆర్థిక భద్రతను పొందేలా ఈ లోన్లు సీనియర్ సిటిజన్లకు కలిసొస్తున్నాయి.

### ఏయే రకాలు? హెూం ఈక్విటీ కన్వర్షన్ మార్ట్‌గేజ్

ఈ హెచ్‌ఈసీఎం పథకం అత్యంత ఆదరణ కలిగినది. రివర్స్ మార్ట్‌గేజ్ వెసులుబాటు విస్తృతంగా అందుబాటులో ఉంటుంది. 62, ఆపై వయసు కలిగినవారి కోసం దీన్ని రూపొందించారు. ఇంటి ఈక్విటీలో కొంత భాగాన్ని నగదులోకి మార్చుకోవచ్చు.

ప్రొప్రైటరీ రివర్స్ మార్ట్‌గేజ్

ఈ సదుపాయాన్ని ప్రైవేట్ బ్యాంకులు, బ్యాంకింగేతర ఆర్థిక సంస్థలు అందిస్తున్నాయి. అధిక విలువ కలిగిన ఇంటి యజమానుల కోసం దీన్ని డిజైన్ చేశారు. అయితే హెచ్‌ఈసీఎంకు అర్హత లేకపోతేనే దీనికి అర్హులు.

### సింగిల్-పర్పస్ రివర్స్ మార్ట్‌గేజ్

ఓ నిర్ధిష్ట అవసరం కోసం నగదు కావాలనుకునే ఇంటి యజమానులను దృష్టిలో పెట్టుకొని తెచ్చినదే ఈ పథకం. ఇంటి అభివృద్ధికైనా లేదా వైద్య ఖర్చులైనా కావచ్చు. దీన్ని నాన్-ప్రాఫిట్ ఆర్గనైజేషన్స్, ప్రభుత్వ ఏజెన్సీలు వాడుకొంటాయి.

ఏయే డాక్యుమెంట్లు అవసరం?

రివర్స్ మార్ట్‌గేజ్ లోన్ పొందడానికి ఓటర్ ఐడీ, పాన్, ఆధార్, పాస్‌పోర్ట్, ఎంప్లాయీస్ ఐడీ కార్డ్ వంటి ఐడెంటిటీ ప్రూఫ్‌లు అవసరం.

అడ్రస్ ప్రూఫ్‌లుగా ఓటర్ ఐడీ కార్డ్, కరెంట్ బిల్లు, పాస్‌పోర్ట్ వంటివి చూపించవచ్చు.

ఇల్లు మీదే అని చెప్పడానికి టైటిల్ డీడ్, ప్రాపర్టీ ట్యాక్స్ రశీదులు, మీ పేరిట ఉన్న కరెంట్ లేదా గ్యాస్ ఇతరత్రా బిల్లులు కావాలి.

పాస్‌పోర్ట్ సైజ్ ఫోటోలు అవసరం. కావాల్సిన మరికొన్ని పత్రాలనూ సమర్పించాల్సిందిగా రుణదాతలు కోరవచ్చు.

### ఫీజులు-చార్జీలు

ఈ రివర్స్ మార్ట్‌గేజ్ లోన్ కోసం ఫీజులు, చార్జీలు ఆయా బ్యాంకులు లేదా బ్యాంకింగేతర ఆర్థిక సంస్థలనుబట్టి మారుతూ ఉన్నాయి.

ప్రాసెసింగ్ ఫీజు, స్టాంప్ డ్యూటీ, మార్ట్‌గేజ్ రిజిస్ట్రేషన్ చార్జీలు వంటివి ఉంటాయి.

రుణం తీసుకున్నాక నిబంధనలకు విరుద్ధంగా ముందే చెల్లించినా, ఒక బ్యాంక్ నుంచి మరో బ్యాంక్ లేదా సంస్థలకు మారినా జరిమానాలు పడుతాయి.

హెూం ఇన్సూరెన్స్ పాలసీకి సంబంధించి అన్ని ప్రీమియంల చెల్లింపులు సకాలంలో ఉండాలి.

### గుర్తుంచుకోండి

సాధారణ గృహ రుణాలతో పోల్చితే ఈ రివర్స్ మార్ట్‌గేజ్ లోన్లపై అధిక వడ్డీరేట్లు పడుతాయి.

మార్కెట్ ట్రెండ్‌కు తగ్గట్టే ఫిక్స్‌డ్ లేదా ఫ్లోటింగ్ రేట్ల విధానాలను రుణగ్రహీతలు ఎంచుకోవచ్చు.

ఆదాయ పన్ను (ఐటీ) చట్టంలోని సెక్షన్ 10(43) కింద ఈ రుణం ద్వారా అందుకునే లంప్సమ్ లేదా వాయిదా చెల్లింపుల ఆదాయంపై సీనియర్ సిటిజన్ల (రుణగ్రహీతలు)కు పన్ను మినహాయింపుంటుంది.

ఈ లోన్ తీసుకునేటప్పుడు తెలియకపోతే ఏ డాక్యుమెంట్లపైనా సంతకాలు చేయవద్దు. గుర్తుతెలియని సంస్థలు ఆఫర్ చేసే రివర్స్ మార్ట్‌గేజ్ లోన్ల వైపు వెళ్లకపోవడమే మంచిది.

మరింత సమాచారం, అవగాహన కోసం బ్యాంకులకు నేరుగా వెళ్లి, అక్కడి ప్రతినిధులను సంప్రదించడం ఉత్తమం.

రుణం కావాలను కునేవారికి ఆన్‌లైన్ దరఖాస్తుతో 4 రోజుల్లోనే అప్రూవల్ ఇస్తున్న దేశంలోని పలు ప్రైవేట్ బ్యాంకులు.

అర్హత ఏంటి?

రుణగ్రహీతకు 60 ఏండ్లు, ఆపైనే ఉండాలి. కో-బారోవర్‌గా భర్త లేదా భార్య ఉంటే వారి వయసూ 55 ఏండ్లు దాటాలి.

ఏ ఇంటి ద్వారా మీరు రివర్స్ మార్ట్‌గేజ్ లోన్‌కు వెళ్లాలనుకుంటున్నారో.. ఆ ఇల్లు మీకు (రుణగ్రహీత) పూర్తిగా సొంతమైనదై ఉండాలి. అలాగే ఆ ఇల్లు మీ ప్రధాన నివాసమై ఉండాలి. అంతేగాక ఇంకా 20 ఏండ్లకుపైగా నివాసయోగ్యమైనదై ఉండాలి.

రివర్స్ మార్ట్‌గేజ్ లోన్ తీసుకునే ఇంటికి ఎలాంటి న్యాయపరమైన సమస్యలు ఉండకూడదు. దానిపై ఏ అప్పులూ ఉండరాదు. ఇంటికి ఏ సమస్య లేకుండా ఎప్పటికప్పుడు రిపేర్ చేస్తూ చక్కగా కాపాడుకోవాలి.

రుణగ్రహీత ఆదాయం, క్రెడిట్ స్కోర్, అప్పు చెల్లించే సామర్థ్యం ఇలాంటి వేటినీ రుణదాత (బ్యాంక్ లేదా బ్యాంకింగేతర ఆర్థిక సంస్థ)లు పరిశీలించారు. ఇంటి పరిస్థితి, దానికి సంబంధించిన అన్ని అంశాలనే క్షుణ్ణంగా చూస్తారు.

### ఇదీ సంగతి..

రివర్స్ మార్ట్‌గేజ్‌లో ఇంటి విలువలో 80 శాతందాకా రుణంగా లభిస్తుంది.

ఒకేసారి లేదా నెల, త్రైమాసిక, అర్ధవార్షిక, వార్షిక వాయిదాల్లో ఇంటి యజమాని (రుణగ్రహీత)కి రుణం సొమ్ము అందుతుంది.

రుణం తీసుకున్నాక ఆ ఇంట్లోనే రుణగ్రహీతలు ఉండవచ్చు. ఇంటిని అమ్ముకోవడమో, లేకుంటే ఖాళీ చేయడమో, లేదా రుణగ్రహీత(లు) చనిపోయాకే రుణం, వడ్డీ చెల్లింపులు మొదలవుతాయి. అప్పటిదాకా ఎలాంటి చెల్లింపులుండవు.

తీసుకున్న రుణం పూర్తిగా చెల్లించాకే రుణగ్రహీత (యజమాని) లేదా వారసులకు ఇంటిపై మళ్లీ హక్కులు వస్తాయి.

రుణం చెల్లించలేని పరిస్థితులు తలెత్తితే రుణం ఇచ్చినవారు ఇంటిని వేలం వేసి బకాయిలను వసూలు చేసుకుంటారు.

# మార్కెట్‌పై బేర్ పట్టు



మార్కెట్ పల్స్

దేశీయ స్టాక్ మార్కెట్లలో నష్టపుటేరులు పారుతున్నాయి. అమెరికా ఫెడరల్ రిజర్వ్ బ్యాంక్ కఠిన ద్రవ్య వైఖరి దిశగా అడుగులు వేస్తుండటం మదుపరులకు అస్సలు రుచించడం లేదు. ఈ క్రమంలోనే అంతకుముందు వారం ముగింపుతో చూస్తే గత వారం బాంబే స్టాక్ ఎక్స్ఛేంజ్ (బీఎస్ఈ) ప్రధాన సూచీ సెన్సెక్స్ ఏకంగా 4,091.53 పాయింట్లు లేదా 4.98 శాతం కోల్పోయి 79వేల మార్కుకు దిగువన 78,041.59 వద్ద ముగిసింది. ఇక నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్ (ఎన్ఎస్ఈ) సూచీ నిఫ్టీ 1,180.80 పాయింట్లు లేదా 4.76 శాతం దిగజారి 24వేల మార్కును చేజార్చుకొని 23,587.50 దగ్గర స్థిరపడింది. దీంతో ఈ వారం కూడా ఇన్వెస్టర్లు అమ్మకాల ఒత్తిడికే లోను కావచ్చన్న అంచనాలున్నాయి. ఫలితంగా ప్రధాన రంగాల్లో లాభాల స్వీకరణకు వీలుందంటున్నారు. ఇక ఈ వారం డాలర్‌తో పోల్చితే రూపాయి మారకం విలువ కదలికలు కూడా ప్రధానమే. అలాగే గ్లోబల్ స్టాక్ మార్కెట్ల తీరుతెన్నులు, ముడి చమురు ధరలు, అంతర్జాతీయ పరిణామాలూ ముఖ్యమే. కాగా, అమ్మకాల ఒత్తిడి కనిపిస్తే నిఫ్టీకి 23,000 పాయింట్ల స్థాయి కీలకమైనదనుకోవచ్చు. దీనికి దిగువన ముగిస్తే 22,700 పాయింట్ల స్థాయిని మద్దతుగా చెప్పుకోవచ్చని అత్యధిక నిపుణుల మాట. అయితే సూచీలు పరుగందుకుంటే ఈ వారం నిఫ్టీ 23,900-24.100 స్థాయికి వెళ్లవచ్చని కూడా చెప్తున్నారు.

### గమనిక..

స్టాక్ మార్కెట్ పెట్టుబడులు రిస్క్‌తో కూడుకున్నవి. వివిధ దేశ, విదేశీ పరిణామాలు ట్రేడింగ్‌ను ఎక్కువగా ప్రభావితం చేస్తుంటాయి. కాబట్టి ఇక్కడ ఒడిదొడుకులు చాలా సహజం. పెట్టుబడులు పెట్టే ముందు ఆర్థిక నిపుణుల సలహా తీసుకోవడం, ఆయా సాధనాల డాక్యుమెంట్లను క్షుణ్ణంగా చదువుకోవడం ఉత్తమం. అలాగే పైన పేర్కొన్న సూచనలు విశ్లేషకుల అభిప్రాయం మాత్రమే. దీనికి మా పత్రిక ఎటువంటి బాధ్యత వహించదు. ఎవరి పెట్టుబడులకు వారిదే పూర్తి బాధ్యత. అవగాహన కోసమే ఈ మార్కెట్ పల్స్.